సమావేశము - III
వాల్యూము - III
సెం. 3

వెల : రూ. 9-00
30 సెప్టెంబర్, 2015
బుధవారము,
(శక సం. 1937,
అశ్విన్ - 8)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

1. లఘు చర్చ : ... 1
రుతు పవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు
తీసుకున్న చర్యల గురించి (కొనసాగింపు)

# తెలంగాణ శాసనసభ పరిషత్

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (మూడవ సమాగమపు రెండవ విడత సమావేశము - మూడవ రోజు)

## బుధవారము, సెప్టెంబర్ 30, 2015

**(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)**

**(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

### 1. లఘు చర్చ :
### ఋతు పవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యల గురించి (కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మన్ : ఈరోజు కూడా ప్రభుత్వం రైతుల సమస్యలను ప్రధానంగా గుర్తిస్తూ, ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేస్తూ, రైతుల సమస్యలపై చర్చను కొనసాగించవలసిందిగా కోరుతూ ముందుగా ఎమ్.ఐ.ఎమ్. మిత్రులు రాలేదు కాబట్టి శ్రీ బి.వెంకటేశ్వర్లు గారూ కొనసాగించండి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్(శాసనసభ నియోజకవర్గం): నిన్న రైతుల సంక్షేమంపై చర్చ కొనసాగింది. బిఏసి రూల్ ప్రకారం ఈ రోజు కూడా అదే అంశంపై చర్చ కొనసాగేందుకు నిర్ణయం తీసుకున్నందుకు అభినందిస్తున్నాను. శృతి మరియు విద్యాసాగర్‌లపై మొన్న జరిగిన ఎన్‌కౌంటర్ విషయమై సుమారు 300 ప్రజాసంఘాలకు నిరసన తెలియచేయడానికి కూడా అవకాశం లేకుండా అరెస్టులు చేస్తున్నారు. దాని మీద మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దానిమీద మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు దయచేసి ఒక విషయం గమనించాలి. బిఏసిలో ఒకటి మాట్లాడి, సభలో మరొకటి మాట్లాడతాము, ఇది మా ఆనవాయితీ అని మాట్లాడడం పద్ధతి కాదు. బిఏసిలో మనం ఒకసారి మాట అనుకున్నాము. దయచేసి దానిని సభ మొత్తం మెయింటెయిన్ చేయాలని కోరుతున్నాను. సభ్యులు చెప్పిన అంశం మరో రూపంలో ఇంకొకసారి సమయం తీసుకుని మాట్లాడుకుందాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. ప్రభుత్వం కూడా కోరుకుంటోంది. ఆ మేరకు నిన్న కూడా ప్రకటన చేశారు. కొన్ని పాజిటివ్ స్టెప్స్ కూడా ప్రభుత్వం తరఫున వచ్చాయి. అందుకు మేము కూడా అభినందిస్తున్నాము. నిన్న మేము కూడా కొన్ని సూచనలు చేశాము. వాటిని కూడా పరిగణనలోకి తీసుకోండి. ఇప్పుడే మా అపోజిషన్ లీడర్ చెప్పినట్లు ఒక ముఖ్యమైన సంఘటన విషయమై దాదాపు 315 సంఘాలు కోరుతున్నాయి. దానిమీద సమగ్ర దర్యాప్తు చేయించి దానిమీద అనేక అనుమానాలున్న నేపథ్యంలో సభ చాలా గంభీరంగా దీనిని అబ్జర్వ్ చేస్తున్నట్లు ఉండాలనేది మా అభిప్రాయం. అసలు ఇటువంటివి జరగకూడదు. ఎన్‌కౌంటర్ లేని బంగారు తెలంగాణా అనే హామీతో ఈ ప్రభుత్వం వచ్చినప్పుడు ఇటువంటి సంఘటనలు జరగకూడదు. దయచేసి ఆ అంశంపై అనుమానాలను నివృత్తి చేయాలని ఆ మేరకు సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతున్నాను. రైతుల విషయం చాలా ముఖ్యమైనది అనడంలో మేము కూడా ఏకీభవిస్తున్నాను. ఈ విషయమై మేము డీవియేట్ కావడం లేదు. రైతు బిడ్డలు చాలామంది ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ప్రభుత్వం దానిమీద తప్పకుండా సమయం తీసుకుంటుంది. ఆ విషయం కూడా చర్చిద్దాము. ముందుగా రైతుల సమస్యల మీద మాట్లాడదాము.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): నాకు రైతుల విషయమై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ప్రధానంగా రైతు సమస్యలపైన నిన్ననే గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు ఇచ్చిన ప్రకటన సందర్భంలో కొంత గందరగోళం జరగడం వల్ల సభ్యులందరూ సరిగా అర్థం చేసుకోలేదు. ఎక్స్‌గ్రేషియా విషయంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రెట్రాస్పెక్టివ్‌గా ఇవ్వాలనే విషయాన్ని కోరడం జరిగింది. కానీ, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే

ప్రభుత్వం సానుకూలంగా ప్రతిపాదిస్తున్నదనే విషయాన్ని చెప్పారు. అదే విధంగా, ఋణాలు చెల్లించే విషయంలో కూడా ఒకే దఫాలో చెల్లించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రివర్యులు ప్రభుత్వం తరఫున స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానికి నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఏవైతే మనం గంభీరమైన సమస్యలు అని అనుకుంటున్నామో, వాటన్నింటికీ ప్రభుత్వం ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వడం సంతోషదాయకం. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రైతులను ఏ విధంగా ఆదుకుంటారనే దానిపై నిన్న గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడారు. ఈ ప్రభుత్వం సుమారు రూ.8,000కోట్ల వరకూ ఋణమాఫీ చేయడం జరిగింది. వ్యవసాయం కొరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టింది. అదే విధంగా కూరగాయల సాగు కొరకు, పాలి హౌసెస్, గ్రీన్ హౌసెస్ వంటి కార్యక్రమాలు కూడా చేస్తున్నది.

ముఖ్యంగా రైతులకు కావలసింది విద్యుత్తు. విద్యుత్తు కోతలు లేని వేసవికాలం లేదని గత 30 సంవత్సరాల నుండి మనం చూస్తూనే ఉన్నాము. అటువంటిది మన ముఖ్యమంత్రిగారు మూడు సంవత్సరాలు కరెంటు విషయంలో ఇబ్బందిగా ఉంటుందని చెబుతూ, ఒకటే సంవత్సరంలో ఎక్కడా కరెంటు కోతలు లేకుండా వ్యవసాయం, పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు గానీ, గృహ సంబంధ అవసరాలకు గానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా 24 గంటలు అంతరాయం లేని విద్యుత్ సరఫరాను తీసుకువచ్చిన ఘనత శ్రీ కె. చంద్రశేఖర రావుగారిదేనని మనవిచేస్తున్నాను. ప్రధానంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వాన్ని అభినందించాలి. 60 సంవత్సరాలలో నిర్మించని గోడౌన్లను 16 నెలల కాలంలో చేపట్టారు. మేము కూడా గోడౌన్ల కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొంటున్నాము. రైతులకు ఉపయోగపడే విధంగా ప్రతి మార్కెట్ యార్డులో కూడా గోడౌన్లు ఇవ్వడం జరుగుతోంది. ఈ రకంగా ప్రభుత్వం రైతులకు అనుకూలమైన కార్యక్రమాలు చేస్తున్నది. 60 ఏళ్ల కాలంలో మనం చూసుకుంటే, రైతుల ఆత్మహత్యల పాపం ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీదే. ఆ పార్టీ హయాంలో మనకు రావలసిన నీటిని పోతిరెడ్డిపాడు ద్వారా డా.రాజశేఖర రెడ్డి గారు తరలించుకుపోతుంటే అప్పుడున్న మంత్రులు ఏమీ చేయలేదు. షబ్బీర్ అలీ గారు కూడా అప్పుడు మంత్రిగా ఉన్నారు.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : మా పుణ్యం వల్ల ఈనాడు తెలంగాణా వచ్చింది. కాంగ్రెస్ పార్టీనే తెలంగాణాను ఇచ్చింది. పాపం అంటారేమిటి?

(అంతరాయం)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : పోతిరెడ్డి పాడు దగ్గర లైట్లు పెట్టి .............. మీ సన్నాయి నొక్కులన్నీ నేను విన్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: దయచేసి డయాస్‌ను ఉద్దేశించి మాట్లాడండి. మీరు, మీరు మాట్లాడుకుంటే ఎలా?

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అయ్యా, మీరు మాట్లాడేవన్నీ మాట్లాడండి. ప్రభుత్వాన్ని విమర్శించండి. మా సభ్యులు మాట్లాడేటప్పుడు అటాక్ చేయకండి. పోతిరెడ్డిపాడు నీళ్లు ఫ్లడ్ లైట్లు పెట్టి తరలించుకుపోతుంటే తెలంగాణాకు చెందిన మంత్రులు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. తెరాసాకు చెందిన ఆరుగురు మంత్రులు దానికి వ్యతిరేకంగా రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీవారు ఏ విధంగా తెలంగాణాకు అన్యాయం చేశారో చెబుతున్నాను. ప్రాజెక్టుల విషయంలో కూడా ఒక్క ఎకరానికైనా ఒక్క చుక్క నీరిచ్చారా? ఎంతసేపూ మొబిలైజేషన్ అడ్వాన్స్‌పైనే దృష్టి పెట్టారు తప్ప, మిగతా కార్యక్రమాలు చేయలేదు. ఆ రోజు అంతర్ రాష్ట్ర వివాదాలున్న ప్రాజెక్టులను తెలంగాణాలో పెట్టారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించారు కానీ, ఖర్చు మాత్రం తెలంగాణాలో కాకపోతుండే. ఆంధ్రాలో ఫస్ట్‌క్లాస్‌గా నిధులు ఖర్చుపెట్టుకుని అక్కడ పనులు జరుగుతుండేవి. ఇక్కడ కేవలం లెక్కలకు చూపడానికి మాత్రమే ఉండేడిది.

ఆ రకంగా తెలంగాణాకు అన్యాయం చేశారు. మేము ప్రత్యేక తెలంగాణా కోరింది ఎందుకొరకు? పోరాటమెందు కొరకు? ప్రధానమైన మొదటి అంశం మాకు నీరు కావాలి. నీళ్లు కావాలనే కెసిఆర్ గారు ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకొచ్చారు. అందులో భాగంగానే నీటి కొరకు ప్రతి నియోజకవర్గంలోనూ పది లక్షల ఎకరాలకు చొప్పున పది జిల్లాలలో కనీసం కోటి ఎకరాలకు నీరందించాలనే తపనతో ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఆ క్రమంలో భాగంగా పాలమూరు ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టు ఇటువంటివన్నీ చేపట్టి ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలి అనే ఉద్దేశంతో చేస్తున్నారు.

తెలంగాణాలో ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయంటే ఈ ప్రాంతమంతా కూడా పీఠభూమిలాగా ఉన్నది. వర్షాలు లేవు. చెట్లన్నీ పోయాయి. అందువల్ల వర్షాలు లేక రైతులు చనిపోతున్నారు. ప్రధానంగా తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో రైతులు ప్రత్తి బాగా వేస్తున్నారు. ప్రత్తి రైతులే ఎక్కువ భాగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బిజెపి నాయకులు శ్రీ ఎన్.రామచంద్రారెడ్డి గారు

కూడా ఇక్కడే ఉన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ ఎవ్వరికీ రావడం లేదని, రైతును ఒక యూనిట్‌గా తీసుకొని క్రాప్ ఇన్సూరెన్స్ ఇచ్చేవిధంగా రాష్ట్రప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కానీ, ఇంతవరకూ కేంద్రం నుండి స్పందన లేదు. దానిపైన మండలి సభ్యులు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా రైతులకు గిట్టుబాటుధర లేదు. ఖచ్చితంగా వారికి గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. యుపిఏ-2 ప్రభుత్వంలో వ్యవసాయానికి సబ్సిడీలు ఎత్తివేయడం జరిగింది. అదే విధానాన్ని ఈనాడు బిజెపి కూడా కొనసాగిస్తున్నది. ఆ సబ్సిడీలను పునరుద్ధరించలేదు. ఎరువుల బస్తా కొంటే తెలుస్తోంది. రూ.1000/- నుండి రూ.1500/-లు ఉంటోంది. ఎరువుల ధరలు పెరిగిపోయాయి. కాబట్టి, దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ ఆత్మహత్యలపై కేంద్రమే ప్రధానంగా దృష్టి సారించాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రమనే కాదు, కాంగ్రెస్ పాలిత, బిజెపి పాలిత ఇతర రాష్ట్రాలలో కూడా ఈ విధంగానే జరుగుతున్నాయి. ఇది చాలా గంభీరమైన సమస్య. ఈ సమస్యనెదుర్కోవడానికి కేంద్రప్రభుత్వం కృతనిశ్చయంతో ఉండాలి. ఈ అంశాన్ని సీరియస్‌గా టేకప్ చేయాలి. ఫార్మర్ వెల్ఫేర్ గవర్నమెంట్ అని పేరు కూడా మార్చామని ఎమ్ఎల్‌సి గారు కూడా చెప్పారు. పేరు మార్చడమే కాకుండా రైతులకు ఎంతవరకు ఉపయోగపడతారని, రైతులను ఏ విధంగా ఆదుకొంటారు, ఏ విధంగా ఈ ఆత్మహత్యల నివారణ కొరకు చర్యలు తీసుకోవాలనే దానిపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను. మోదీగారు విదేశాలు బాగా పర్యటిస్తున్నారు. ఏదో రకంగా మన దేశానికి ఇన్వెస్ట్‌మెంట్స్ తెస్తామని అంటున్నారు. అదే కాకుండా, రైతుల కొరకు మంచి చర్యలు తీసుకోవాలి. కావాలంటే రైతు సంక్షేమ శాఖ అని ఒకటి పెట్టి రైతులను ఆదుకోవాలి. మహారాష్ట్రలో కూడా ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. అక్కడ కూడా కేంద్రం సరైన చర్యలు చేపట్టాలి. భారతదేశమంటేనే వ్యవసాయక దేశం. రైతే వెన్నెముక. అటువంటి వ్యవసాయ ప్రధానమైన దేశానికి కేంద్రం కూడా సరైన ప్రాధాన్యతనివ్వాలి. రైతు పంట వేసేటప్పుడే మద్దతు ధర ప్రకటించే విధంగా ఉండాలి. అవసరమైతే రైతుకు ఈ పంట వేయమని చెప్పే పరిస్థితులలో ప్రభుత్వాలు ఉన్నప్పుడే ఆ రైతు బాగుపడతాడు. కొన్ని రోజులు పోతే వ్యవసాయం చేయలేము అనే పరిస్థితి వస్తోంది.

టిడిపి ఉంది. వాళ్లకు మాట్లాడే అర్హత లేదు. వాళ్లున్నప్పుడు ఏ విధంగా బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపారో అందరికీ తెలుసు. రైతులకు వ్యవసాయం దండుగ అన్న వాళ్లు కూడా ఈనాడు రైతు సమస్యలపై మాట్లాడడం వింతగా ఉంది. వాళ్లకు మాట్లాడే అర్హత లేదని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వాస్తవంగా చూస్తే, ఆరు దశాబ్దాల కాలంలో గత ప్రభుత్వాలు చేసిన పాపాల వల్లనే ఈ రకంగా జరిగింది. నిన్న షబ్బీర్ అలీ సాబ్ మాట్లాడుతూ, పదహారు నెలలంటే పసిపాప కాదు అంటున్నారు. అధ్యక్షా, 60 సంవత్సరాల నుండి నడుస్తోంది. ఈ 16 నెలల్లో కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టిన విషయం అందరికీ తెలుసు. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు బడుగు, బలహీన వర్గాల్లో ఎక్కువ శాతం ఉంటారు. మన తెలంగాణాలో 85 శాతం మంది బడుగు, బలహీన వర్గాల వారే ఉన్నారు. ఆసరా పింఛన్ల వంటి వాటివల్ల నూటికి తొంభై శాతం మంది బడుగు, బలహీన వర్గాల వారికే లబ్ధి చేకూరుతోంది. ఒక్కొక్కరికీ రూ.1000/-, రూ.1500/- చొప్పున వస్తోంది.

గతంలో ముసలి వాళ్లను ఎవరూ చూడకపోతుండే. కానీ, ఈనాడు వాళ్లకు ఆసరా దొరికింది. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకువెడుతోంది. వీటి లబ్ధిదారులు గ్రామాలలో ఉండే సన్న, చిన్నకారు రైతులు, బడుగు, బలహీన వర్గాల వారే ఎక్కువగా ఉంటారు. ప్రతి ఒక్క వ్యవసాయదారునికీ రేషన్‌కార్డు ఉన్నది. గతంలో 29 లక్షల పింఛన్లు ఉంటే, ఈనాడు దాదాపు 34 లక్షల వరకూ పింఛన్లు ఇస్తున్నారు.

గతంలో రూ.800కోట్లు ఖర్చుపెడితే ఈనాడు రూ.4,500కోట్లు సంక్షేమం కొరకు ఖర్చు పెడుతున్నాము. ఇవన్నీ పేద రైతులకు ఉపయోగపడే విధంగా జరుగుతున్నాయి. అయినా కూడా ఆత్మహత్యలు జరుగుతున్నాయంటే చాలా దురదృష్టకరం. ఇటువంటి వాటిని అందరమూ సమైక్యంగా ఎదుర్కోవాలనే ఆలోచనకు రావాలి. ఆ రకంగా చేసినప్పుడే ఈ ఆత్మహత్యలు ఆగుతాయి. రైతుకి ధైర్యం ఇవ్వాలి. రాష్ట్రప్రభుత్వం రూ.6లక్షలను వారికి ఎక్స్‌గ్రేషియా రూపంలో ప్రకటించింది. ప్రభుత్వం కూడా ఆ రకంగా చేసుకుంటూ వెళుతోంది. కాబట్టి, దీనిని మనమందరం కలిసి పార్టీలకతీతంగా రైతులకు భరోసా ఇవ్వాలి. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు. ప్రభుత్వాలు, పార్టీలు ఆదుకుంటాయనే రీతిలో మనం పోవాల్సిన అవసరం ఉంది. ఆత్మహత్యలపైన దేశ వ్యాప్తంగా చర్చలు జరగాలి. ఆత్మహత్యలు కేవలం తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకే పరిమితమైనది కాదు. ఆ రకంగా అంతటా చర్చ జరిగి రైతే వెన్నెముక, రైతే రాజు అనే విధానంగా రావాలి.

గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ప్రధానంగా రైతు పక్షపాతి. స్వయంగా ఆయన రైతు. వ్యవసాయం పట్ల వారికి చాలా శ్రద్ధ ఉన్నది. ఆ రకంగా ఉండడం వల్లనే రైతులకు ఏమేమి చేయాలి, ఎలా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా కూడా రైతులను ఆదుకునే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తున్నారని తెలియచేస్తున్నాను. విద్యుత్తు విషయాన్ని కూడా ప్రతి ఒక్కరు కూడా ప్రశంసిస్తున్నారు. కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి పీయూష్ గోయల్ గారు కూడా ప్రశంసిస్తున్నారు. రైతులకే కాదు, గృహ అవసరాలకు, పరిశ్రమలకు కూడా విద్యుత్తును నిరంతరాయంగా ఇవ్వడం వల్ల పరిశ్రమల స్థాపన కొరకు మన రాష్ట్రానికి వస్తున్నారు. అందువల్ల మనకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఒక రైతు కుటుంబంలో నలుగురు ఉంటే, ఒకరో ఇద్దరో వ్యవసాయం చేసుకుంటే, ఇంకో ఇద్దరు ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**10.20 ఉ.** అధ్యక్షా, దయచేసి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఏది ఏమైనా కూడా వ్యవసాయానికి పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించాలి. సబ్సిడీలు గతంలో UPA2 ప్రభుత్వం కొనసాగించిన వాటిని అలాగే కొనసాగించడం చేస్తున్నారు కాబట్టి, ఆ విధంగా చేయకుండా పునరుద్ధరించి, సంక్షేమానికి అర్థం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా చేసినపుడే రైతులలో ధైర్యం పెరుగుతుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రైతులకు బీమా పథకం కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు రైతు ఆత్మహత్యల సమస్యలను నివారించడానికి ప్రభుత్వం ఒక ద్విముఖ వ్యూహంతో ముందుకు పోతుంది.

ఒక వైపు స్వల్పకాలికంగా ఈ యొక్క కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉంటూ, మరొకవైపు దీర్ఘకాలికంగా ఈరోజు ఇరిగేషన్ ప్రాజెక్టులను రీ-డిజైనింగ్ చేసుకుంటూ, ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలి. నీళ్లు లేకపోవడం వల్లనే ఇది ప్రధాన సమస్య అయింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా నీళ్ల సమస్యను ప్రధాన సమస్యగా చేసుకుని పోరాటం చేయడం జరిగింది. అంతేకాకుండా గత 4-5 సంవత్సరాలనుంచి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడమే కాకుండా, గతంలో రూ.480 కోట్లు, ఇపుడు కూడా మరొక రూ.100 కోట్ల మేరకు ఇన్‌పుట్ సబ్సిడీని ఈ ప్రభుత్వం విడుదల చేసిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా, రైతులకు డ్రిప్, స్ప్రింకర్ల మీద ఇచ్చే సబ్సిడీని కూడా పెంచింది. ఇవ్వాళ ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బి.సీలకు 90 శాతం, అదేవిధంగా గ్రీన్ హౌసెస్, పాలి హౌసెస్‌లు మొదలైన వాటికి దాదాపు రూ.900 కోట్ల రూపాయలు కేటాయించి, రైతు పక్షపాత ప్రభుత్వమని చాటి చెప్పడం జరిగింది.

అలాగే, విద్యుత్ విషయానికి వస్తే విభజన చట్టంలో అన్ని విషయాలలో 58 శాతం ఆంధ్రప్రదేశ్‌కి, 42 శాతం మన తెలంగాణకు ఇచ్చారు. కాని తెలంగాణలో విద్యుత్ కోత ఉన్నందున తెలంగాణకు 54 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 46 ప్రకటించడం జరిగింది. అయినా, తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరెంట్ ఇవ్వకపోతే కేంద్రప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించింది. కరెంట్ మాకు దామాషా ప్రకారం ఇవ్వడం లేదని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వకపోయినా కూడా మన తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ విషయంలో ఎలాంటి కోతలు లేకుండా మంచి విజయాన్ని సాధించిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రేపు రానున్న రోజులలో రైతులకు పగటిపూటనే తెలంగాణలో ఉన్న గ్రామాలలో 9 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టబోతుంది. దీనిని అందరు కూడా హర్షించాల్సిన విషయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే గతంలో కరెంట్ ముట్టుకుంటే షాక్ కొట్టేటటువంటి దుర్భరమైన పరిస్థితి ఉండేది. అలాంటి పరిస్థితుల్లో ఈరోజు మనకు కరెంట్‌ను విరివిగా తీసుకొచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ మధ్యనే మనకు ఐ.ఏ.ఎస్ అధికారుల తుది కేటాయింపు జరిగింది. ఇంకా మన ఉద్యోగస్తుల పంపిణీ కూడా పెండింగ్‌లోనే ఉన్నది. అటువంటి పరిస్థితులలో కూడా మన దగ్గర ఉన్న అధికారులతోనే పనులు చేయించుకుంటూ ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇవ్వాళ మన తెలంగాణలోని నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల సమస్య గురించి నిన్న మా సోదరులు మాట్లాడారు. అలాంటి ప్రాంతానికి రూ.6,190 కోట్లతో దిండి ఎత్తిపోతల పథకాన్ని కూడా చేపట్టి ఆ జిల్లాను సస్యశ్యామలం చేయడానికి ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. కరువు పీడిత ప్రాంతాలైన మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలను సస్యశావులం చేయాలనే ఉద్దేశంతో, రూ.35,200 కోట్ల రూపాయలతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఇటువంటి మంచి కార్యక్రమాలను మన ప్రభుత్వం చేస్తున్నది. అదేవిధంగా, ఒక ప్రక్క రైతుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నది.

మనకు చెట్లు ఎక్కడా సరిగా లేనందువల్ల వర్షాలు కురవడం లేదు. అందువల్ల హరితహారం అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకుని అన్ని చోట్ల చెట్లు పెంచే పథకాన్ని చేపట్టడం జరిగింది. రాజీవ్ రహదారిపై వెళుతున్నప్పుడు చుట్టుప్రక్కల అన్ని చోట్ల చెట్లు పెంచడం మేము గమనించాము. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజక వర్గంలో, ముగ్గురు మంత్రులు వచ్చి చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇవ్వాళ మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువు గట్ల పైన తాటిచెట్లు, ఈతచెట్లు పెంచడం వలన వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. అదేవిధంగా ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాలలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి కానీ, మిగతా ప్రాంతాలలో అసలు వర్షాలే కురవడం లేదు. అందువల్ల రూ.230కోట్లతో పెద్ద ఎత్తున చెట్లను పెంచే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది. ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలను చూసి కేంద్ర అటవీశాఖ మంత్రి హర్షించడం జరిగిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆ విధంగా ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి ప్రతిపక్ష నాయకులు వారి సిద్ధాంతాలను ప్రక్కన పెట్టి రానున్న రోజులలో మాకు కష్టకాలం ఎదురవుతుందనే ఉద్దేశంతో, ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారేగాని, క్రొత్తగా ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం చేసేటటువంటి మంచి పనులను మెచ్చుకోవడం లేదు. గతంలో మన తెలంగాణ ధనిక దేశంగా ఉండేది. కానీ, ఆంధ్రపాలకులు వచ్చిన తర్వాత మన రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఆ కారణంగా హైదరాబాద్ ఒక్కటే ధనిక రాష్ట్రంగా ఉన్నది మిగతా జిల్లాలన్నీ కరువు పీడిత ప్రాంతాలు, ఆ ప్రాంతాలను మనమందరం అభివృద్ధి చేసుకోవల్సిన అవసరం ఉన్నది. ఆ విధంగా మనమందరం మన బంగారు తెలంగాణా కొరకు సహకరించాలని కోరుతున్నాను. అలాగే, రైతులకు ఉన్నటువంటి గంభీరమైన సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడదని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తు, జైహింద్... జై తెలంగాణ.

శ్రీమతి ఆకుల లలిత(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈరోజు గౌరవ ఛైర్మెన్ గారికి, గౌరవ మంత్రివర్యులకు మరియు సహచర శాసన మండలి సభ్యులకు, మీడియా తమ్ముళ్లకు నాయొక్క నమస్కారములు తెలియజేస్తున్నాను. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు 60 సంవత్సరాల తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత మన సోనియాగాంధీ గారికే దక్కుతుందని మీకందరికీ తెలిసిన విషయమే. ఈ పోరాటం వల్ల దాదాపు 1800 మంది విద్యార్థులు బలి అయ్యారు. ఆ సంఘటన చూసి, ఆమె మనసు చలించి ఈరోజు మనకు తెలంగాణ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ కష్టాలు గట్టెక్కుతాయని, ప్రజలందరితోపాటు రైతులు కూడా బాగుంటారని, ఆశలు పెట్టుకున్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల ఆత్మహత్యలు గతంలో కంటే ఎక్కువగా పెరిగిపోయాయి. ఈరోజు నేషనల్ క్రైమ్ రిపోర్ట్ ప్రకారం.... 2014 సంవత్సరంలో తెలంగాణలో 1401 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అలాగే, రంగారెడ్డి జిల్లాలో కూడా భార్యభర్తలు ఆత్మహత్య చేసుకున్నారని సభకు తెలియజేస్తున్నాను.

మహిళా రైతుల ఆత్మహత్యల విషయంలో కూడా తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నది. దాదాపుగా 147 మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకున్నారు. గతంలో ఉచిత కరెంట్‌ను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ గారిదే అని తెలియజేస్తున్నాను. మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.72,000కోట్ల ఋణాలను మాఫీ చేయడం జరిగింది. పలు కారణాలతో ఋణ మాఫీ కాని వాళ్లకు కూడా రూ.5,000లు ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది. ఈనాడు సంతోషంగా మన నీళ్లు మనకు వస్తాయని, మన ఉద్యోగాలు మనకు వస్తాయని, మన బంగారు తెలంగాణను సాధించుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. కానీ రైతుల ఆత్మహత్యలు, బలిదానాలు చాలా పెరిగిపోయాయి. ఇది మనకు దురదృష్టకరం. ఒకప్పుడు ప్రాజెక్ట్‌లను ప్రారంభించాము. వాటిని మీరు ఇప్పుడు పూర్తి చేయండి. అంతేగాని మళ్లీ క్రొత్తగా డిజైన్ మారుస్తామని, ప్రాణహిత చేవేళ్ల అవన్నీ కాదు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తిగా నిర్మించాలని మేము కోరుతున్నాము.

మన తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఋణ మాఫీ చేయలేదు కనుక, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దాదాపుగా 1400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు కాబట్టి, వారికి రూ.6లక్షల ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వాలని మేము కోరుతున్నాము. యంత్ర లక్ష్మి పరికరాలను ఎవరికిచ్చారో, జిల్లా వారీగా ఆ విషయాన్ని క్లుప్తముగా వివరించాలని మేము కోరుతున్నాము. అదేవిధంగా గతంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి అవకాశాలను కల్పించిందని, వచ్చే ఎన్నికలలో మా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. గిడ్డంగులను నిర్మిస్తే మన తెలంగాణ రైతాంగం పండించిన పంటలు పాడుకుండా స్టోరేజ్ చేసుకొని, ధర ఉన్నప్పుడు వాటిని బయటకు తీసి గిట్టుబాటు ధరకు వారు అమ్ముకుంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

జిల్లాల వారీగా కరువు మండలాలను ప్రకటించాలని, అలాగే, అకాల వర్షాల వలన పాడైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని మేము కోరుతున్నాము . ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఆదుకోవాలని కోరుకుంటూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన అధ్యక్షులకు నా ధన్యవాదములు.

శ్రీ డి. రాజేశ్వర రావు(నామినేటెడ్): అధ్యక్షా, ఈరోజు రైతుల ఆత్మహత్యలు రాష్ట్రంలో కరువు ఏర్పడడం వంటి సమస్యల గురించి సభలో మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈరోజున మనం మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ గారు అన్ని రాష్ట్రాలకంటే మన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపించాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారు. ఎలా పోతున్నారని చాలా మంది సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. కాని గౌరవ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ గారు ఎన్నికలు కాకముందే, రైతుల గురించి ఆలోచించి మా పార్టీ కనుక అధికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటాం. రైతులను కాపాడుతాం. రైతులకు ఋణాలు మాఫీ చేస్తామని మానిఫెస్టోలో అందరికంటే ముందుగా ప్రకటించడం జరిగింది.

తెలంగాణరాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి సారిగా రైతులకు ఋణాలు మాఫీ చేయడమే కాకుండా, రాబోయే కాలంలో రైతులు బాగుండాలనే ఉద్దేశంతో, ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈరోజు ఒకరైతు బాగుపడితే, రైతు పంటను పండిస్తే ఆ యొక్క రాష్ట్రం అభివృద్ధిలో ఉంటుందని, అందరూ ఆరోగ్యంగా, సస్యశ్యామలంగా, సంతోషంగా, ధనిక రాష్ట్రంగా ఉంటుందనే ముఖ్య ఉద్దేశ్యంతోటి ప్రోత్సాహమిచ్చింది ముఖ్యమంత్రి కే.సి.ఆర్ గారు అని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. కానీ రైతులకు కష్టాలు ఎదురవుతాయని ఎవరూ ఊహించలేదు. పాడి పరిశ్రమను ఆదుకొని, ఒక లీటరు పాలకు రూ.5లు అదనంగా ఇవ్వటం వల్ల రైతుల ఆర్థికపరిస్థితిని మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో ఆరోజున దానిని అమలు చేయడం జరిగింది . మన తెలంగాణలో కూరగాయల పంటల పెంపకం తక్కువ కాబట్టి ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక నుంచి తెప్పించుకోవాల్సి వచ్చేది. రైతులు బాగుపడాలనే ఉద్దేశంతో వారికి సబ్సిడీలు ఇచ్చి కూరగాయలను పెద్ద మొత్తంలో పండించే ఏర్పాటు మన ముఖ్యమంత్రి గారు చేయడం జరిగింది.

అధ్యక్షా, మీకొక విషయాన్ని మనవి చేస్తున్నాను. గతంలో విత్తనాలను సరఫరా చేసే విషయంలో రైతులపై రోడ్ల మీద లాఠీ చార్జీ చేసి, పోలీస్ స్టేషన్‌లో పెట్టిన సందర్భాలున్నాయి. కాని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 15 రోజుల ముందే ప్రత్యేకంగా విత్తనాలను గోదాములో నిల్వ ఉంచడం జరిగింది. అదేవిధంగా, ఎరువులు మార్కెట్‌లో దొరకక పోవడం వల్ల రైతులు రోడ్ల మీదికి రావడం జరిగేది. గతంలో రైతులు ఏ రోజూ కూడా సంతోషంగా లేరు. విద్యుత్తు కోతల వలన పంటలు పండకపోతే రైతులు రోడ్లమీదికి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. మాకు కరెంటు కావాలని సబ్‌స్టేషన్లను ముట్టడించారు. అప్పుడు వాళ్లని కొట్టి పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం జరిగింది. ఇపుడు తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కే.సి.ఆర్ గారి నాయకత్వంలో అటువంటి సంఘటనలు జరిగాయా? అని నేను మనవి చేస్తున్నాను. రైతుల విషయంలో ప్రణాళిక ఉన్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం. అదే ముఖ్యమంత్రి గారి ఆలోచన అని చెప్పి, నేను మనవి చేస్తున్నాను. అదే రీతిగా, చెరువులలో నీళ్లు ఉంటే రైతులు సంతోషంగా ఉంటారు. పంటలు బాగా పండటం వల్ల రైతులు బాగుపడతారు. పండుగలను కూడా బాగా చేసుకుంటాము. అంతేకాకుండా దానితోపాటు బలహీన వర్గాలకు చెందిన వారు కూడా బాగుపడతారు. ఈరోజు మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో నీళ్లు నింపడం వలన, పంటలు పండితే ఎంతో మందికి ఉపాధి కలుగుతుంది. ఒక ప్రభుత్వ ఉద్యోగి పని చేస్తే వారికి నెలకు జీతం వస్తుంది. అదేవిధంగా ఫ్యాక్టరీలలో గాని ఇంకా వేరే వేరే వృత్తులలో పని చేసే వారికి జీతం వస్తుంది. కానీ రైతులు పంటలు పండిస్తే అందరికి ఉపయోగం ఉంటుంది. కిరాణ దుకాణాలు, బట్టల దుకాణాలు అన్ని షాపులు నడుస్తాయి. ట్రాన్స్‌పోర్ట్ నడుస్తుంది. ఒకరైతు బాగుపడితే కూలీలు, హమాలీలు అందరు బాగుపడతారనే ఉద్దేశ్యంతో ఈరోజు మిషన్ కాకతీయ పథకాన్ని తీసుకు రావడం జరిగింది.

**10.40 ఉ.** నదుల నీటిని పంచుకునే విషయంలో మన రాష్ట్రం దోపిడీకి గురవుతున్నది. న్యాయంగా మనకు రావలసిన వాటా రావడం లేదు. ఆ నీటిని మనం సద్వినియోగపరచుకుంటే రైతులు బాగుంటారు. పంటలు బాగా పండుతాయి, వారు ఆర్థికంగా బలపడతారు అనే మంచి ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రణాళికలు రూపొందించారు. వాటిని అమలు చేయడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. ఆ పనిలో వారు ముందుకు వెళుతుంటే, ఎన్నో అపనిందలు వేస్తున్నారు. తప్పులు పడుతున్నారు. ఆ ప్రణాళిక కరెక్ట్ కాదంటున్నారు. ప్రాణహిత ప్రాజెక్ట్ ద్వారా మన గౌరవ LOP గారి కామారెడ్డి ప్రాంతానికి గోదావరి జలాలు ఎక్కువగా లభిస్తాయి. అలాగే నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన భూములు సస్యశ్యామలమవుతాయి. కాబట్టి ఈ విషయాలన్నీ వారు ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. పక్క రాష్ట్రాలతో వివాదాలకు

తావు లేకుండా ముఖ్యమంత్రిగారు ప్లాన్ చేస్తుంటే, డిజైన్‌లో మార్పులు చేయవద్దని గొడవ చేయడం సరి కాదు. నీరు మొత్తం దిగువ ప్రాంతాలకు పోతున్నది, మన తెలంగాణకు ఎక్కువ నీరు లభించాలనే ఉద్దేశ్యంతో మన గౌరవ ముఖ్య మంత్రిగారు ఈ ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తుంటే, దానికి వారిని మనం అభినందించవలసి ఉంది.

గౌరవ ముఖ్యమంత్రిగారు చేసే ఆలోచనలన్నీ రైతుల యొక్క ఆత్మహత్యలు నివారించడానికే. తెలంగాణలో ఉన్న అన్ని ప్రాంతాలకు వారు సమాన ప్రాధాన్యం కల్పిస్తున్నారు. మరోపక్క మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలను కూడా సస్యశ్యామలం చేయడం వారి ధ్యేయం. మన తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల సారవంతమైన భూములు ఉన్నాయి. ఇక్కడ బంగారం వంటి నేల ఉంది. అత్యుత్తమమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలంటే అది తెలంగాణలోనే సాధ్యమవుతుంది. ఏ దేశానికి విత్తనాలు ఎగుమతి చెయ్యాలన్నా, అది తెలంగాణ నుండే చేయాలనే విధంగా ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతున్నారు. ఈ రోజున జరుగుతున్న రైతుల ఆత్మహత్యలు ఒక్క తెలంగాణకే పరిమితం కాలేదు. భారతదేశంలో అనేక రాష్ట్రాలలో రైతులు ఈ దురదృష్టకర పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటకలలో కూడా కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. మీరు సలహాలు, సూచనలు ఇస్తే వాటిని స్వీకరించి, ముందుకు వెళతామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాలకు పదేపదే విన్నవిస్తున్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తుంటే, కొందరు పనిగట్టుకుని విమర్శలకు దిగుతున్నారు. మనందరం పోరాటం చేసి ఈ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. ఇది కొత్త ప్రభుత్వం. అందరూ సహకరిస్తేనే ముందుకు పోగలం. ఈ పదహారు నెలల్లో మీరు ఏం చేసారని? గౌరవ ఎల్.ఓ.పి. గారు అంటున్నారు. అయ్యా, ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన సంగతి మీకు తెలియనిది కాదు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూడండి.

ఇక్కడ ఎంతో మంది సీనియర్ సభ్యులున్నారు. మనకు బడ్జెట్ మార్చి నెల నుండి ప్రారంభమవుతుంది. కొత్త ప్రభుత్వం జూన్, 2014లో అధికారంలోని వచ్చిన వెంటనే, కేవలం నాలుగు నెలల తాత్కాలిక బడ్జెట్‌ని పెట్టి, అందులో రైతు ఋణ మాఫీ పథకాన్ని ప్రకటించలేదా అని అడుగుతున్నాను. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో, ధైర్యంగా, సాహసోపేతంగా వారు తీసుకున్న సంక్షేమ చర్య ఇదని నేను మీకు చెప్పవలసిన అవసరం లేదు. అలాంటిదే మరొక సంచలన నిర్ణయం వాటర్ గ్రిడ్ పథకం. ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వలేకపోతే, మేము వచ్చే ఎన్నికలలో ఓటు అడగం అని చెప్పే ధైర్యం ఏ నాయకుడికి ఉంటుందని అడుగుతున్నా. అలాగే విద్యుత్ విషయంలో ఈ ప్రభుత్వం అందరి ప్రశంసలు అందుకున్నది. గతంలో కరెంటు ఆరు గంటలు, ఎనిమిది గంటలు ఉండేది కాదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ కోత అంటే తెలియకుండా పోయింది.

ముఖ్యమంత్రిగారు రెండు, మూడు సంవత్సరాల సమయం కోరారు. ఆ తరువాత నిరంతరంగా విద్యుత్ సరఫరా ఇవ్వగలమని చెప్పడం జరిగింది. గతంలో పంటలు ఎండిపోయి, రైతులు నష్టపోయిన సందర్భాలు మనం చూశాము. ఈ సంవత్సరం రైతుకి ఆ కష్టం నుండి విముక్తి కలిగింది. ఆ ఘనత మన ముఖ్యమంత్రిగారిది కాదా అని అడుగుతున్నాను. తెలంగాణ ఏర్పడితే ఇక్కడ ఎవరూ నివసించలేరు. కరెంటే ఉండదు అని కొందరు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగారు ఆ సవాలును ఎదుర్కొన్నారు. ఇబ్బందులు ఎన్ని ఉన్నా, వాటిని అధిగమించి, ఈ రోజు పరిశ్రమలకు, వ్యవసాయానికి ఆఖరికి గృహావసరాలకు కూడా నిరంతరాయంగా విద్యుత్‌ను అందివ్వగలిగారు. గతంలో పవర్ ప్రాజెక్టులు ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చేవారు. కాని మన ముఖ్యమంత్రిగారు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థల ద్వారా మాత్రమే విద్యుత్ ఉత్పత్తిని చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. కరెంటు విషయంలో మనకు మిగులు ఉండేలా, ఇతర రాష్ట్రాలకు అమ్మడానికి సిద్ధంగా ఉండేలా ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషిని మనం అభినందించాల్సి ఉంది. మన గౌరవ ఎల్.ఓ.పి. గారు గతంలో పవర్ మినిస్టర్‌గా చేసి ఉన్నారు. ఆ నాడు వారు చేయలేని పనిని మన ముఖ్యమంత్రిగారు చేయగలిగారు. అటు ఆదిలాబాద్‌లో గాని, ఇటు నల్గొండలో గాని, కొత్త ప్రాజెక్టులు చేపడుతూ, మరోపక్క విద్యుత్తును కొనుగోలు చేస్తూ, తెలంగాణలో ఉన్న రైతులను కాపాడుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఎక్స్‌గ్రేషియా క్రింద ఆరు లక్షల రూపాయల సహాయం ప్రకటించారు. రైతులకు భద్రత కల్పించవలసిన అవసరం మొత్తం దేశ వ్యాప్తంగా ఉందని మనవి చేస్తున్నాను. భవిష్యత్తులో రైతు కొరకు మరిన్ని మేలైన నిర్ణయాలు, మేధావులను సంప్రదించి తీసుకోవలసిన అవసరం ఉంది. దానికి మనమందరం సహకరించాలి. రాష్ట్రం బలంగా ఉంటే మనకు ఢిల్లీలో విలువ ఉంటుంది. బంగారు తెలంగాణ లక్ష్య సాధనకు అందరూ సహకరించాలని కోరుతూ, వారిచ్చిన అవకాశానికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాజేశ్వరరావుగారు ఇప్పుడు మేము విద్యుత్‌ను బాగా ఇస్తున్నాము, అప్పుడు మీరు ఏమీ చేయలేదు అన్నారు. దానికి క్లారిఫికేషన్ ఇచ్చే బాధ్యత నామీద ఉంది. దయచేసి అనుమతించండి. నేను పవర్ మినిస్టర్‌గా ఉన్నప్పటికీ, నా కంటే ముందు ఉన్న పాలకుల వలన మనకు అన్యాయం జరిగిన మాట వాస్తవం. తెలంగాణలో భూపాలపల్లి ప్రాజెక్టును ఎప్పుడో చేపట్టవలసి ఉంది. వదిలేసారు. కొత్తగూడెంలో Vth Unit పెట్టలేదు. తెలంగాణలో వ్యవసాయ బావులు ఎన్ని ఉన్నాయి? అందులో నీరు లేక, ఎండిపోయినవి ఎన్ని? సబ్‌స్టేషన్‌లో ఓల్టేజి లేదు. ఒకటే నేను అడగదలచుకున్నాను. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసారు? ఒక్క మెగావాట్, ఒక్క యూనిట్ కరెంట్ అన్నా మీరు సృష్టించారా? అన్నీ మేము పెట్టినవే.

భూపాలపల్లి నుంచి వచ్చిన 1200 యూనిట్లు మేము పెట్టినవే, రేపు రాబోయే జైపూర్ ప్రాజెక్టు మాదే, కొత్తగూడెం నుండి రాబోయే విద్యుత్తు మేము పెట్టినదే. కాంగ్రెస్ పెట్టకుంటే, టిడిపి పెట్టిందా, లేక మీరు అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టారా? మీరు పెట్టిన యూనిట్లు ఏవైనా ఉంటే, ఉత్పత్తి జరగడానికి నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. ఏ థర్మల్ స్టేషన్ అయినా ఉత్పత్తి ప్రారంభం కావాలంటే అంత సమయం పడుతుంది. అది మినిమం పీరియడ్. అప్పుడు మీరు గొప్పగా చెప్పుకోండి, మాకేం అభ్యంతరం లేదు. మీరు, నేను ఒకే జిల్లాకు చెందిన వారం. మీకు 400 KV. Sub-Station నిజామాబాద్‌లో ఇచ్చాము. మొత్తం 121 సబ్‌స్టేషన్లు నిజామాబాద్‌కు ఇవ్వడం జరిగింది. మెదక్‌లో 132KV మరియు 220KV సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మొన్నటిదాకా మీరు కూడా మా దగ్గరనే ఉన్నారు. మీ మెంబర్‌షిప్ కాంగ్రెస్‌లోనే ఉంది. కాబట్టి అలా మాట్లాడవద్దని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, ఎల్.ఓ.పి.గారు చెప్పింది అక్షరాల సత్యం. భూపాలపల్లి, జైపూర్, కొత్తగూడెం వారు పెట్టిందే. కాని ఇంతవరకు ఒక్క మెగావాట్ రాకుండానే, ఒక్క నిముషం కూడా ఆగకుండా, రైతులకు ఇబ్బంది కలుగకుండా కరెంటు ఇచ్చిన ఏకైక సంవత్సరం 2014-15 మాత్రమే. ఈ సంవత్సరం రూ.4250కోట్లతో విద్యుత్ కొనుగోలు చేసి, రైతులను కాపాడామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు తప్ప, మేము స్వయంగా ఉత్పత్తి చేసామని చెప్పలేదు. అది గమనించమని ఎల్.ఓ.పి. గారిని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): چیرمین صاحب! میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے موقع دیا Short Discussion on failure of monsoon and welfare of farmers پر بات کرنے کے لئے۔ صاحب! یہ جو آج کا بہت بڑا burning issue ہے، یہ نہ صرف ہماری ریاست کا بلکہ پڑوسی ریاست مہاراشٹرا وغیرہ کا بھی مسئلہ ہے۔ اس وجہ سے آج کسان مجبور ہو چکا ہے اور کوئی اور راستہ، کوئی اور چیز نظر نہیں آ رہی ہے تو خودکشی کی طرف راغب ہو رہا ہے۔ یہ کسی بھی ریاست، کسی بھی حکومت کے لئے بے حد ضروری ہے۔ میں آج کی بات نہیں کر رہا ہوں کیونکہ یہ مسئلہ کئی برسوں سے چلا آ رہا ہے۔ بے حد افسوس کی بات ہے کہ کئی حکومتیں آئیں، اور جو بھی حکومت آتی ہے، کسانوں کی بات ہوتی ہے۔ ان کے welfare کی بات ہوتی ہے، ان کو کس طریقہ سے سہولت پہنچائی جائے، اس کی بات ہوتی ہے، اور حد تو یہ ہوتی ہے کہ ان کے لون کے waiver کی بات ہوتی ہے کہ اس سے صاف ظاہر ہو رہا ہے کہ کسان بے حد مقروض ہے، کسان قرضوں کے وزن کے نیچے دبا ہوا ہے، اور پھر مختلف حکومتیں یہ کہتی رہی ہیں کہ ہم کسان کے لئے یہ کر رہے ہیں، ہم کسان کے لئے وہ کر رہے ہیں تو ان کے حالات بہتر کیوں نہیں ہو رہے ہیں؟ سب سے بڑا سوال آج ہم کو یہ ہے کہ land acquisition کا بل آ رہا ہے، وہ بھی کسان کو damage کر رہا ہے۔ صاحب! اگر constructively کسی چیز کو دیکھا جائے کہ ان کو کن چیزوں کی ضرورت ہے، ان کی پریشانیوں کو کیسے دور کیا جا سکتا ہے، ان کو حکومت کی طرف سے کیا سہولتیں فراہم کی جا سکتی ہیں، توجہ اس پر ہونی چاہئے، جو حکومت آج تک اس پر کام کرتی آئی ہے، ان کا یہ فریضہ تھا، ان کی یہ ڈیوٹی تھی کہ ان تمام کو address کرتے، اور پھر problem آج سے 15 سال پہلے جو تھے، چندرا بابو نائڈو کے دور میں، اس وقت بھی بے شمار کسانوں نے خودکشی کی۔ راج شیکھر ریڈی صاحب نے اس وقت پورے آندھرا پردیش کا دورہ کئے تھے کسانوں کے لئے جب متحدہ آندھرا پردیش تھا۔ اس کے بعد پھر دس سال تک کانگریس کا اقتدار رہا، پھر تلنگانہ بنا۔ آج تلنگانہ کی حکومت آ کر 15 مہینے ہو گئے، آج بھی ہم اسی جگہ کھڑے ہوئے ہیں پہلے جہاں پر تھے۔ تو بدلاؤ کیا آیا، change کیا آیا؟ صرف حکومتیں بدل رہی ہیں، problems وہی ہیں۔ آج ضرورت ہے کسان کو سہولت، نہ صرف سہولت بلکہ ان کو educate کرنے کی ضرورت ہے، ان کو alternate crops کے بارے میں بتانے کی ضرورت ہے، ان کو کس طریقہ سے اچھے seeds مل سکتے ہیں، وہ فراہم کرنے کی ضرورت ہے۔ اگر ہم ان کو یہ چیزیں نہ دے کر سوچیں گے کہ اچھی کاشت ہوگی تو اس سال بارش نہیں ہوئی تو آپ کب تک بارش پر depend رہیں گے؟ جب بارش ہوتی ہے تو سارا excess پانی بہہ جاتا ہے۔ آج tanks کا کیا حال ہے؟ آپ دیکھئے lakes تلنگانہ میں اتنے تالاب تھے جس کی وجہ سے اطراف کے تالابوں میں irrigation ہوتا تھا، آج ان تالابوں کو ختم کر دیا گیا۔ ان تالابوں کو contaminate کر دیا گیا، اس کا پانی استعمال کے قابل نہیں رہا، encroachments ہو رہے ہیں، catchment area ختم ہوتا جا رہا ہے، تالاب ختم ہوتے جا رہے ہیں، damage ہوتے جا رہے ہیں، تو ان تمام چیزوں کو دیکھنے کے ذمہ دار کون ہیں؟ حکومت کا کام ہے کہ وہ ان تمام چیزوں کو سہولت دیں۔ اگر یہ برقرار رکھیں گے تو کسان خوشحال رہے گا، کسان کو کسی بھیک کی ضرورت نہیں ہے کہ آپ دس پندرہ سال میں نکل کر بولیں گے کہ ہم لون waive کر دیں گے، لون waiver ہو گیا،

فلاں ہوگیا، آپ اگر کسان سے ہر سال یہ معلوم کریں گے اور یقین دلائیں گے کہ آپ کی کاشت اچھی ہوگی، اس کے لئے ان تمام چیزوں کی جو سہولت ہوتی ہے وہ فراہم کیجئے۔ تو کسان خوش رہے گا۔ دوسری چیز تلنگانہ میں جو irrigation projects ہیں، کتنے irrigation projects ongoing ہیں، کتنے irrigation projects ختم ہونے والے ہیں، irrigation projects وہیں ہیں، وہیں اس کی cost collect کی جاتی ہے۔ Irrigation یہاں پر projects ختم نہیں ہو رہے ہیں، یہاں پر lift irrigation ہے، electricity پر depend ہے اور پھر electricity کا حال یہ ہے کہ آپ دیکھ رہے تھے کہ تلنگانہ میں کس طریقہ سے پاور کا problem چل رہا تھا، وہ تو یہ حکومت آنے کے بعد کسی قدر پاور کا problem ختم ہوا۔ آج پاور سپلائی ٹھیک ہے، لیکن اگر آج اچھی بارش ہوتی ہے تو ہی irrigation ہوگا تو ہی کسان خوشحال ہوگا، آپ ویسا provision بنائیے، اس طریقہ کی چیزیں کیجئے جس سے irrigation projects جلد سے جلد ختم ہوں اور پھر اس کی سہولت ان کسانوں کو ملے۔ دوسری چیز آج کتنے private financers کے finances میں loans میں کسان پریشان ہیں، حکومت سے کتنا لون ملا، آپ اگر فیصد کو analyse کریں گے تو 50% سے زیادہ کسان private financers کے چنگل میں پھنسے ہوئے ہیں۔ ان کو کیسے loan waiver ہوگا، ان کے لئے آپ کیا کریں گے؟ آپ کو ان تمام چیزوں کے بارے میں clarity دینے کی ضرورت ہے، آپ آج جو irrigation system جو اہم حصہ ہے اس society کا، ہمارے سماج کا، ہمارے ملک کا، آج ہم کو انہیں کی وجہ سے ہر وہ چیز ملتی ہے، چاہے وہ commodities ہوں، چاہے وہ vegetables ہوں، آج دیکھئے کتنی مہنگائی بڑھتی جا رہی ہے، اس کی وجہ کیا ہے؟ ہمارے پاس کسانوں کی اتنی بڑی تعداد ہے، آج بھی ہندوستان میں 80% عوام farming and irrigation پر depend ہے۔ پھر اگر یہ سب سے بڑا مسئلہ ہے تو اس پر توجہ کیوں نہیں دی جاتی؟ اچھے دن کس کے آئے؟ کسان پریشان ہیں، business community پریشان ہے، middle class مہنگائی سے پریشان ہے، housing کے لئے پریشان ہے۔ ان تمام چیزوں میں اگر مہنگائی اسی طریقہ سے بڑھتی رہے گی تو غریب کا کیا حال ہوگا آپ سوچئے۔ میں آپ سے کہنا چاہ رہا ہوں کہ ہم suggestions دے رہے ہیں کہ ہم آپ کے ساتھ ہیں، ہم آپ کو support کر رہے ہیں آپ کے اچھے کاموں کے لئے، لیکن جو پچھلی حکومتیں ان مسائل پر سوتی رہیں، آپ بھی اگر وہی کام کر رہے ہیں تو وہ حکومت اور یہ حکومت میں کوئی فرق نہیں رہے گا۔ اپنے آپ کو differentiate کرکے بتانا پڑے گا۔ اگر آپ ان projects کو کب مکمل کر رہے ہیں، ان کو specific عوام کے سامنے رکھئے کہ کب یہ irrigation projects ختم ہوں گے، کب ان کی پریشانی ختم ہوگی۔ اور پھر lloan oan waiver کا جو معاملہ ہے، اس کو مکمل loan waiver کیجئے۔ آج آپ compensation کی بات کر رہے ہیں، ex gratia دے رہے ہیں، اس کی زندگی میں سہولت فراہم کیجئے، اس کی زندگی میں دیجئے۔ اس کے مرنے کے بعد ex gratia دیں گے تو کیا فائدہ؟ آپ کو سوچنے کی ضرورت ہے اور پھر ان تمام چیزوں سے ہٹ کر crop کا insurance ہوتا ہے۔ کیا پورے تلنگانہ میں جتنے کسان ہیں، کیا وہ پورے crop insurance کے تحت آتے ہیں؟ Crop Insurance کیا پوروں کا ہوتا ہے؟ نہیں ہوتا۔ وہی کسانوں کا ہوتا ہے

**11.00 ఉ.**

جن کو حکومت کے ذریعہ irrigation کے لئے سہولت دی جاتی ہے، جو listed farmers ہیں، جو private financers سے پیسہ لے کر کاشتکاری کرتے ہیں، جو زمین خول پر لے کر کام کرتے ہیں آج وہ بہت پریشان ہیں۔ ان چیزوں میں ہم کو سوچنے کی ضرورت ہے اور پھر آج آپ دیکھئے بارش کے موسم کا جو نظام بدل چکا ہے، کس طریقہ سے آج climate change ہو رہا ہے اور مانسون آج جون میں ہوتے ہوتے اگست میں آنے لگا ہے تو ہمیں اس چیز کو بھی دیکھنا ضروری ہے۔ آج ہمارا forest کہاں گیا؟ عادل آباد میں ایک زمانہ میں کہتے تھے کہ وہاں پر جنگلات ہیں۔ آج آپ دیکھئے کہ وہاں پر کتنے جنگلات ہیں۔ کچھ نہیں ہے صاحب۔ صرف nature کو destroy کیا جا رہا ہے۔ تو nature تو change ہوگا ہی، آپ کو ان تمام چیزوں کو دیکھنا ہے کہ بارش وقت پر ہو، جو nature جس حساب سے چلتا ہے اس حساب سے اسے چلنے دینا چاہئے، ہم کو nature کے ساتھ کھلواڑ نہیں کرنا چاہئے۔ آج ہم کئی ایسی چیزیں دیکھ رہے ہیں جو ہم نے پہلی کبھی نہیں سنی تھیں۔ آج سوکھا پڑتا یا پھر توفان آتا ہے، جو nature moderate ہوتا ہے، ہم سنتے تھے کہ ایک زمانہ میں تلنگانہ کا اتنا اچھا weather تھا کہ یہاں پر moderate weather ہوتا تھا، بارش بھی وقت پر ہوتی تھی لیکن آج جنگلات نہ ہونے کی وجہ سے بارش صحیح وقت پر نہیں ہوتی ہے یا پھر temperature میں کتنا بدلاؤ آ گیا۔ یہ چیز collectively affect کرتی ان لوگوں کو جو farming کرتے ہیں، جو sector farming level میں ہیں۔ آج ground water levels ختم ہو چکے ہیں۔ تلنگانہ میں جتنا بھی irrigation ہوتا ہے، جتنی industry, agriculture ہے وہ depend ہوتی ہے یا پھر جو چھوٹے موٹے reservoirs ہیں، جو چھوٹے موٹے lakes and ponds ہیں، ان سے۔ Ponds and lakes پورے ختم ہوتے جا رہے ہیں تو یہ irrigation کو ہم ایک بہت بڑا collective damage کر رہے ہیں۔ اس کے کوئی اور نہیں، ہم خود ذمہ دار ہیں اور ہم کو بھی اس کے solutions ڈھونڈنا پڑے گا اور کام کرنا پڑے گا۔ Blame game چلتا رہے گا، ہم کو blame game میں جانے کی ضرورت نہیں ہے۔ پچھلی غلطیاں ہوئی ہیں، اگر آپ ان ہی کو جاری رکھتے رہیں گے تو کوئی کچھ نہیں کر سکتا، آپ کو وقت پر سوچنا چاہئے۔ جو required measures ہیں، ان کو seriously لینا چاہئے۔ تمام چیزوں کے لئے ہمارے سامنے جو مسائل ہیں ان تمام مسائل کے لئے حکومت کیا کر رہی ہے؟ میں ایک clear جواب چاہتا ہوں جب منسٹر صاحب reply دیں گے۔ اور پھر اس چیز کو، اس message کو ہم convey کریں کہ حکومت یہ کر رہی ہے، یہ results اتنے وقت میں آئیں گے، یہ تمام چیزیں ان کے سامنے رکھیں۔ آج ان کو ضرورت ہے۔ ان تمام چیزوں کو دیکھتے ہوئے کسانوں کے حالات کو بہتر کریں۔ ان situations میں سے غریب کسانوں کو باہر نکالیں۔ آپ نے مجھے موقع دیا، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు సభలో ఉన్నారు. ఇప్పటికే ఈ పెద్దల సభలో మంచి సజెషన్స్ వస్తున్నాయి. అయితే మీడియా కవరేజీ తక్కువగా ఉంటోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఈసభకి వచ్చి ఉంటే బాగుండేది, సభ గౌరవం పెరిగేది.

శ్రీ కె. తారక రామారావు: కాంగ్రెస్ హయాంలో ఒక్క మంత్రి కూడా ఈ సభకి వచ్చే వారు కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: సభలో మంచి డిస్కషన్ జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఉంటే ఇంకా ఈ సభ గౌరవం పెరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: ఓ.కె. సుధాకర్ రెడ్డిగారూ, నేను message convey చేస్తాను.

جناب محمد سلیم (Janab Mohammed Saleem): شکریہ صاحب آپ کے موقع دینے کا۔کیونکہ آج ہمارے چیف منسٹر چندر شیکھر راؤ صاحب جو کام کررہے ہیں،ہندوستان میں کسی چیف منسٹر نے ایسا کام نہیں کیا جو ہمارے تلنگانہ کے چیف منسٹر صاحب کام کررہے ہیں۔اس طرح سے ہمارے حکومت کو اور سی ایم صاحب کو blame کرنا اچھی بات نہیں ہے۔کیونکہ آج دیکھئے آپ irrigation کا کام 60 سال میں جو ہمارے سی ایم صاحب seriously لے کر 12,12 گھنٹے مسلسل وہی میٹنگ لیتے رہتے۔مطلب کسانوں کے لئے،غریبوں کے لئے،ہر ایک کے لئے شادی مبارک اسکیم وغیرہ ایسے بہت سارے اسکیمس لے کر آرہے ہیں۔ایسی کئی چیزیں ہے۔سی ایم صاحب کو اور حکومت کو ٹارگیٹ بنا رہے ہیں،یہ تو خیر اپوزیشن کا کام ہے۔یہ تو mind کرنے کی ضرورت نہیں ہے،خیر پبلک بھی سمجھ رہی ہے۔پہلے جس طرح سے کیا گیا،آج کی حکومت کیسا کررہی ہے،TDP ہو یا کانگریس ہو،60 سال کی۔گرمی کے دنوں میں کرنٹ 8,8 گھنٹے نہیں ملتا تھا،پبلک پریشان رہتی تھی،exams رہتے تھے،مگر آج ہمارے سی ایم صاحب ایک منٹ بھی کرنٹ نہ جائے،کوئی غریب پریشان نہ رہے،exams پوری طریقہ سے لکھے،بچوں کے لئے،کسانوں کے لئے،ہر ایک کے لئے کرنٹ ملے،کیونکہ یہ جو پختگی کا کام کررہے ہیں ہمارے سی ایم صاحب کہ کوئی مذاق کی بات نہیں ہے،کوئی اس طرح سے اٹھ کر حکومت کو بولے گا کہ اس نے ایسا کیا،پھر بھی 16 مہینے میں اتنا کام کئے۔کس نے کیا،آپ بتائیے۔پچھلی حکومت نے اتنا کام نہیں کی،اور مرکزی حکومت نے بھی اتنا کام نہیں کیا جتنا کہ ہمارے ریاستی حکومت نے کیا۔ہمارے irrigation کا کام گھر گھر کو پانی دینے کا کام،کئی کام لون waive off کرنے کا کام،جو کسان خودکشی کررہے ہیں،8,000 کروڑ روپے جو کسانوں کے لئے جو waive off کررہے ہیں،اور جو balance ہے وہ بھی waive off کریں گے۔اگر یہ چیز بار بار اٹھا کر سی ایم کو اور حکومت کو بدنام کرنے کی کوشش کریں گے تو اچھی بات نہیں ہے کیونکہ آنے والے چھ آٹھ مہینے میں دیکھئے کہ تلنگانہ میں کوئی پریشان ہونے کا سوال ہی نہیں ہے۔ہمارے سی ایم صاحب اور جب تک ہماری حکومت ہے،جیسا ہم نے وعدہ کیا سنہرے تلنگانہ کا،ویسے ہی ہم تلنگانہ لائیں گے۔اس کے ساتھ ہی خدا حافظ۔

శ్రీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, రైతుల సమస్యల మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలోనే అత్యధిక జనాభా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. అందులో ఎక్కువ మంది భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. రుతు పవనాల వైఫల్యం, సకాలంలో వర్షాలు కురవకపోవడం వల్ల ఈరోజు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం. ఈ సందర్భంగా ప్రభుత్వం స్పందించిన తీరును నేను అభినందిస్తున్నాను. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని, అన్ని అంశాలను ప్రక్కనబెట్టి, రైతుల్లో ఆత్మస్థైర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ సెషన్‌లో ప్రత్యేకంగా దీనిపై కార్యక్రమం చేపట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈనాడు రైతులు పడుతున్న ఇబ్బందులకు 16నెలల టిఆర్‌యస్ పాలనే కారణమనడం సబబు కాదన్నది నాఆలోచన. రైతుకి సంబంధించిన సాగునీటి విషయంలో సుదీర్ఘ కాలం నిర్లక్ష్యం వహించడం, అది సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంపై నిర్లక్ష్యం వహించడం కావచ్చు, లేదా గత ప్రభుత్వాలు దూరదృష్టితో ఆలోచన చేయకపోవడం వల్ల నేడు ఈపరిస్థితులు రావడానికి కారణమేమో అన్నది ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఎవరు బాధ్యులు అన్నది గాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా, రైతులకు ఆత్మస్థైర్యం కల్పించే విధంగా, రైతు లోకానికి మనోధైర్యం కల్పించేలా ఈ సభద్వారా ఒక మెసేజ్ పంపవలసిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో చాలా కాలంగా తెలంగాణ ప్రాంతంలో సాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం ఈనాడు రైతులు పడుతున్న ఇబ్బందులకు ఒక కారణమని భావించవలసిన అవసరం ఉంది. ఏ కార్యక్రమం చేపట్టినా అది ఇమ్మీడియేట్‌గా సక్సెస్ కాదు, ఫలితాలు రావడానికి కొంత సమయం పడుతుంది. మన తెలంగాణ రాష్ట్రంలో అటవీ ప్రాంతం అధికంగా ఉన్న ఆదిలాబాదు జిల్లా, కరీంనగర్ జిల్లాలో కొంత ప్రాంతం, అలాగే ఖమ్మం ప్రాంతంలో సరిపడ వర్షాలు కురిసాయి.

కరవు ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో పూర్తిగా వర్షాలు లేకపోవడం, రంగారెడ్డి, నిజామాబాదు, ఇంకా కొన్ని జిల్లాలలో తక్కువ వర్షపాతం నమోదు కావడానికి కారణం వన సంపద లేకపోవడమే. భవిష్యత్తులో ఏర్పడే ఇబ్బందులు ఈవిధంగా ఉంటాయనే ఆలోచన లేకపోవడం, వర్షాలు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడడానికి ఒక కారణమని భావించవలసిన అవసరం ఉంది. అటవీ సంపద పుష్కలంగా ఉన్న చోట్ల ఎక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉంది గనుక, ముందు చూపుతో గౌరవ ముఖ్యమంత్రి గారు వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టినందుకు వారికి, వారి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

ఎంతో కాలం నుంచి అప్పుల పాలై, పరిస్థితులు అనుకూలించకపోవడం, వర్షాలు రాకపోవడం వల్ల రైతుల మనోధైర్యం దెబ్బతిని ఈవిధంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఉదాహరణకు పాలమూరు జిల్లాలో 13లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ఇందులో పది శాతానికి కూడా మనం నీరందించలేని పరిస్థితులున్నాయి. వర్షాభావం వల్ల ఏర్పడిన దురదృష్టకరమైన పరిస్థితి ఇది. గతం నుంచి ఉన్న అప్పులకు ఇప్పుడు జరిగిన నష్టం తోడై, దాన్ని భారంగా భావించి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి కుక దాన్ని అధిగమించే విధంగా, భవిష్యత్తులో ఏవిధంగా దీన్ని నివారించగలమో ఆలోచించాలి. జరిగిన నష్టం జరిగింది, జరగబోయే నష్టాన్ని నివారించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. రైతు ఎంత విస్తీర్ణమైతే సాగు చేస్తున్నాడో, దానికి అనుగుణంగా సాగు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఋణాలు అందించేందుకు చర్య చేపడితే వ్యవసాయపరంగా వారికుండే ఇబ్బందులు తొలగించే అవకాశం ఉంటుంది. ప్రైవేటు అప్పులు కూడా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణమయ్యాయి. రైతులు ప్రైవేటు అప్పుల జోలికి పోకుండా, అధిక వడ్డీల బారిన పడకుండా, బ్యాంకుల ద్వారా ఇన్‌టైములో వారికి లోన్లు అందేలా చర్యలు చేపడితే, వారు చేస్తున్న విస్తీర్ణానికి అనుగుణంగా రుణాలు అందజేస్తే బాగుంటుంది.

అధ్యక్షా, పంటల బీమా పథకం లోపభూయిష్టంగా ఉంది. రైతును యూనిట్‌గా తీసుకున్నప్పుడే అది సవ్యంగా జరిగే అవకాశం ఉంటుంది. రైతులకు జరిగిన పంట నష్టంపై వ్యవసాయాధికారులు వెంటనే స్పందించి ఆ నష్టాన్ని పూడ్చే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.

ఒక ఉత్పత్తిదారుడైనా, ఒక పారిశ్రామికవేత్తయినా, ఒక చిన్న దుకాణందారుడైనా తన వస్తువుకి తానే ధరను నిర్ణయించే అవకాశం ఉంది కానీ ఈసమాజంలో దురదృష్టవశాత్తు రైతు తాను ఉత్పత్తి చేసిన, పండించిన పంటకి తానే ధరని నిర్ణయించే అవకాశం లేదు. కావున ఆ విషయంలో మార్పు వచ్చే విధంగా పెట్టిన పెట్టుబడికి గ్యారంటీ ఉండేలా, గిట్టుబాటు ధరని ప్రభుత్వమే నిర్ణయించే విధంగా ఒక కార్యక్రమం చేపడితే రైతులకు ఇబ్బందులు తొలగే అవకాశం ఉంటుంది. పెట్టిన పెట్టుబడి ఎంత, వచ్చిన ఉత్పత్తి ఎంత, అందులో వారి కృషి ఎంత ఉందో ఈ మూడింటినీ బేరీజు వేసి వాటికి అనుగుణంగా గిట్టుబాటు ధరని నిర్ణయించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను.

కూరగాయల మార్కెట్లో గానీ, ఇతర విషయాలలో గానీ రైతులు ప్రైవేటు/మధ్య దళారీల చేతుల్లో మోసపోతున్న సందర్భాలు చాలా ఉన్నాయి. చాలా మంది రైతులు పండించిన పంటలు ప్రైవేటు దళారుల చేతుల్లోకి వెళుతున్నాయి, రైతులు అతి తక్కువ లాభం పొందుతున్న పరిస్థితులున్నాయి. దళారులు ఎక్కువ లాభం పొందే పరిస్థితులు ఈనాడున్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వమే ఒక శాఖని ఏర్పాటు చేసి రైతుల దగ్గరకు వెళ్లి గిట్టుబాటు ధరని చెల్లించి కొనుగోలు చేసి తద్వారా దళారీ వ్యవస్థని రద్దు చేసే చర్యలు చేపడితే రైతులకు కూడా మనోధైర్యం కల్పించిన వాళ్లం అవుతాం. చనిపోయిన రైతులు చనిపోయారు, మండల స్థాయిలో పంటలు నష్టపోయిన రైతులను ఇప్పటికైనా గుర్తించి, ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి, వారికి వ్యవసాయాధికారుల ద్వారా, ఇతర రాష్ట్ర ప్రభుత్వాధికారులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారికి మనోధైర్యం కల్పించే చర్యలు చేపడితే వాళ్లు ఆత్మహత్యలకు పాల్పడకుండా నివారించిన వాళ్లమవుతాం. గ్రామాలలో ఉండే ప్రభుత్వాధికారులు ఇబ్బందులు పడుతున్న రైతులను గుర్తించి, వారిని కౌన్సిలింగ్ చేసి – ఆత్మహత్య శరణ్యం కాదు, మీకు తప్పకుండా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెబుతూ మనోధైర్యం కల్పించే చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులున్నాయి. కానీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పవర్‌కి సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. వాతావరణం అనుకూలించక రైతులు కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఏదేమైనా రైతుల్లో మనోధైర్యం కల్పించే విధంగా అన్ని పక్షాల వాళ్లు నిర్ణయాలు తీసుకుని, ఈ సభ ద్వారా మంచి మెస్సేజ్ వెళ్లేలా ప్రయత్నం చేయాలి.

రైతులకు సంబంధించిన 50శాతం ఋణాలను మాఫీ చేశారు. బాకీ ఉన్న మిగతా 50శాతం కూడా మాఫీ చేసే విషయం పరిశీలనలో ఉందని మంత్రిగారు చెప్పినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఆ 50శాతం ఋణాలు కూడా మాఫీ చేసి బ్యాంకుల ద్వారా మళ్లీ ఋణాలు ఇప్పించి, రైతులకు మనోధైర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. లాల్‌బహదూర్ శాస్త్రి గారు – జైజవాన్, జైకిసాన్ అని ఎప్పుడో చెప్పారు. వీళ్లిద్దరూ సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే భారతదేశ ప్రజలు సంతోషంగా ఉంటారనే ఉద్దేశ్యంతో ఆవిధంగా చెప్పారు. దేశ రక్షణలో జవానుకి ఎంత ప్రాముఖ్యత ఉందో,

ఈనాడు ఆర్థిక పరిపుష్టిలో, భారతదేశ ప్రజల సుఖశాంతులతో ఉండాలంటే రైతుల ప్రాముఖ్యత కూడా అంతే ఉంది. రైతులకు మనోధైర్యం కల్పించేలా సత్వర చర్యలు చేపట్టాలని కోరుకుంటూ, ఈ విషయంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

11.00 ఉ. శ్రీ యం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ప్రభుత్వం తరఫున మిత్రులు చాలా మంది మాట్లాడారు. ఈ ప్రభుత్వం అన్నీ మంచిపనులే చేస్తుంది. ఇప్పుడు మాట్లాడిన సభ్యులందరి మాటలు మీరు విన్నారు. ఈ అరవై సంవత్సరాలలో ఏ ముఖ్యమంత్రి చేయనంత బాగా చేశారని ఒక మిత్రుడు అన్నారు. ఎవరో చిన్నప్పుడు అన్నట్లుగా గుమ్మిలయి గుమ్మిలోనే ఉన్నాయి, గుడ్డెట్ల మాయమైంది అన్నట్లుగా ఉన్నది. అన్నీ బాగానే ఉన్నాయి కానీ, కారణం ఏదైనప్పటికీ కానీ 1400మంది చనిపోయారు. ఈ విధంగా రైతులు చనిపోయారు, దానిమీద ప్రభుత్వం, ప్రజలు, సొసైటీలో ఉండే ప్రతీవారు స్పందించారు. స్పందించిన దాని మీద ప్రభుత్వం కూడా పాజిటివ్‌గానే స్పందించింది. దానికి ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా మనం అభినందించాలి. మన రాష్ట్రం ఏర్పడిన తేదీ నుండి చనిపోయిన రైతులకు రూ.6లక్షలు ఇవ్వాలని అడిగాము, దానికి కూడా ప్రభుత్వం ఒప్పుకుంది. కానీ ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం వల్లనే ఈ సమస్యలు అన్నీ తొలగిపోతాయని అనుకోవడం తప్పు. ఈ ప్రాంతంలో 60 సంవత్సరాల నుండి ఏ సమస్య వచ్చినా కూడా దానికి గల కారణాలు చూస్తే మనకు ఏ కారణాలు దొరక్క పోతే ఆ ప్రాంతం వాళ్లే కారణం అన్న ఉద్దేశ్యాన్ని మనం ప్రజలలోకి తీసుకుపోగలిగాము, అందులో కొంత వాస్తవం కూడా ఉంది. కానీ ఇప్పటికీ అదే స్లోగన్ మీద ఉంటే సమస్యకు పరిష్కారం రాదు.

ఉదాహరణకు ముఖ్యంగా రైతుకు, మనకు తెలంగాణా రాష్ట్రంలో ఉన్న అడ్వాంటేజ్ ప్రపంచంలోనే మంచి రాజధాని ఉన్నది. అయినప్పటికీ దానిని మనం అభివృద్ధి చేసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటంటే ముఖ్యమైనది నీరు. ఒక్క నీరు ఉంటే ఏదైనా చేయగలుగుతాము. ఉదాహరణకు డెల్టాలో రెండు, మూడు జిల్లాలకు నీరు కాటన్‌దొర ద్వారానో, మరొకరి ద్వారానో వచ్చింది. వాళ్ల పిల్లల్ని చూడండి. ఏ ఇండస్ట్రీ చూసినా పెట్టుబడిదారులుగా అక్కడి వారే ఉంటున్నారు. ఎందుకంటే వారికి పుష్కలంగా డబ్బులు ఉంటున్నాయి, డబ్బుతోనే మిగిలిన రంగాలలో వారు అభివృద్ధి చెందగలిగారు. మనం కూడా వారికి వ్యతిరేఖంగా మనకు అటువంటి అవకాశాలు రావడం లేదని, ఎన్నో త్యాగాలు చేశారు. ఫలితంగా తెలంగాణా వచ్చింది. ఇప్పటికీ కూడా కుంటిసాకులు చెబుతూ, ఒకరిమీద ఒకరు నిందించుకుంటూ ఒక సైంటిఫిక్ ప్లానింగ్ లేకుండా ఈ రాష్ట్రాన్ని ఇంకా మాటల రాష్ట్రంగా చేయడానికి గల కారణాలను మనం విశ్లేషించాల్సిన అవసరం ఉంది. మా ప్రధాన ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు విద్యుత్తును ఉత్పత్తి చేసిన విషయాలకు, రాష్ట్రం విడిపోయినప్పుడు మన రాష్ట్రం 10జిల్లాలదైనా ఎక్కువ విద్యుత్‌ను కేటాయించుకోవడం అనే విషయాలకు నేను పోవడం లేదు. కారణం ఏదైనా ఎవరు మాట్లాడినా, ఎవరు పోరాడినా, భయపడి ఇచ్చారని అనుకున్నా, కారణం ఏదైనా కరెంటు వచ్చింది. ఫరవాలేదు అనుకున్నాము. కానీ విద్యుత్ వినియోగం చూసుకుంటే, 2,400 మెగావాట్లు విద్యుత్ తెలంగాణాలోని విద్యుత్ మోటర్లకు అవసరం వస్తుంది. రాష్ట్రం ఏర్పడ్డాక మూడు పంటలకు అంత విద్యుత్‌ను వాడామా? మంత్రిగారిని చెప్పమనండి. ఏంతసేపు విద్యుత్‌ను ఇచ్చాము, విద్యుత్‌ను ఇచ్చామని అంటున్నారు. ఎప్పుడైతే మోటర్లు ఎక్కువగా వాడి వ్యవసాయ పంటల్లో ఎక్కువగా ఉత్పత్తి జరుగుతుందో అప్పుడు విద్యుత్తు సరిపోదు. వాస్తవంగా సరిపోకపోయినా కొంత కరెంట్ కొని సరఫరా చేశారు. దానికి అభినందించాలి. అయినప్పటికీ కొత్తగా ఏమీ చేయకపోయినా, మన రైతులకు ప్రస్తుతం ఉన్న విద్యుత్తు సరిపోతున్న మాట వాస్తవం. కానీ అది చెప్పుకుని మనం గొప్పగా ఉన్నాము, మనకు అన్నీ ఉన్నాయని చెప్పడానికి వీలు లేదు.

గోదావరి నీటిని ఈ పది జిల్లాలకు ఎప్పటివరకైతే మనం తీసుకురామో అప్పటివరకు ఇంతకన్నా ఎక్కువ మంది చనిపోయే అవకాశం తెలంగాణా ప్రాంతంలో ఉంటుంది. ఎందుకంటే తెలంగాణాలో 85 నుండి 90 శాతం లోపు రైతులు 5ఎకరాల లోపు భూమి ఉన్నవారే ఉన్నారు. ఆ అయిదు ఎకరాలతోనే అన్నీ చేయాలి. ఆ అయిదు ఎకరాలు ఉన్న వారికి మనం అన్నీ చెప్పాము. కె.జి. నుండి పి.జి వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పాము. ఇప్పుడు ఆ అయిదు ఎకరాల్లోనే ఫీజులు కట్టాలి, పెళ్లిళ్ల చేయాలి, చావులు చేయాలి, కానీ పంటచేతికి రాలేదు. దానికి నీళ్ల, కరెంట్ లేదు. ఇన్ని సమస్యలకు మనం ప్రత్యామ్నాయాలు ఆలోచించడం లేదు.

మన రాష్ట్ర స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి తెలంగాణా రాష్ట్రంలో ఏ రైతు లోను తీసుకున్నా ఒక ఐదు, ఏడు సంవత్సరాల వరకూ ఏ గ్రేడు ఫాం తీసుకున్నా 5లక్షల వరకూ, 10 సంవత్సరాల వరకూ కట్టవచ్చుని వడ్డీలేని రుణాలు ఇస్తామని అనౌన్స్ చేయమనండి ప్రభుత్వాన్ని. చనిపోయినవాళ్లకు రూ.6లక్షలు ఎక్స్‌గ్రేషియా

ఇస్తున్నాము కదా, ఆ బ్యాంకులు ఎంత నీచంగా తయారయ్యాయి అంటే మనం అప్పుడు ఉన్న ప్రభుత్వం ఒక పాలసీ తయారు చేసింది. ఏమని అంటే లక్ష రూపాయల వరకు రుణం తీసుకొని సంవత్సరంలోపు తిరిగి చెల్లిస్తే వడ్డీ ఉండదని అన్నారు. ఆ విధానం కూడా బాగుందని నేను చెప్పడం లేదు. అతను రూ.30,000 లేదా రూ.40,000 బాకీ ఉంటే మిత్తి మాఫీ చేసుకోడాని దానిని రీషెడ్యుల్ చేసుకునేవాడు. రీషెడ్యుల్ చేయడానికి ఏమైందంటే లోను మాఫీ చేస్తామంటే అతను రూ.30,000 లేదా రూ.40,000 కట్టడం లేదు. ఈ 4శాతం, 7శాతం, 16శాతం మితి మొత్తం వచ్చి మన ప్రభుత్వం నెత్తిన పడింది. మీరు ఇచ్చిన ఇన్‌స్టాల్‌మెంట్‌లు మొత్తం ఆ మిత్తి డబ్బులకే చూసుకుంటున్నారు. పాలసీ తయారు చేసేటప్పుడు మిత్తితో సహా, అసలుతో సహా, అన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వం కడుతుంది అంటే ఆ బ్యాంకర్ వింటున్నాడా, ఒకమేనేజరు వింటాడా? అసలు వాస్తవంగా ఈ అధికారులు ఎలా తయారయ్యారంటే అధికారంలో ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి వత్తాసు పాడాలి, దానికి ఏదో ఒక రైతును సతాయించాలి. రైతు వ్యవసాయం ఎక్కడ చేస్తాడు, ఈ కష్టాలు ఎక్కడ పడతాడు, ఈ బ్యాంక్ చుట్టూ ఎలా తిరుగుతాడు. ఈ కారణాల వల్ల ప్రైవేటుగా, చేబదులుగా వడ్డీకి అప్పు తెచ్చుకుంటున్నాడు. దాంతో ప్రైవేటు వారు, చేబదులు ఇచ్చిన వారు ఇంటికి వచ్చి రైతును నానా మాటలు అనడం వల్ల, రైతు అతని మనసు బాధతో చనిపోవడం, ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోంది.

కాకపోతే ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరంగా నీటిని అందించాలి. రైతుల కోసం ఇప్పుడున్న దానికంటే ఇంకా మెరుగైన విధానాలు తీసుకురావాలి. ఎందుకంటే మన మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. సర్వం ప్రభుత్వమే చేస్తుందని ఎన్నికల ముందు వాగ్దానాలు చేశారు. అవన్నీ చేస్తారని ప్రజలు ఎన్నుకున్నారు. గతం గతహా, ఇప్పటికైనా జరిగేదాని గురించి ఒక సైంటిఫిక్ ప్లానింగ్ ఇచ్చి, వాళ్లకు గోదావరి నీరు దాదాపు 3వేలు, 4వేల టిఎంసీల నీరు సముద్రంలో కలుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఏం చేసైనా సరే 2వేల టిఎంసీలను తీసుకురమ్మనండి.

మా ప్రాంతంలో ఎవరూ చనిపోవడం లేదు, ఎందుకంటే ప్రతీ ఒక్కరికి రెండు నుండి ఐదు ఎకరాల వరకూ భూమి ఉంది. ఒక్కో ఎకరం ఖరీదు కోటి రూపాయల వరకూ పెరిగింది. ఇంక వాళ్లు ఎందుకు చనిపోతారు? అందుకోసమే తెలంగాణాలో ఉన్న ప్రతీ ఎకరానికి నీరు వస్తే దాదాపు దాని ధర రూ.5కోట్లు అవుతుంది. మీరు హర్యానా రాష్ట్రంలో చూస్తే ప్రతీ ఎకరం ఖరీదు రూ.5కోట్లు ఉంటుంది. ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచన చేయమని కోరుతున్నాను. ప్రతిపక్షాలను అన్నీ సమావేశాలకు పిలుస్తామని ప్రతీ మీటింగులో చెబుతారు. మనదంతా ఒకటే కుటుంబం అని చెబుతారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 16నెలలు అయ్యింది. ఎవరినీ పిలువడం లేదు. కనీసం గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. అలా కావద్దు, బయట, ముందుల తారీఖు చేసి భజనలు చేసే వారిని నమ్మొద్దు, మేము కూడా భజనలు చాలా చూశాము. అధికారం నుండి దిగిపోయాక కనీసం పలకరించరు కూడా. అందుకని అలా చేయకుండా, అందర్ని పిలిచి, మాట్లాడి, ఒక పాలసీ తయారు చేసి అందరికి ఉపయోగపడే విధంగా నిరుద్యోగుల సమస్యల మీద మాట్లాడే విధంగా, రైతుల సమస్యల గురించి మాట్లాడే విధంగా ఉండాలి. నిన్న చనిపోయిన రైతులకు ఎక్స్‌గ్రేషియా జూన్ నుండి ఇస్తామని అన్నారు, ఏ విమర్శ చేసినా దానిని పాజిటివ్ దృక్పథంతో తీసుకునే విధంగా ఈ ప్రభుత్వం ఉండాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : టీ విరామం కొరకు సభను 15 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

(Then the House adjourned at 11.27 A.M. for Tea Break.)

**12.00 మ.** (టీ విరామం తర్వాత సభ గం.12.03నిమిషాలకు పునఃప్రారంభమయినది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, రైతు విషయాలపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అజెండా ప్రకారము "ఋతుపవనాల వైఫల్యము మరియు రైతుల సంక్షేమము". ఇది మన ఒరిజినల్ ఎజెండా. కాని మన చర్చ అంతా రైతుల ఆత్మహత్యల విషయం మీదనే కొనసాగుతోంది. నేను దానిని చర్చించ వద్దని అనడం లేదు. కానీ, అసలు విషయానికి వస్తే ఈ వ్యవసాయం అనేది ఒక పరిశ్రమగా ఎదగలేదు. ఒక్క మన దేశంలోనే కాదు, యావత్ ప్రపంచంలో ఎక్కడచూసినా ఈరంగము క్షీణిస్తూ వచ్చింది తప్పా, ఎదుగుతూ రాలేదు. ఒకానొకప్పుడు ఫ్రాన్స్ దేశం అన్నింటికంటే వ్యవసాయ రంగంలో ముందడుగులో ఉండేది. ఇప్పుడు అది దాదాపు చివరి స్థానానికి వచ్చిందనేది ఈమధ్యనే పత్రికల్లో చదివాను. దానికి

కారణాలు అనేకము ఉన్నాయి. ఒకటి వాతావరణం సహకరించక పోవటం అనేది అన్నిటికంటే ముఖ్యమైన అంశం.

ఋతుపవనాలు తగ్గిపోవటం, పంటకు చాలా రకాల రోగాలు రావడం, వచ్చిన పంట దిగుబడికి సరైన రేటు రాకపోవటం. వీటన్నింటిని మనము విశ్లేషించకుండా, కేవలం ప్రభుత్వాలు ఏదో అండగా నిలిస్తే ఈ వ్యవసాయ రంగము పూర్తిగా బాగుపడుతుంది అనుకోవడం మాత్రం సమంజసం కాదు. అందుకని ప్రభుత్వం ఏమీ చేయకూడదని మాత్రం నేను అనడం లేదు. ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికల ప్రకారంగా రైతులకు అండగా నిలిచిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ఏర్పడ్డ టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అనేక విషయాలలో రైతులకు తోడ్పడే కార్యక్రమాలు చేపట్టింది. ఉదాహరణకు 4 నుంచి 6 సంవత్సరాలుగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా గత ప్రభుత్వాలు చేసిన దానిని తెలంగాణ ప్రభుత్వం రావటంతోనే ఇన్‌పుట్ సబ్సిడీలు రైతులకు ఇచ్చింది. దానితో పాటు ఈ power sector, management అయితే ఇతర రాష్ట్రాలనుంచి కొనుగోలు చేయడం జరిగింది. అయితేనేమి రైతులకు uninterrupted power ఇవ్వడం వల్ల సింగిల్ ఫేజ్ అయితే ఖచ్చితంగా 24 గం. కరెంట్ ఉంటుంది. అయితే దీనికి ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యల వలన సంతోషం వ్యక్తంచేసిన రైతాంగం చాలామంది ఉన్నారు. మరో విషయం ఏమిటంటే, చాలామంది సభ్యులు మాట్లాడుతూ... "విత్తనాల సరఫరా విషయంలో మన రాష్ట్రంలో చాలా అల్లర్లు జరిగాయని, విత్తనాలు సరైన సమయానికి సరఫరా కాకపోవటంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని" అన్నారు. ఈ రెండు సంవత్సరాలలో రైతులకు విత్తనాల సరఫరాను సరైన సమయానికి అందించడంలో ఈ ప్రభుత్వం సఫలీకృతం అయ్యింది. అదేవిధంగా, ఎరువులను కూడా ఈ ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఉన్న వాటిని వాడకం ఏమి ఎక్కువ జరగలేదు, ఫిగర్ చూసినట్లయితే వాడుక పెరిగింది గాని తగ్గింది గాని ఏమిలేదు. ఉన్నదాన్నే regulate చేసే పద్ధతిలో రైతులకు సరైన ఎరువులు అందించటం జరిగింది. ఇంకా కొత్త సబ్సిడీలను మనకు ఈ హార్టీకల్చర్ సెక్టారులో పాలీ హౌసెస్ అని, గ్రీన్‌హౌసెస్ అని వాటన్నింటికీ సబ్సిడీలు పెంచి, ఈ రైతాంగాన్ని ఆదుకోవడం జరిగింది. అలాగే మిషన్ కాకతీయ అనేది ఒక ప్రత్యేక మిషన్. చాలామంది విదేశాలలో కూడా ఈ మిషన్ కాకతీయ గురించి చర్చించుకుంటున్నారు. ఇది ఒక గొప్ప ప్రణాళిక, దీనిని తీసుకురావడంలో ప్రభుత్వం సఫలీకృతం అయ్యింది. ఇటువంటివి ఎన్నో ఇరిగేషన్ సెక్టారులో చేపట్టారు.

రాబోయే ఒకటిరెండు రోజుల్లో ముఖ్యమంత్రి గారు బహుమతి ఇవ్వబోతున్నారని పేపర్‌లో చదివాము. రూ.76,000 కోట్లతో ఇరిగేషన్ ప్రణాళిక రూపొందించారు. ఇటువంటి ప్రయత్నాలు చేసిన ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోయడం మంచిది కాదు. ఆత్మహత్యలు జరగడం లేదని నేను అనడం లేదు. ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి, వాటిని ఎదుర్కోవడానికి సలహాలు, తగిన సూచనలు చేస్తే చాలా బాగుండేది. కానీ కేవలం ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని నిందించడం ప్రక్కన పెట్టి, వాటిని ఏ రకంగా ఎదుర్కొందామా, రైతులకు ఏ విధంగా ధైర్యం నూరిపోద్దామా అనే అంశం మీద మనం ప్రణాళిక సిద్ధం చేస్తే బాగుంటుందని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈ వ్యవసాయ రంగానికి బడ్జెట్ తగ్గిపోయిందని విమర్శించారు. గతంలో కొన్ని సంవత్సరాలలో వ్యవసాయ రంగానికి 20 నుండి 25 శాతం వరకూ కేటాయించారని, ఈ రెండు సంవత్సరాలలో అది తగ్గిపోయిందని విమర్శ జరుగుతోంది. వ్యవసాయ రంగం చూస్తే తగ్గిపోయింది. కానీ అసలు ఈ వ్యవసాయ రంగానికి అనుబంధ శాఖలు ఎన్నో ఉన్నాయి. ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయి వ్యవసాయం క్రిందకే వస్తుంది. ఇటువంటివి వ్యవసాయానికి ఉపయోగపడే సెక్టార్లు చాలా ఉన్నాయి. వాటన్నింటినీ కలిపి చూస్తే గతంలో కంటే రెండింతలు పెరిగిపోయిన సంగతి తెలుస్తుంది. మిషన్ కాకతీయ పథకం, ఇరిగేషన్ కూడా పూర్తిగా వ్యవసాయానికే, విద్యుత్‌లో కొంత భాగం వ్యవసాయ రంగానికే ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి చూస్తే వ్యవసాయరంగానికి అనుకున్న దానికంటే చాలా ఎక్కువ కేటాయించినది వాస్తవమని గౌరవ సభ్యులు గుర్తించాలి.

వ్యవసాయ రంగం అనేది మన దేశానికి మాత్రమే పరిమితమైనది కాదు. ఇది ఇతర దేశాలలో కూడా ఈ రంగం క్షీణిస్తూ వస్తుంది. అన్నింటి కంటే అభివృద్ధి చెందిన దేశాలయిన ఫ్రాన్స్, యు.కె వంటి దేశాలలో కూడా రైతులు తాము పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదని కూరగాయలు తీసుకువచ్చి రోడ్లపై విసిరేసి ఆందోళనలు చేస్తున్నారు. ఇది వాస్తవం. ఇది ప్రపంచం అంతా ఉంది. దీనిని ఏ విధంగా మనం సరైన పద్ధతిలోకి తీసుకురావాలి అనేది ఒక ప్రణాళిక తయారు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన, మన పైన ఉన్నది. అమెరికా దేశంలో ఈ గిట్టుబాటు ధరను ఒక పద్ధతి ద్వారా కొంతవరకు మెరుగుపరచగలిగారు. అక్కడ పంట ఏదైతే ఎక్కువ సాగుబడిలోకి వస్తుందో దాన్ని తగ్గించి, ఇతర పంటలను

ప్రోత్సహించడానికి ఒక పథకాన్ని వారు సృష్టించారు. ఎవరైతే తాము పండించే పంట పండించకుండా ఉండి ఆ పొలాన్ని ఖాళీగా ఉంచడానికి కొంత సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఈ రకంగా చేయడం వలన వారు కొంతవరకు ఈ గిట్టుబాటు ధరను అదుపు చేయగలిగారు. ఈ విధంగా అన్ని దేశాలు చేయగలవా? లేదా అనేది ఆ దేశ ఆర్థిక పరిస్థితి పైన ఆధారపడి ఉంటుంది. వర్షాభావం ఎందుకు జరిగింది అనేది కనుక్కోవడం చాలా ముఖ్యమైన అంశం. దీనికి జాతీయ స్థాయిలో పెద్ద పరిశోధనలేగాక, పథకాల రూపకల్పన కూడా జరగాలి. దాని ప్రకారంగా మనం ఈ సమస్యను కొంత వరకు ఎదుర్కోగలుగుతాము అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను అధ్యక్షా.

మూడవ విషయం దీంట్లో రైతాంగం గురించి, ఈ సమస్య గురించి జాతీయ స్థాయిలో పదమూడు కమిటీలు, కమీషన్లు వేసారు. చాలా చక్కటి రిపోర్టులు కూడా వచ్చాయి కానీ, దుర దృష్టవశాత్తు వాటిని ఏ ప్రభుత్వం కూడా కనీసం attempt చేయని చాప్టర్స్ కూడా చాలా ఉన్నాయి. కొన్నిట్లో కొంతవరకు ప్రయత్నం చేసారు కానీ అన్నిటికంటే స్వామినాధన్ గారి కమిటీ చాలా ముఖ్యమైన కమిటీ. ఒకవేళ దానిని అమలు చేసినట్లయితే చాలా వరకు రైతాంగానికి ఒక కొత్త బలం వస్తుంది. కాబట్టి దురదృష్టవశాత్తు జరిగే ఈ రైతుల ఆత్మహత్యలను ఆపగలమని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను. రాష్ట్ర స్థాయిలో కూడా కొన్ని కమిటీలు వేసారు వాటిలోని సూచనలు నిజంగా ఉన్నట్లయితే వాటిని కూడా అభివృద్ధి చేయగలరని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నాకిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్(నామినేటెడ్)ః అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మొదటగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాతే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయని, ప్రతిపక్షాలు వాదించడం జరిగింది. కానీ, గత ఇరవై సంవత్సరాల నుండి ఈ రైతుల ఆత్మహత్యలు పరంపరంగా కొనసాగుతున్నాయి. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో వర్షం పడితేనే పంటలు వేసే పరిస్థితి ఉన్నది. బోరు నీళ్లు, వర్షపు నీళ్లపై ఆధారపడి ఇక్కడి ప్రజలు పంటలు పండించవలసిన పరిస్థితి వస్తుంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో నా చిన్న తనంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టడం జరిగింది. మా తాత నన్ను ఎత్తుకుని చుక్ చుక్ బండి వస్తుంది, పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ వస్తుండు మన సమస్యలు అన్నీ తీరిపోతాయి, మనకు మంచి నీరు వస్తాయి అని పాటలు పాడేవారు. అప్పుడు విమానాలు లేవు. పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశ ప్రధానిగా ఉన్నపుడు ఆ రైలు గురించి లక్షలాది ప్రజలు చూసారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు వచ్చింది.

ఈ ప్రాజెక్టు కట్టడం వలన దేవరకొండలోని గిరిజన రైతులు తమ భూములు కోల్పోయారు. కానీ, ఈ ప్రాజెక్టు ద్వారా కుడి కాలువని గుంటూరుకి, ఎడమ కాలువని తెలంగాణ ప్రాంతానికి ఇవ్వడం జరిగింది. కానీ అక్కడ భూములు కోల్పోయిన రైతులు మాత్రం గుంటూరులో ప్రత్తి ఏరడానికి లేదా మిర్చి కోయడానికి వెళ్తున్నారు. గతంలో యు.పి.ఎ. ప్రభుత్వం ఉన్నపుడు పది సంవత్సరాలు మహారాష్ట్ర లో విధర్భలో ఈ దేశంలో అందరికంటే ఎక్కువ రైతులు అక్కడ ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. కానీ ఇవ్వాళనా మిత్రుడు యాదవ రెడ్డి అన్నట్టు ఎన్నో కమిటీలు వేయడం జరిగింది వాటి రిపోర్టులు వచ్చాయి కానీ రిజల్టు మాత్రం సున్నాగానే మిగిలింది. ఈ రోజు రైతుల గురించి మాట్లాడే ప్రభుత్వం, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.6.00లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. పనిచేసే ప్రభుత్వం, పనిచేసే మంత్రులు ఉన్నారు. దేశంలో అన్నిచోట్లకంటే ఎక్కువ ఆత్మహత్యలు మన దగ్గరే జరుగుతున్నాయి. ఈరోజు అనేక రాష్ట్రాలలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి.

రైతు ఆత్మహత్యలు చాలా దురదృష్టకరమైన అంశము. ఆ రోజుల్లో లాల్‌బహదూర్ శాస్త్రిగారు జై జవాన్ – జై కిసాన్ అన్నారు. కానీ ఈ రోజు చూస్తే నై జవాన్ – నో కిసాన్ అన్నట్లు ఉంది. దాని గురించి ఈ రోజు ప్రాజెక్టులు కట్టే ప్రాంతాలలో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం కాకుండా, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు ఆ ప్రాజెక్టుల క్రింద కొంత భూమిని ఇస్తే వారు వ్యవసాయం చేసుకుంటారు. ప్రాజెక్టుల క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు భూములు లేవు. ప్రాజెక్టులు అంటే అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలి. ఆ రోజుల్లో అనేక ప్రాజెక్టులు నిర్మించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఉంది. ఆ నీరు నిజామాబాదుకు వెళుతుంది. అక్కడకు వలస వెళ్ళి ఆ వర్ని మండలంలో నీటిని వాడుకుంటున్న వారివద్ద కూలీలుగా మారి పని చేస్తున్నారు. ఆ విధంగా రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఈ రోజే కాదు, గత 20 సంవత్సరాల నుండి మన ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అంతేకాకుండా వర్షాలు పుష్కలంగా లేనందువల్ల కూడా రైతులకు గిట్టుబాటు ధర లేదు.

**12.20 ప.** ఈ రోజు ప్రాజెక్టులు కట్టే ప్రాంతాలలో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం కాకుండా, ఎస్సీ, ఎస్టీ,

బీసీ రైతులకు ఆ ప్రాజెక్టుల క్రింద కొంత భూమిని ఇస్తే వారు వ్యవసాయం చేసుకుంటారు. ప్రాజెక్టుల క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు భూములు లేవు. ప్రాజెక్టులు అంటే అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలి. ఆరోజుల్లో అనేక ప్రాజెక్టులు నిర్మించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఉంది. అది నిజామాబాదుకు వెళుతుంది. అక్కడకు వలస వచ్చి ఆ వర్ని మండలంలో ఎవరైతే నీటిని వాడుకుంటున్న వారివద్ద కూలీలుగా మారుతున్నారు. రైతుల ఆత్మహత్యలు ఈ విధంగా జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు ఈ రోజే కాదు గత 20 సంవత్సరాల నుండి జరుగుతున్నాయి. గతంలో వర్షాలు పుష్కలంగా ఉంటే రైతులకు గిట్టుబాటు ధర లేదు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు ఇక్కడ అధికారంలో ఉన్నప్పుడు, వర్షాలు బ్రహ్మాండంగా కురిసినా కూడా, విత్తనాల సరఫరా సరిగా చేయనందున, రైతు రాత్రి 2గంటలకు లేచి, విత్తనాల షాపుల వద్ద క్యూలో సీనియారిటి కొరకు చెప్పులు పెట్టుకునే పరిస్థితి ఉంది. కానీ దుకాణం తెరవగానే పోలీసులు వారి పైన లాఠీఛార్జి జరిపించి, కేసులు పెట్టిన ఘనత అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలకు ఉంది. అప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వమని మా శాసనసభ్యులు ముఖ్యమంత్రి ఛాంబర్ దగ్గర ధర్నా చేస్తే, తొక్కుకుంటూ వెళ్లిపోయిన ముఖ్యమంత్రులను మనం చూశాము.

రైతులకు వ్యతిరేకంగా పనిచేసే ఏ ప్రభుత్వాలు మిగలవు. అన్నం పెట్టే వారు రైతులు, వాళ్లు పండిస్తే సన్నబియ్యం తినేటోళ్లం మనం. రైతుల గురించి ప్రతిపక్షంగా, అధికార పక్షంగా కాకుండా మనం సలహాలు, సూచనలు ఇచ్చి రైతులను ఏవిధంగా ఆదుకోవాలనేది మిత్రుడు రంగారెడ్డి చెప్పడం జరిగింది. ఇవాళ 5 లక్షల రూపాయలు రైతు చనిపోక ముందే, బ్యాంకుల ద్వారా మరియు రుణాలు ఏదైతే ఎస్.ఎఫ్.సి. లో గాని, ఎస్సీ కార్పొరేషన్ గాని,బీసీ కార్పొరేషన్ గాని, ఎస్టీ కార్పొరేషన్‌లో గానీ అటువంటి రుణాలు ఇస్తే, రైతుల ఆత్మహత్యలు ఆగే అవకాశాలు ఉన్నాయి. గతంలో రైతుల గురించి మాట్లాడుతూ, వ్యవసాయమే దండగ అన్న కొంతమంది ఇవాళ అసెంబ్లీకి రైతు సమస్యల గురించి మాట్లాడడానికి బండ్ల మీద ఊరేగింపుతో వచ్చారు. వాళ్లని చూసి ఏడవాల్నా, నవ్వాల్నా అర్థం కాదు. ఆ రోజులలో రైతులు కరెంటు ఇవ్వమంటే వారిని పిట్టలను కాల్చినట్లు కాల్చి, రౌడీలుగా చిత్రీకరించిన ఘనత ఇంకో ప్రభుత్వానిదని, ఈ దుస్థితిని మీ ద్వారా ప్రభుత్వం ముందుకు తీసుకువస్తున్నాను. ఇవాళ రైతుల సమస్యకు కారణం తెలంగాణా ప్రాంతంలో ప్రాజెక్టులు తక్కువ. ఒక కొసకి కృష్ణా నది, ఇంకో కొనకి గోదావరి వెళ్తుంది. కానీ ఇవాళ మిషన్ కాకతీయ రావడంతో చెరువులు, భూగర్భ జలాలు పెరిగి, బోర్లమీద ఆధారపడిన వ్యవసాయం ఏవిధంగా ఉంటుందో, ఆవిధంగా చెరువుల మరమ్మత్తు చేసిన ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నాను. అదేవిధంగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కౌలురైతులు భూమికి డబ్బులు కట్టి, ఆ రైతుల దగ్గర తీసుకుంటే ఏవిధంగా జరుగుతుందనేది మనందరికీ తెలుసు. ఇవాళ కొన్ని నియోజకవర్గాలలో అయితే రైతులకు మార్కెట్ యార్డులు లేవు. గత 60 ఏ సంవత్సరాలలో పాలకులు పనిచేశారు కానీ రైతులను పట్టించుకునే పరిస్థితులు లేవని చరిత్రలు చెబుతున్నాయి.

అదే విధంగా ఎక్కడైతే ప్రాజెక్టు కడుతున్నామో అక్కడ భూములను కోల్పోతున్న వారికి డబ్బులు ముఖ్యం కాదు. డబ్బులు ఇస్తారు, కానీ అవి ఏ అవసరాలకో ఖర్చు అయిపోతాయి. అందుకు బదులుగా వారికి ఆ ప్రాజెక్టుల కింద భూమి ఇస్తే, ఆ భూమి ఎప్పటికీ అలానే ఉంటుంది. వాళ్లు ఆర్థికంగా బాగుపడతారు. ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటితో పొలాలు సస్యశ్యామలంగా ఉంటాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతులకు ప్రాజెక్టుల దగ్గర భూములు దొరకవు. ప్రాజెక్టు వచ్చిన తరువాత చూద్దామంటే ప్రాజెక్టు వచ్చినంత మాత్రాన కాదు. ప్రాజెక్టు కింద వచ్చిన భూములు ఎవరివని ప్రభుత్వం ఆలోచించాలి. మూడు ఎకరాలు దళితులకు భూమిని ఇస్తున్నాము. అదేవిధంగా గిరిజనులకు మనం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టాము. కానీ ఎక్కడైతే ప్రాజెక్టులు కడతారో, అక్కడ భూమిని కొనుగోలు చేసి ఈ వర్గాలకు ఇవ్వాలి. రైతుల ఆత్మ హత్యలు ఆపడానికి ప్రతిపక్షం వారు సూచనలు ఇస్తే వాటిని అధికారపక్షం వారు కలిసికట్టుగా అమలు చేయడానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

శ్రీ యమ్. శ్రీనివాసరెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, నాకు ఈ రోజు సభలో ఋతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమంకు సంబంధించిన లఘు చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు. జాతీయ నేర గణాంకాల నమోదు సంస్థ ఇచ్చిన నివేదికల ప్రకారం 2004 నుండి 2012 వరకు 1,46,373 ఆత్మహత్యలు జరిగాయి. ఇది ఎందుకు చెప్పానంటే ఈ ఆత్మహత్యలు ఒక ప్రాంతానికి, ఒక రాష్ట్రానికి, ఒక దేశానికి పరిమితం కాదు. కానీ రైతు సమస్యలు రైతుల ఆత్మహత్యలు ఒక్క తెలంగాణలోనే జరుగుతున్నట్లు, దీనికి తె.రా.స ప్రభుత్వమే బాధ్యత అన్నట్లుగా కొన్ని పార్టీలు, పత్రికలు ప్రచారం చేస్తున్నాయి. రైతుల

ఆత్మహత్యలు అనేవి ప్రపంచ సమస్య కాబట్టి దీన్ని ఒక ప్రాంతానికే పరిమితం చేసి చూడవలసిన అవసరం లేదు. దేశంలో చాలా విప్లవాలు వచ్చాయి. అందులో హరిత విప్లవం ఒకటి. దీని వల్ల దేశానికి ఆహార భద్రత లభించింది. కానీ ఆహారాన్ని ఉత్పత్తి చేసే రైతులకు ఆధార భద్రత లభించలేదు. పోనీ అది కాకుండా పండిన పంటకు సరైన మద్దతు ధర లభిస్తుందనే భరోసా కూడా దొరకడం లేదు. ఒకవేళ పంటలు దెబ్బతింటే సరైన బీమా వస్తుందనే ధీమా లేదు. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో రైతులు దిక్కుతోచక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విషయంలో వివిధ కమిటీలు ఇచ్చిన రిపోర్టులను క్షుణ్ణంగా చదివి అసలు వాళ్ల రికమెండేషన్స్ ఏమిటి, వాటిని ఎంతవరకు అమలు చేస్తున్నాము, ఎంతవరకు ఆచరణ సాధ్యమనేది చూసి చేస్తే బాగుంటుందనేది నా కోరిక.

రెండవ విషయం ఏమిటంటే, ఇంతకు ముందు శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ గారు చెప్పినట్లు కేంద్రప్రభుత్వం స్వామినాథన్, జయతి ఘోష్ఆధ్వర్యంలో రెండు కమిటీలను నియమించింది, రాష్ట్రప్రభుత్వం ఒకనాలుగు కమిటీలను వేసిందని చెప్పడం జరిగింది. కాని వాస్తవంగా ఈ కమిటీ రిపోర్టులలో ఏమి ఉన్నది. అసలు వాటిని ఎంతవరకు అమలు చేస్తున్నారు.అమలు చేయడానికి సాధ్యమైన వాటిని ఎంతవరకు అమలు చేశారు, అమలు చేయడానికి సాధ్యమైనవేనా అని ఎక్కడా కూడా చర్చించినట్లుగా గానీ, అమలు చేసినట్లుగా గానీ కనిపించినట్లు లేదు. ఇప్పటికి కూడా ఈ కమిటీ రిపోర్టులను క్షుణ్ణంగా చదివి, సాధ్యమైనంత వరకు ఆత్మహత్యలను నిరోధించడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందనేది మీ ముందు పెడుతున్నాను. ఇంకో విషయమేమంటే, ఇంతకుముందు వాణిజ్య పంటలు వేస్తేనే ఆత్మహత్యలు జరుగుతాయని ఉండేది. కానీ, ఇప్పుడు ప్రత్యేకించి ఒక పది, పదిహేను సంవత్సరాల నుండి, ఏ పంటలు వేసినా కూడా నష్టం వస్తే రైతులకు ఆత్మహత్యే శరణ్యం అనే ధోరణిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి వరి, మిరప, చెరుకు వేసిన రైతులందరూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పంటతో సంబంధం లేకుండా మనం సాధ్యమైనంతవరకు రైతులకు హామీ ఇచ్చి, కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దాదాపు 60 సంవత్సరాల నుండి మన ప్రభుత్వాల పాలన ఫలితమేమిటంటే, ప్రత్యేకించి తెలంగాణాలో రైతు ఆత్మహత్యలను నిరోధించడానికి తీసుకున్న ఒక చర్యగానీ, ఒక ప్రాజెక్టు గానీ ఎక్కడా కనపడడం లేదు. కాబట్టి నేను అనేదేమంటే ఈ ఆత్మహత్యలకు ఈ 60 ఏళ్లు పరిపాలించిన వారే బాధ్యులు. ఇప్పటికైనా ఈ పార్టీలు తెలంగాణా ప్రభుత్వంలో జోక్యం కలిగించుకోకుండా, పరోక్షంగా రైతులను ఆత్మహత్యలకు పురికొల్పకుండా చూడలనేదే నా కోరిక.

తెలుగుదేశం ప్రభుత్వం 9 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించింది. అప్పుడు మహబూబ్‌నగర్‌ను దత్తత తీసుకుని, మహబూబ్‌నగర్‌ను ఏ దిశకు తీసుకువచ్చిందో అందరికీ తెలుసు. మహబూబ్‌నగర్‌లో కొన్ని హామీలు ఇచ్చి, ఓట్లు దండుకోవడం తరువాత, అక్కడ నుండి నీళ్లు తరలించుకుపోవడం లాంటివి చేయడమే గాక, మహబూబ్‌నగర్‌ను ఇంకా కొన్ని సంవత్సరాలు కోలుకోకుండా దెబ్బ తీయడం జరిగింది. మహబూబ్ నగర్‌లో ఏవిధమైన ప్రాజెక్టు కట్టకుండా అక్కడ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయకుండా చేసి, లేబర్‌గా తయారు చేయడం జరిగింది. ఎక్కడ ఏ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టినా పాలమూరు లేబరే ప్రఖ్యాతి గాంచారు. నేనదేమంటే ఇప్పటి వరకు చేసిన ప్రభుత్వాల తప్పుడు విధానాలను ఏవిధంగా సరిదిద్దాలనేదే ముఖ్యం. కాబట్టి ఇప్పుడు చేయాల్సిన రెండు మూడు విషయాలు ఉన్నాయి. తెరాస ప్రభుత్వం వచ్చిన తరువాత తక్షణ ఉపశమన చర్యలు, శాశ్వత పరిష్కార మార్గాలేమిటనేది బాగా ఆలోచించాలి. మీకు తెలిసినంతవరకు ఈ తక్షణ ఉపశమన చర్యలు మూడు నాలుగు ఉన్నాయి. అందులో ఒకటి ఇన్‌పుట్ సబ్సిడి. ఇది ఇంతకుముందు ఉన్న ప్రభుత్వాలు పెండింగ్‌లో పెట్టినప్పటికీ, రూ.400 కోట్లను ఇన్‌పుట్ సబ్సిడీ కింద రిలీజ్ చేసి, రైతులను ఆదుకోవడం జరిగింది. తరువాత పంటల రుణమాఫీ చేసే ఉద్దేశంలో ఈ రాష్ట్రానికి రూ.17వేల కోట్లు భారమైనా కూడా రూ. 8వేల కోట్లను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకునే ప్రయత్నం చేసింది. మూడోది ఆర్మూర్‌లో ఎర్రజొన్న రైతులకు రూ.11.05కోట్ల బకాయిలను చెల్లించడం జరిగింది. వ్యవసాయాన్ని మెకనైజ్ చేసే ఉద్దేశంలో ప్రత్యేకించి డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లింగ్, పంప్స్, గ్రిడ్ హౌస్ ఇవన్నీ పెట్టి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రూ.900కోట్లను రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పుడు మనకు శాశ్వత పరిష్కారాలు కావాలి. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దనే ప్రచారం చేయాలి. ఈ ప్రచారం రైతులకు అందడం లేదనేది నా గట్టి నమ్మకం. ప్రత్యేకించి ఈ ఆత్మహత్యలు చేసుకోవద్దనేది ఒక ఉద్యమ రూపంగా ప్రజలలోకి తీసుకువెళ్తే తప్ప ఆత్మహత్యలు ఆగకపోవచ్చనేది నా అనుమానం. దీనిని పత్రికలు గానీ, పార్టీలు గానీ రైతులకు ధైర్యం చెప్పి ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఆత్మహత్యలకు ప్రోత్సాహం చేయవద్దని మనవి చేస్తున్నాను.

రెండవది రుణమాఫీ అనుకున్న విధంగా సాగడం లేదు. రుణాలు జాతీయ బ్యాంకులనుంచి వస్తున్నాయా? సహకార బ్యాంకుల నుంచి వస్తుందా?, వడ్డీ వ్యాపారుల నుంచి వస్తుందా? అనేది ముఖ్యమైన విషయం. నాకు తెలిసినంతవరకు బ్యాంకుల నుంచి వచ్చేది అంత సీరియస్ అనుకోవడం లేదు, ఎందుకంటే anything can way, but not agriculture. పంటకి రోగం వచ్చిందంటే తెల్లారి మందు కొట్టాలి. ఈ బ్యాంకులకు వెళ్తే అంత సులభంగా రుణం మంజూరు కాదు కాబట్టి, ఏ వడ్డీ వ్యాపారస్తుని దగ్గరకో వెళ్తారు. నాలుగైదు శాతం వడ్డీతో రుణం తీసుకువసారు. వడ్డీకి వడ్డీ పెరిగి బాగా భారమైతుందనేది నా ఉద్దేశం. ఇంకోటి ఈ జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు రైతులకు లోన్‌ను సులభంగా ఇచ్చే ప్రయత్నం చేయాలి.

మూడవది జయతి ఘోష్ నివేదికల ప్రకారం mixed forming, agriculture with fisheries or any other still, ప్రోగ్రామ్స్ ఇచ్చి సపోర్టింగ్ సిస్టమ్ డెవలప్ చేస్తే తప్ప, కేవలం వ్యవసాయం మీద ఆధారపడిన రైతులే ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి second source of income వారికి కల్పించాలి. కేంద్రప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ని ప్రవేశపెట్టింది. అటువంటి ప్రోగ్రామ్స్‌ని వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన పిల్లలకు నేర్పించినట్లయితే బహుశా రైతులు ఇంత కఠిన నిర్ణయాలు తీసుకోకపోవచ్చును. స్వామినాథన్ రికమెండేషన్ ప్రకారం fixation of price, దానిలో ముఖ్యమైనది minimum supporting price + 50% of the cost of production కలిపి ఇవ్వాలి. అది బహుశా ప్రజల మీద భారం అనుకుంటే ప్రభుత్వం వారే ఆ రేటు ప్రకారం కొనుగోలు చేయండి, రైతులకు నష్టం రాదు. ఋణమాఫీ, సబ్సిడీలు ఇచ్చేబదులు అటువంటి విషయాలలో సపోర్ట్ చేస్తే బాగుంటుంది అనేది మరో అంశం.

మరొకటి ఇన్సూరెన్స్. గతంలో ప్రభుత్వాలు రైతులకు ఇన్సూరెన్స్ ఇచ్చేందుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ప్రయత్నాలు చేశాయి, అవన్నీ సఫలీకృతం కాలేదు. ఈ మధ్యనే తెలంగాణా రాష్ట్రప్రభుత్వము రైతులకు ఇన్సూరెన్స్ కల్పించాలని అసెంబ్లీలో బిల్‌పాస్ చేసి ప్రతిపాదన పంపించడం జరిగింది. బహుశా అది పంటల వారీగా తీసుకుంటే బాగుంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడబోయే ముందు ఉన్న ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, తెలంగాణాలో కరెంట్ ఉండదు, చీకటిలో ఉండాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు, కానీ ఆయనే చీకట్లోకి వెళ్లిపోయినట్లు ఉన్నారు. సంతోషకరమైన అంశం ఏమంటే తెలంగాణా వచ్చిన ఒక సంవత్సరం కల్లా అన్ని రంగాల వారికి నిరంతరాయంగా కరెంట్ ఇస్తున్నారు. ముందు ఆలోచనతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు తెలంగాణా ప్రభుత్వం రూ. 93వేల కోట్ల రూపాయలతో కొత్త థర్మల్ ప్రాజెక్టులు నిర్మించాలని నిర్ణయించారు. చాలా సంతోషం.

**12.40 మ.** అప్పుల విషయానికి వస్తే – బ్యాంకుల నుంచి ఎంత సులభంగా తీసుకరాగలమన్నది ముఖ్యం. ఆరు లక్షలలో ఒక లక్ష వడ్డీ మాఫీకి పోగా, మిగతా ఐదు లక్షలు కుటుంబ బాధ్యతల కోసం ఇవ్వడం చాలా సంతోషం. అదే ఇంట్లో పెళ్లి కాని అమ్మాయి ఉంటే, ఆ అమ్మాయికి కళ్యాణ లక్ష్మీ పథకం వర్తింప చేయాలని నిర్ణయించడం కూడా చాలా సంతోషకరం. మూడవది అతి ముఖ్యమైనది. ఇంతకుముందు చెప్పినట్లు రైతు పండించిన పంటలకు సరైన మద్దతుధర ఉన్నప్పుడు ఆత్మహత్యలు చేసుకోవాలన్న ఆలోచన రాదు. అయితే పండించగానే సాధారణంగా లీన్ సీజన్ అంటారు. మార్కెట్‌కు పోగానే పది రూపయలు ఉన్నదానిని ఐదు రూపాయలకే కొంటారు, అది గిట్టుబాటు కాదు. ఈ ధాన్యాన్ని ఎక్కడైనా గోదాములలో పెట్టుకొని ధర వచ్చినప్పుడు అమ్ముకునే పరిస్థితి కల్పించే ఉద్దేశంతో ఈ తెలంగాణ ప్రభుత్వం గోదాములు నిర్మించడానికి రూ.1014 కోట్లు మంజూరు చేసినందుకు చాలా సంతోషం. సరే ఇంతకుముందు చాలామంది చెప్పినట్లు నీటిపారుదల ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. మిషన్ కాకతీయ గురించి ఈ దేశంలోనే కాదు వేరే దేశం నుంచి ప్రొఫెసర్లు, పిహెచ్‌డి స్కాలర్స్ వచ్చి దీనివల్ల వచ్చే లాభాలేంటి అనే అంశంమీద స్టడీ చేశారు. దీనివల్ల లాభాలు కలిగేది రైతులు, ప్రజలకే కాదు పర్యావరణానికి కూడా చాలా పనికి వస్తుంది కాబట్టి చాలా మంచి కార్యక్రమమని వాళ్ళు చెప్పడం జరిగింది.

కమర్షియల్ క్రాప్స్ వచ్చిన దగ్గరి నుంచి విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగాయి. సరే ధర పెరిగినా మన రైతులు పోయి కొనుక్కునచ్చి వేయడం జరుగుతోంది. కానీ ధర ఎప్పుడైతే పెరిగిందో నకిలీ వ్యాపారులు బాగా పెరిగారు. నకిలీ విత్తనం, నకిలీ ఎరువు ఏదైనా కూడా దాని వల్ల పూర్తిగా పంట నాశనం అవడం, అది ఆత్మహత్యకు దారి తీయడం జరుగుతుంది. కాబట్టి ఈవిధంగా జరిగిన వాటిని ఆత్మహత్యలుగా ట్రీట్ చేయకుండా హత్యలుగా ట్రీట్‌చేసి నకిలీ వ్యాపారస్తులను కఠినంగా శిక్షించకుంటే మాత్రం రైతులకు ఏమీ చేయలేమన్నది నాభావన. మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్‌గౌడ్(శాసనసభ నియోజకవర్గం): ఈరోజు ప్రత్యేకంగా ఋతుపవనాల వైఫల్యం మరియు రైతు సంక్షేమం కొరకు తీసుకుంటున్నటువంటి చర్యలమీద చర్చకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. దురదృష్టవశాత్తూ మన నూతన తెలంగాణ రాష్ట్రంలో గత ఖరీఫ్‌లో కానీ, ఈ ఖరీఫ్‌లో కానీ తీవ్రమైనటువంటి వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మన రాష్ట్రంలో హైదరాబాద్ కాకుండా తొమ్మిది జిల్లాలు చూసినట్లయితే, కేవలం మూడు జిల్లాలలో మాత్రమే సమృద్ధిగా సాధారణ వర్షపాతం పడి తలిమా ఆరు జిల్లాలలో వర్షపాతంలో తీవ్రమైన లోటున్నటువంటి సందర్భంలో ఈరోజు మనము ఈ కార్యక్రమం మీద చర్చించక తప్పదు.

ముఖ్యంగా గత ఉమ్మడి రాష్ట్రంలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి పది జిల్లాలు విస్మరించబడిన జిల్లాలుగా మిగిలిపోయాయి. మనకున్నటువంటి బడ్జెట్ అంతా కూడా గత పాలకులు మొత్తం ఆంధ్ర ప్రాంతానికి తరలించుకుపోయి, మన ప్రాంతంలో ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించకుండా నీటిపారుదల రంగం కానీ, అదే విధంగా వ్యవసాయంలో అభివృద్ధికానీ ఏమాత్రం పట్టించుకోలేదు కాబట్టే ఈరోజు రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నటువంటి పరిస్థితిని సాక్షాత్తు మనం చూస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాబట్టే గతంలో కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్రప్రభుత్వాలు కానీ కొంతమేరకు ఋణాలు మాఫీ చేసినా, మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌గారు ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా మొట్టమొదటిగా రైతు సంక్షేమం, అట్టడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకుని అసలు గత ప్రభుత్వాల్లో నిర్లక్ష్యం కాబడ్డటువంటిరైతాంగానికి లక్షరూపాయల లోపు ఋణాలున్న వారికి సంబంధించి మొత్తం రూ.17500 కోట్లు ఋణాలు మాఫీ చేసి, ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా ముందు రూ.8500 కోట్లు విడుదల చేసినటువంటి సందర్భం కూడా మనం చూశాము. నిన్ననే వ్యవసాయశాఖ మంత్రిగారు, తుమ్మల నాగేశ్వరరావుగారు ప్రతిపాదించినదాంట్లో ఇంకా తలిమ్మా యాభైశాతం కూడా మేము వెంటనే విడుదల చేస్తున్నాం, రైతాంగానికి రిలీఫ్ ఇస్తున్నామని ప్రకటించినందున రైతాంగానికి ఊరట కలగబోతోందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

గతంలో చూశాం. గతంలో వడగండ్లవాన కానీ, అదేవిధంగా తుఫాన్లు కాని వస్తే, వర్షాభావ పరిస్థితులవల్ల పంటలు ఎండిపోతే మూడు నాలుగు సంవత్సరాలవరకు ఒక్కరూపాయి కూడా ఇచ్చినటువంటి దాఖలాలు కనబడలేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకూ సుమారు రూ.500 కోట్ల రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీకి మంజూరు చేసిన ఘనత కూడా ఈరోజు టి.ఆర్.ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా మా నిజామాబాద్ జిల్లాలో గతంలో ఎర్రజొన్నలు పండించినటువంటి రైతాంగం మాకు ఎర్రజొన్నల బకాయి ఇవ్వండని రోడ్లమీదకు వస్తే గత ప్రభుత్వ హయాములో పోలీసు కాల్పులు జరిపారు. రూ.11కోట్ల రూపాయలకు జీ.ఓ ఇచ్చి రైతాంగానికి పేమెంట్ కూడా ఇయ్యనటువంటి సందర్భంలో మన ముఖ్యమంత్రిగారు వచ్చిన తొలి రోజుల్లోనే రూ.11కోట్ల రూపాయలు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ గ్రామీణ ప్రాంతాలలో ఎవరైతే రైతాంగం ఎదురుచూస్తున్నారో వారికి బకాయిల్ని ఇచ్చినటువంటి ఘనత కూడా టి.ఆర్.ఎస్ ప్రభుత్వానిదేనని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

కాకతీయులు, శాతవాహనులు, నిజాం ప్రభువుల కాలాలలో నిర్మించిన చెరువులు తెలంగాణలో ఉన్నాయి. గత పాలకులు చెరువుకో రెండు, మూడు లక్షల రూపాయలు ఇచ్చి మరమ్మత్తులు చేసి తూముల మీద, కట్టమీద మట్టిపోసి చేతులు దులుపుకున్న పరిస్థితి. కానీ ఈరోజు చూస్తే ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీ మేరకు కాకతీయుల పాలనలో నిర్మించినటువంటి చెరువులను పునరుద్ధరించే కార్యక్రమానికి భాగీరథ ప్రయత్నంగా, రైతులకు మంచి భరోసా ఇచ్చే కార్యక్రమాన్ని ఈరోజు మన తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారు చేపట్టి సలభై ఆరువేల చెరువులుంటే అందులో తొమ్మిదివేల చెరువులకు మొదటిదశలో మరమ్మత్తులు కానీ, పునరుద్ధరణ కార్యక్రమాల కానీ చేసి భరోసానిచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు చేపట్టినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

నిన్న ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, వ్యవసాయానికి చాలా తక్కువ నిధులు కేటాయిస్తున్నారని చెప్పడం జరిగింది. కానీ, నీటిపారుదల రంగం కానీ, కాకతీయ మిషన్ కార్యక్రమంకానీ, వ్యవసాయ అనుబంధ రంగంలో ఉన్నటువంటి పాడిపరిశ్రమ కానీ, కోళ్ళ పరిశ్రమకానీ, పండ్లతోటలకు కానీ, సూక్ష్మ సేద్యంకానీ, ఇటువంటి అన్ని సేద్యాలకు సంబంధించి అదనంగా రూ.8432 కోట్లు కేటాయించి వారికి భరోసానిచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం చేసిందనే విషయంలో అనుమాన పడవద్దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంతకుముందు యాదవరెడ్డిగారు చెప్పారు,

ఫ్రాన్స్‌లాంటి దేశాలలో వ్యవసాయంమీద ఇప్పటికీ కొంత నష్టపోతున్నారనే విషయాన్ని చెప్పారు. అదృష్టవశాత్తూ 1984లో జిల్లా కేంద్ర సహకారబ్యాంకు ఉపాధ్యక్షుడిగా ఉన్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి అవకాశంతో తొమ్మిది దేశాలలో వ్యవసాయానికి సంబంధించిన స్టడీ టూర్‌కు పోయాను. అక్కడ కేవలం ఐదు శాతంమంది మాత్రమే రైతులున్నారు.

ఒక్కొక్క రైతుకు 500 నుంచి 2000 ఎకరాల వ్యవసాయముంటుంది. యంత్ర పరికరాలు, ఆధునిక పనిముట్లతో అక్కడ వ్యవసాయం చేస్తున్నారు. మన దేశంలో, మన రాష్ట్రంలో, మన రైతాంగానికి ఈ విధమైనటువంటి అధునాతనమైనటువంటి పంట విధానం ఎప్పుడు వస్తుందోనని ఆరోజు మేము అనుకున్నాము. కానీ మనకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత మన ముఖ్యమంత్రిగారు వ్యవసాయ విధానంలో యాంత్రీకరణ కానీ, పనిముట్ల విషయంలో కానీ అనేక సమూలమైనటువంటి మార్పులు తీసుకురావడం జరిగింది. గతంలో గ్రామాలలోని రైతులకు back end subsidy ఇచ్చేవారు. అంటే అయిదు సంవత్సరాల తరువాత ఖాతాలో వేసి మీరు లోన్లు కట్టండి, లోన్లు కట్టిన అయిదు సంవత్సరాల తరువాత ఋణాలమీద ఏదైతే సబ్సిడీ ఇస్తున్నామో దానిని మేము ఇస్తామని చెప్పేవాళ్ళు. కానీ మన తొలి ప్రభుత్వంలో కె.సి.ఆర్‌గారు యంత్రాలకు కానీ, ఆధునిక పనిముట్లకు కానీ ఋణాలను ఇచ్చేటప్పుడే సబ్సిడీని విడుదల చేసే విధానాన్ని తీసుకువచ్చిన విషయాన్ని ఇక్కడ ఈ సందర్భంగా గమనించాలని కూడా తెలియజేస్తున్నాను.

ఇంతకుముందు సోదరులు చెప్పినట్లు రైతులకు గిట్టుబాటు ధర, మద్దతుధర రావాలంటే అమ్ముకోవడానికి మార్కెట్‌లో రేటు ఉండాలంటే గిడ్డంగులు ఉండాలి. గిడ్డంగులుంటేనే తాము పండించిన పంటలు నిల్వ చేసుకుని, ఎప్పుడైతే మార్కెట్‌లో రేటు ఉంటుందో అప్పుడు అమ్ముకోవడానికి అవకాశముంటుంది. ఆ విధంగా రాష్ట్రప్రభుత్వం కూడా ఈరోజు ఒక బృహత్ ప్రణాళికతో మండల హెడ్‌క్వార్టర్‌లో దాదాపు రెండు కోట్లు, మూడు కోట్ల రూపాయలతో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తోన్నటువంటి సందర్భంలో ఇది రైతుకు భరోసా ఇచ్చే కార్యక్రమం కాదా అధ్యక్షా. రైతు తన సరుకును గిడ్డంగులలో పెట్టుకోవడానికి భరోసా ఇస్తోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మా జిల్లాలో పసుపు పండించే రైతాంగం ఉన్నారు. అదేవిధంగా విత్తనాలు పండించే రైతాంగం ఉన్నారు. మొత్తం ప్రపంచ దేశాలు అనుకునే అంకాపూర్ లాంటి గ్రామాలు కూడా నిజామాబాద్ జిల్లాలో ఉన్నాయి. మహారాష్ట్ర, ఢిల్లీ ప్రాంతాలకు విత్తనాలను సరఫరా చేయడానికికూడా ఏజెంట్లు ఇక్కడికి వచ్చి మన రైతాంగం నుంచే కొనుగోలు చేసే కార్యక్రమం ఉంది. అటువంటి రైతాంగానికి కూడా మద్దతు తెలపాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రిగారు అంకాపూర్ గ్రామాన్ని కూడా సందర్శించి పెద్ద మొత్తములో అంకాపూర్ గ్రామానికి రూ.20 కోట్లరూపాయలపైన అనౌన్స్ చేసి వారికి భరోసా యిచ్చినటువంటి మన ముఖ్యమంత్రిగారు కె.సి.ఆర్‌గారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గతంలో ఒక్క యూరియా సంచి కావాలంటే భర్త పొలాల్లో ఉండి మోటార్లు నడిపించుకుంటూ ఉంటే భార్య వచ్చి సొసైటీల్లో కానీ, అక్కడున్నటువంటి షాపుల్లో కానీ చెప్పులు విడిచిపెట్టి లైన్లలో నిలబడినా ఒక్క యూరియా సంచి కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితులను గత పాలకుల హయాములో మనం చూశాము. కానీ పదహారు నెలల కాలంలో చూసినట్లయితే సమృద్ధిగా ఉన్నటువంటి నిల్వలు ఈరోజు రైతాంగానికి అందుబాటులో ఉంది. యూరియానే కాదు కాంప్లెక్సు ఎరువులుకూడా ఈరోజు రైతులకు మనకు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం మన ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గతంలో ఎప్పుడు విద్యుత్ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలిసేది కాదు. రైతాంగం ఎవరో ఒక్కరు మోటారు దగ్గర ఇరవై నాలుగు గంటలు అక్కడే పండుకుని ఎదురుచూసే పరిస్థితి ఉండేది. పాముకాటువల్ల, కరెంటు షాకులవల్ల ఎంతోమంది రైతాంగం చనిపోయారు. వారికి భరోసా ఇవ్వడానికి ఈరోజు మన ముఖ్యమంత్రిగారు కోతలు లేనటువంటి కరెంటు ఇచ్చి గత పదహారు నెలల కాలంలో రైతాంగానికి ఒక భరోసా ఇచ్చి పంటలు పండించుకునే అవకాశం ఇచ్చినటువంటి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారిదేనని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా, రాత్రివేళలో పొలాలకుపోతే పాములు కాటేస్తున్నాయని, కరెంటు షాకులకు గురవుతున్నాం కాబట్టి పగలు కరెంటు ఇవ్వాలని గత కొంతకాలం నుం। రైతులు కోరుతున్నారు. రైతులు కోరుకున్నట్లు వారికి భరోసా కల్పించి ముఖ్యమంత్రిగారు 2016 సంవత్సరం ఖరీఫ్ నుంచి అంటే, ఏప్రిల్‌నెల నుంచే పట్టపగలు తొమ్మిదిగంటలు విద్యుత్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుని ముందుకెళ్తున్న సంగతిని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

ఇంతకుముందు మా జిల్లా వాస్తవ్యులు షబ్బీర్ అలీగారు చెప్పినట్లుగా సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు ఉత్పత్తి కొద్దిగా చేశారు. కానీ ఆంధ్ర పాలకుల ఉమ్మడి పాలనలో అక్కడేమో పెద్ద పెద్ద స్టేషన్లు నిర్మాణం చేసుకున్నారు. మనదగ్గర నిర్మాణం ప్రారంభించారు కానీ పూర్తి చెయ్యలేదు. అటువంటి వాటిని పూర్తిచేసే కార్యక్రమం చేపట్టాం. ఈరోజు రాష్ట్రప్రభుత్వం రూ.91,000కోట్ల రూపాయలతో 24,000 మెగావాట్ల కరెంటును వచ్చే మూడు సంవత్సరాలలో ఉత్పత్తి చేసి ఒక్క నిమిషం కూడా కోత లేకుండా రైతాంగానికి కరెంటు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా మన ప్రభుత్వం తీసుకుందంటే ఎంత చిత్తశుద్ధితో రైతాంగం పట్ల అంకితభావంతో పనిచేస్తోందో మనందరమూ కూడా అర్థం చేసుకోవాలని కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఈరోజు చూసినట్లయితే మా జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ ప్రాంతంలో లక్ష రూపాయల ఋణమిస్తే ఆరువేల రూపాయలు పంటల బీమా కింద కట్‌చేసి రైతులదగ్గర తీసుకుంటున్నారు. నిన్న చర్చల్లో మాట్లాడినప్పుడు చూస్తే మొత్తం తెలంగాణ జిల్లాలలో రూ.1500కోట్ల రూపాయలు పంటల బీమా కింద సెంట్రల్ ఇన్సూ్యరెన్స్ ఆర్గనైజేషన్‌కు డబ్బులు కడుతున్నామని తెలిసింది. కానీ ప్రతి సంవత్సరం ఈ పంటలబీమా విధానం చూస్తే రూ.20కోట్లు కూడా ఇన్సూరెన్స్ క్రింద మనకు వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి మన ముఖ్యమంత్రిగారు మొదటి సమావేశంలోనే తెలంగాణ వచ్చిన తరువాత తీర్మానం చేసి ఈ పంటల బీమా అమలుచేస్తున్న విధానాన్ని మార్చాలన్నారు. వాహనాలకు, గృహాలకు, యంత్రాలకు ఎట్లా అయితే బీమా చేస్తున్నారో రైతువారీగా బీమా చెయ్యాలి, పంటలవారీగా బీమా చేస్తేనే న్యాయం జరుగుతుంది తప్ప మరే విధంగా న్యాయం జరగదనే విషయాన్ని తీర్మానం చేసి కేంద్రం ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ విధంగా చేయడం రైతుకు భరోసా కల్పించే కార్యక్రమం కాదా ? అని అడుగుతున్నాను.

అధ్యక్షా, నేను తొమ్మిది సంవత్సరాలు జిల్లా బ్యాంకు ఛైర్మన్‌గాను, ముప్పై సంవత్సరాలు సింగిల్ విండో అధ్యక్షుడిగాను పనిచేశాను. ఏ పంట అయితే రైతు పండిస్తాడో ఆ పంటకు సంబంధించి మూడు సంవత్సరాల యావరేజ్ తీసుకుని, ఆ మూడు సంవత్సరాలకంటే తక్కువ పండితేనే ఈ సంవత్సరం పంట నష్టపరిహారం ఇస్తారు. ఆ మూడు సంవత్సరాల యావరేజ్ తీసుకుని పంట నష్టపరిహారం ఇస్తే ఏ రైతుకు కూడా మన తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరగదు. కాబట్టి కేంద్రప్రభుత్వాన్ని కూడా నేను కోరుతున్నాను. నా సూచనలు కూడా చెప్తున్నాను. రాష్ట్రప్రభుత్వం కోరిన విధంగా మన వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రతిపాదించిన విధంగా వెంటనే రైతువారీగా పంటలబీమా విధానాన్ని కూడా తీసుకురావాలి. ఆ విధంగా తీసుకొస్తేనే కొంతైనా రైతుకు ఊరట కలిగే అవకాశముందని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

గతంలో కేంద్రంలో జనతా ప్రభుత్వం ఉండేది. యూరియాకానీ, ఇతర ఎరువులమీద చాలా సబ్సిడీలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకుంది. ఈరోజు చూస్తుంటే పెట్రోలు, క్రూడాయిల్ ధరలు తగ్గినా ఎరువుల ధరలు మాత్రం తగ్గించలేదు. ఎరువుల ధరలు కూడా తగ్గిస్తే పెట్టుబడులు కూడా తగ్గిపోయి రైతు పంటలు అమ్ముకుంటే కొంత లాభం వచ్చే అవకాశముంది. ఆ విధంగా మనం రైతుకు నష్టం కాకుండా చూడచ్చు.

ఇంతకుముందు సోదరులు మాట్లాడుతూ డి.సి.సి.బ్యాంకులు, ఇతర బ్యాంకుల ద్వారా ఋణాలు ఇస్తలేరన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు రాష్ట్రప్రభుత్వ అధీనంలో ఉన్నాయి. కానీ ఋణాలు ఇచ్చేవాళ్ళు ఎవరు? నాబార్డ్. నాబార్డ్ అంటే కేంద్ర ప్రభుత్వ అధీనంలో పనిచేసేది. జాతీయ బ్యాంకులు ఏ విధానమైతే రూపొందించి చేశారో ఈరోజు జాతీయ బ్యాంకులు కానీ, నాబార్డ్ కానీ సమృద్ధిగా మన రాష్ట్రానికి బ్యాంకులద్వారా ఋణాల ఇస్తేనే కిందిస్థాయిలో రైతులకు ఋణాలు అందే అవకాశముంది.

మీకు పదిలక్షల క్రెడిట్‌కార్డు ఇస్తామని, అదిస్తాం, ఇదిస్తామని మాకు రోజూ ఫోన్లు వస్తాయి. అదే రైతులకు ఇవ్వండి. నేను జాతీయబ్యాంకులకు కూడా మీద్వారా ఒక సూచనని చేస్తున్నాను. జాతీయబ్యాంకులు కానీ, ఇతర కమర్షియల్ బ్యాంకులుకానీ సన్న, చిన్నకారు రైతులకు అయిదు లక్షలరూపాయల క్రెడిట్‌కార్డు, పెద్ద రైతులైతే పది లక్షల రూపాయల క్రెడిట్‌కార్డు యిచ్చి ఆదుకోవాలి తప్ప, పారిశ్రామికవేత్తలకో, వ్యాపారస్తులకో వెసులుబాటిస్తే రైతాంగానికి ఏ మాత్రం ఊరట కాదని చెప్పే కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ఒక దీర్ఘకాల ప్రణాళికతో మన ముఖ్యమంత్రిగారు, రాష్ట్రప్రభుత్వం ముందుకెళ్తోంది. చాలామంది మాట్లాడుతున్నారు. గతంలో చూశాము మనం బాబా సాహెబ్ పేరుమీద ప్రాణహిత-చేవెళ్ళ పథకం ఏదైతే ప్రవేశపెట్టారో 2006, 2007 ప్రాంతంలో టెండర్లు పిలిచారు. దాదాపు ఎనిమిది సంవత్సరాలైపోయింది. మా జిల్లాలో అయితే సొరంగ మార్గం తవ్వి వదిలిపెట్టేశారు తప్ప ఒక్క బొట్టు నీళ్ళు ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. రూ.45000కోట్లకు టెండర్లు పిలిచారు. ఎనిమిది సంవత్సరాల నుంచి పూర్తి చెయ్యలేదు. ఈరోజు మన ముఖ్యమంత్రిగారు, మన

ప్రభుత్వం ఒక్కటే ఆలోచన చేస్తున్నారు. మన కాళేశ్వరం నుంచి కానీ, ఇతర ప్రాంతాల నుంచి కానీ తీసుకువస్తే ప్రాణహిత కానీ, శబరి కానీ ఇతర నదులేవైతే ఉన్నాయో వాటి ద్వారా 160 టియంసిల నీళ్ళు వస్తే తప్ప నిజామాబాద్ ప్రాంతంవరకు నీరు రాదనే ఉద్దేశ్యంతో ఈ రోజు ముఖ్యమంత్రిగారు కూడా ప్రత్యేకమైన డిజైన్ చేయించి ముందుకెళ్ళే కార్యక్రమంలో పోతా ఉన్నారని కూడా ఈ సందర్భంలో తెలియజేసుకుంటున్నాను. గతంలో ప్రభుత్వాలు మా నిజామాబాద్ జిల్లాలో చూసుకుంటే కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారు.

1.00 మ. మీకు పదిలక్షల క్రెడిట్‌కార్డులు ఇస్తామని, అదిస్తాం, ఇదిస్తామని మాకు రోజూ ఫోన్లు వస్తాయి. అదే రైతులకు ఇవ్వండి. నేను జాతీయబ్యాంకులకు కూడా మీద్వారా ఒక సూచనని చేస్తున్నాను. జాతీయబ్యాంకులు కానీ, ఇతర కమర్షియల్ బ్యాంకులుకానీ సన్న, చిన్నకారు రైతులకు అయిదు లక్షలరూపాయల క్రెడిట్‌కార్డు, పెద్ద రైతులుంటే పదిలక్షల రూపాయల క్రెడిట్‌కార్డు యిచ్చి ఆదుకోవాలి తప్ప, పారిశ్రామికవేత్తలకో, వ్యాపారస్తులకో వెసులుబాటిస్తే రైతాంగానికి ఏ మాత్రం ఊరట కాదని చెప్పి కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ఒక దీర్ఘకాల ప్రణాళికతో గౌరవ ముఖ్యమంత్రిగారు, రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. చాలామంది మాట్లాడుతున్నారు. గతంలో చూశాము మనం బాబా సాహెబ్ పేరుమీద ప్రాణహిత–చేవెళ్ళ పథకం ఏదైతే ప్రవేశపెట్టారో దానికి 2006, 2007 ప్రాంతంలో టెండర్లు పిలిచారు. దాదాపు ఎనిమిది సంవత్సరాలైపోయింది. మా జిల్లాలో అయితే సొరంగమార్గం తవ్వి వదిలిపెట్టేశారు తప్ప ఒక్క బొట్టు నీళ్ళు ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. రూ.45,000కోట్లకు టెండర్లు పిలిచారు. ఎనిమిది సంవత్సరాల నుంచి పూర్తిచెయ్యలేదు. ఈరోజు మన ముఖ్యమంత్రిగారు, మన ప్రభుత్వం ఒక్కటే ఆలోచన చేస్తున్నారు. కాళేశ్వరం నుంచి కానీ, ఇతర ప్రాంతాల నుంచి కానీ తీసుకువస్తే ప్రాణహిత కానీ, శబరి కానీ ఇతర నదులేవైతే ఉన్నాయో వాటి నదులద్వారా 160 టియంసిల నీళ్ళు వస్తే తప్ప నిజామాబాద్ ప్రాంతంవరకు మరి నీరు రాదనే ఉద్దేశాన్నే ఈ రోజు ముఖ్యమంత్రిగారు కూడా ప్రత్యేకమైన డిజైన్ చేయించి ముందుకెళ్ళే కార్యక్రమంలో పోతున్నారని కూడా ఈ సందర్భంలో తెలియజేసుకుంటూ, గతంలో ప్రభుత్వాలు మా నిజామాబాద్ జిల్లాలో చూసుకుంటే కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారు.

గత 60 సంవత్సరముల కాలంలో ఆ ప్రాజెక్టును చూసినట్లయితే, సుమారు 150 డ్యాములు మహారాష్ట్రలోని అనేక ప్రభుత్వాలు నిర్మిస్తే, మనం ప్రేక్షక పాత్ర వహించాము. అదేవిధంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టుపైన సింగూర్ ప్రాజెక్టును కర్ణాటకలో నిర్మిస్తే, మనం ప్రేక్షక పాత్ర వహించాము తప్ప, దానిని కూడా మనం ఎదుర్కోలేకపోయాము. కాబట్టే, ఈ రోజుకీ ఆ ప్రాంతంలో వర్షాలు పడ్డా, ఆ ప్రాంతాలలో వరదలు ఉన్నా, ఇంతవరకు మనకు చేరుకోలేదంటే, ఆ ప్రభుత్వాల పాపం, అప్పుడు తీసుకున్న నిర్ణయాలేనని ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు రైతులకు భరోసా ఇచ్చే విధంగా ఉండాలని కోరుతున్నాము. అదేవిధంగా మహ్మద్ అలీ షబ్బీర్ గారు కూడా గల్ఫ్ బాధితులకు సంబంధించిన మంత్రిత్వ శాఖలో ఉన్నారు. గత 30 సంవత్సరముల నుండి మన ప్రాంతం నుంచి లక్షలాది మంది గల్ఫ్ దేశాలకు వెడుతున్నారు. మన గ్రామంలో వ్యవసాయ, ఉపాధి పనులు లేక వలసపోతున్న సందర్భంలో వీరి గురించి గత ప్రభుత్వాలు ఏమైనా ఆలోచన చేశాయా? వాళ్ళని వెళ్ళనివ్వకుండా మనమేమైనా నిలువరించగలిగామా? వారికి ఇక్కడేమైనా ఉపాధి కల్పించగలిగామా? వీటి గురించి మనం ఆలోచించవలసింది పోయి, ఏ మాత్రం పట్టించుకోకుండా, ఈరోజు వారు కూడా ఆత్మహత్యలు చేసేకునే పరిస్థితిని కల్పించాము.

ఒక బృహత్తరమైన ప్రణాళికతో మన ప్రభుత్వం ముందుకు వెడుతోంది. తప్పకుండా ప్రతిపక్షాలు, మనమందరం కలసికట్టుగా ఈరోజున రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా, దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్ళి, రైతులకు వ్యవసాయ పంటలకు గిట్టుబాటు, మద్దతు ధర వచ్చేట్లు మరియు రైతులకు ఉన్నటువంటి మోటార్లపైన మా జిల్లాలో అయితే సుమారు 3 లక్షల కరంటు మోటార్లు ఉన్నాయి. వాటి ద్వారా ఒక ఎకరం, రెండు ఎకరాల భూమిలో పంటలు వేసుకున్న సందర్భంలో రైతులకు మంచి భరోసా ఇచ్చే కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టాలని తమ ద్వారా కోరుతున్నాము. రాబోయే రోజులలో మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని, ఈ ప్రభుత్వం రైతులకు అంకితమయ్యే ప్రభుత్వంగా ముందుకు వెడుతోంది. రైతాంగం కూడా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను అవకాశంగా తీసుకుని, మంచి పంటలు పండించుకోవడానికి ముందుకు వచ్చి, దీర్ఘకాలిక, బృహత్తర కార్యక్రమాలలో భాగస్వాములై, ఆత్మహత్యలు చేసుకోవద్దని మీ ద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ, జై కిసాన్.

శ్రీ ఫారూక్ హుస్సేన్(నామినేటెడ్) : అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నేను రైతును కాదు, రైతుల గురించి ఏం మాట్లాడాలో అనుకొని సమావేశం ప్రారంభంలో వారి గురించి మాట్లాడడానికి ధైర్యం చేయలేకపోయాను. కానీ, దాదాపు 38 సంవత్సరముల నుంచి రాజకీయాలలో ఉన్నాము. హైదరాబాదులో మాకు రైతులతో సంబంధాలు ఉండేవి. మేము కూడా జిల్లాలలో తిరిగి, రైతు సమస్యలు, రైతు కష్టాలు, రైతులు చెప్పుకునే బాధలు విని, దానికి పరిష్కారం చేసే ప్రయత్నాలు చేస్తూ ఉంటాము. కానీ, ఇంతకు ముందు మాట్లాడుతూ, చాలామంది చెప్పారు. రైతు ఆత్మహత్యలు, వారి సమస్యలపై మాట్లాడాలని చాలామంది చెప్పారు. రైతు ఆత్మహత్యలపై మాట్లాడాలని శ్రీ శ్రీనివాసరెడ్డిగారు చెప్పారు.

రైతులకు ఎక్స్‌గ్రేషియా శాసన పరిషత్తులో ఉన్నటువంటి శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఇవ్వాలా, శాసనసభలో ఉన్నటువంటి శ్రీ కె. జానారెడ్డి గారు ఇవ్వాలా, లేకపోతే అధికారంలో ఉన్న పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు ఇవ్వాలా? నేనేమంటున్నానంటే మా దగ్గర ముల్లే లేదు, అధికారం లేదు. అధికారం మీదగ్గరే ఉంది, ముల్లే ఉన్నాయి. మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు రండి, మా సహకారం తీసుకోండి, లాల్ బహదూర్ స్టేడియంలో ఒక లక్ష, రెండు లక్షల మంది రైతులను పిలుద్దాం. సభ పెడదాము, అక్కడ చెపుదాం. దానికి ముఖ్యమంత్రి, మా నాయకులు, బిజెపి వారు, టిడిపి వారు వస్తారు. అయ్యా! మీరు ఆత్మహత్యలు చేసుకోకండి, మేము ఉన్నామని తెలియజేద్దాము.

మన నీరు, మన ఉపాధి, మన కరంటు అని చెప్పి తెలంగాణ తెచ్చుకున్నాం. కానీ, ఇప్పటికీ 1400 వరకూ ఆత్మహత్యలు జరిగాయి, ఇంకా జరుగుతూనే ఉన్నాయి. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇప్పుడు ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ఎకరానికి కోటి రూపాయలు సంపాదించారు. మరి ఆ రహస్యాన్ని మీరు రైతులకు ఎందుకు చెప్పడం లేదు. అయ్యా ! ప్రభుత్వం కూడా రైతులకు తెలియజేయాలి. పత్రికా విలేఖరులు, మీడియా అంతా వ్రాస్తుంది. ఎందుకు ఆత్మహత్యలు జరుగుతాయి అనే విషయం తెలియజేయండి నాకు. దీని గురించి నాకు చెప్పండి. నేను కూడా ముఖ్యమంత్రి దగ్గరకు వస్తాను. ఆ రహస్యమేదో రైతులకు చెపుదాం. మా రైతులన్నా బాగుపడతారు.

అధ్యక్షా, మేము చెఱకు రైతుల గురించి చెబుతున్నాము. ఇప్పుడు ఆత్మహత్యలు చేసుకున్న రైతులు చెఱకు రైతులు కాదు. ఇక ముందు ముందు ఉన్నది. అక్టోబర్ నెలలోనే ఫ్యాక్టరీలు ప్రారంభమవ్వాలి. అక్కడ ఆయింలింగ్ అయ్యి, గ్రీజింగ్ కావాలి. మేమందరం శ్రీ జీవన్‌రెడ్డిగారి నాయకత్వంలో దాదాపు ప్రభాకర్‌గారు, మా అక్కగారు ఆకుల లలిత గారు, అందరం కలసి సుమారు 15 మంది వరకూ ౹ఫ్ సెక్రటరీగారిని వెళ్ళి కలిశాము.

(అంతరాయం)

ఆలోచన కాదు, మీకు జాగ్రత్త అని చెపుతున్నాము. మీరంతా నిద్రపోతున్నారు, నిద్రలేవమని చెపుతున్నాను. నేను ఎందుకు చెపుతున్నానంటే మీ ముఖ్యమంత్రిగారు చైనాలో ఉన్నారు. రైతులు వారి సమస్యలపై దాదాపు 500 మంది రైతులు మా దగ్గరకు వచ్చారు. వారు వస్తే, ముఖ్యమంత్రి అయితే ప్రస్తుతం ఊళ్ళో లేరు. ఏలా చేద్దామని అనుకొని చివరికి అధికారులనైనా ఎవరినో ఒకరిని కలవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దగ్గరకి వెళ్ళాము. ఆయన నా చేతుల్లో అయితే ఏమీ లేదు, నేను చూస్తా, ప్రయత్నం చేస్తానని అన్నారు. సుమారు రూ.30,000కోట్లు 3 జిల్లాలలో రైతులు బాకీ పడ్డారు. రైతులు లబో, దిబోమని మొత్తుకుంటున్నారు. ఇంతకు ముందు మిత్తి మూడు రూపాయలు, ఆరు రూపాయలు అని అన్నారు. కానీ, ఇప్పుడు పది రూపాయల మిత్తికి కూడా డబ్బులు తీసుకున్న రైతులు కూడా ఉన్నారు. బంగారాన్ని, ఇతరత్రా వాటిని కుదువ పెట్టిన విషయాలను వారంతా కాయితాల మీద వ్రాసి ఇచ్చారు. ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టి, ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని అంటున్నాను.

నవ తెలంగాణ, బంగారు తెలంగాణాకు సహకరించడానికి మేమందరం తయారుగా ఉన్నాము. ఆ సోనియా గాంధీ గారి కడుపు చల్లగుండ, ఆమె తెలంగాణ ఇచ్చింది. మీ కేసీఆర్ గారు కొట్లాడిండు. మేమందరం సహకరించాము. తెలంగాణ తెచ్చుకున్నాం. అందరం కలసి చేద్దాం. రాజకీయాలు చేయవద్దు. గత ప్రభుత్వాలు 60 సంవత్సరాలు పరిపాలించాయని అంటున్నారు. గత ప్రభుత్వాలలో ఉన్న తెలుగుదేశం, కాంగ్రెస్ వారే ఇప్పుడు టిఆర్ఎస్‌లోకి వెళ్లారు. పైగా మా మీద మాట్లాడేది వాళ్ళే. ఇది ఏం పద్ధతయ్యా? వీటి గురించి కనీసం ఆలోచించుకోవాలి. దయచేసి ఆలోచించి మాట్లాడితే, బాగుంటుంది. బయట పత్రికా విలేఖరులు, నాలుగు కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు. మనం ఏం మాట్లాడుతున్నామని ఆలోచించాలి. అందుకోసం మాట్లాడేముందు ఆలోచించి మాట్లాడాలని తమ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

చెఱకు రైతులకు సంబంధించి కనీసం ఇప్పటికైనా ఆలోచించి రాబోయే మాసాల్లో షుగర్ ఫ్యాక్టరీలు ప్రారంభమయితే బాగుంటుంది. మూడు జిల్లాలలో దాదాపు లక్షల ఎకరాలకు సంబంధించి చెఱకు పంటను పండిస్తున్నారు. దానికి గిట్టుబాటు ధర రావాలి, ఆ పంటను కొనాలి. లేకపోతే ఆ పంట కాలపరిమితి అయిపోతే, నాకు తెలిసినంతవరకూ దానికి ఈల్డ్ కానీ, షుగర్ కానీ రాదట. దానిని వాళ్ళు అదేబాటన పట్టుకు పోవలసి ఉంటుందని చెఱకు రైతులు అంటున్నారు. ఇందుకు సంబంధించి గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డికి అనుభవం బాగున్నది. ఎందుకంటే, ఆయనకు వ్యవసాయం ఉన్నది. కాబట్టి, వ్యవసాయదారులకు, రైతులకు ఎకరానికి కూడా రూ.10,000, రూ.15,000 ఇస్తున్నారట. ఆయనకు ఎకరానికి రూ.40,000 ఇస్తే వేరే షావుకారు దగ్గరకు పెళ్ళరు కదా! వాళ్ళు వడ్డీ ఎక్కువ తీసుకోరు కదా ! ఆ విధంగా ఎకరానికి రూ.40,000 ఇచ్చే పరిస్థితిని తీసుకువస్తే బాగుంటుంది. ఆ విధంగా క్రాప్‌లోన్ ఇచ్చే విధంగా ఆలోచించాలని కోరుతున్నాను. ఆవిధంగా చేస్తే రైతు బంగారు కొదువ పెట్టుకోవలసిన అవసరం ఉండదు. ఒకవేళ బంగారం పెట్టుకున్నా అది మనుషుల మీద కన్నా, బ్యాంకులలోనే ఎక్కువగా ఉంటోంది. మన దగ్గర బంగారం ఉన్నా అది దొంగల పాలవుతున్నది. మన ఆడపడుచులకు పుస్తెల తాడు కూడా లేకుండా పోతోంది. దయచేసి అటువంటి పరిస్థితి రాకుండా ఉండాలని కోరుతున్నాను.

అదేవిధంగా, వ్యవసాయానికి సంబంధించి గోదాములను కూడా నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది. శీతల గిడ్డంగులు ఉంటే, రైతు తాను పండించిన పంటను గోదాములో పెట్టుకునే పరిస్థితి వస్తుంది. గిట్టుబాటు ధర వచ్చిన నాడు ఆ పంటను మార్కెట్లోకి రైతు తీసుకువస్తాడు. ఈ రోజున పౌల్ట్రీ పరిశ్రమకు సంబంధించిన రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉన్నది. ఉల్లిగడ్డ రూ.120లు, చికెన్ రూ.80లు. ఇక ఉల్లిగడ్డ కలుపకుండానే మన వాళ్ళు చికెన్ తింటున్నారు. ఈనాడు ఆ పరిస్థితి వచ్చింది. కాబట్టి, ఆ పౌల్ట్రీ రైతులను కూడా కాపాడాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఇక విద్యుత్తుకు సంబంధించి చూసినట్లయితే, కొంతమంది విద్యుత్తుకు సంబంధించి మాట్లాడారు. గతంలోని ముఖ్యమంత్రి రాష్ట్రం విడిపోతే తెలంగాణలో విద్యుత్‌కి కష్టాలొస్తాయని చెప్తారన్నారు. కానీ, ప్రజలలో పబ్లిసిటీ ఎలా ఇచ్చారు? కాంగ్రెస్ వాళ్ళు చెప్పారు, కరంటు ఉండదట అని ప్రచారం చేశారు. మా జిల్లాలోని కొన్ని మండలాల్లో అయినటువంటి చిన్నగోడు, దుబ్బాక మండలాలలో లక్షల ఎకరాల పంటలు పండించే వారు. కానీ, విద్యుత్ ఉండదంటూ అనే ప్రచారంతో పంటలను చాలా తక్కువగా వేశారు. లక్షల నుంచి వేలలోకి పంటలు వేయడం జరిగింది. ఆ రైతులు విద్యుత్ మీద ఆధారపడలేదు. దాంతో కొంత మిగిలిన విద్యుత్తు మరికొంత కొనుగోలు చేసినటువంటి విద్యుత్‌ను ఇచ్చారు. ఇప్పుడు కరంటు తెచ్చాము, కరంటు తెచ్చామని అంటున్నారు. ఇది ఏమి పద్ధతయ్యా? నేను ఎక్కడికంటే అక్కడికి రావడానికి సిద్ధంగా ఉన్నాను. ఏ మండలానికి వెళ్ళడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను. నేను రైతుల దగ్గరకు, ప్రజల దగ్గరకు వెడతాను. నేను ఇక్కడ ఉండకుండా సిద్ధిపేట, దుబ్బాకలో ఉంటాను. ప్రతి ఊరిలో నేను ఉంటాను. నేను ఏదో మీది నుంచి వచ్చానని కాదు. గత ప్రభుత్వాల కాలంలో అనగా శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, మీ కాలంలో ఎన్ని ఎకరాలు సాగుచేశారో చూద్దాం. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. కానీ, ఎందుకు తక్కువ ఇచ్చింది అంటే, కరంటు ఉండదనే ప్రచారం మీరు కూడా చేశారు. కాబట్టి, దాని గురించి ఈనాడు ఈ పరిస్థితి వచ్చింది. రైతులు ఏ పంటలు వేసుకోవాలన్నా కరంటే ఉండదు. కాబట్టి, అందువల్ల ఎకరం వేసుకునే స్థానంలో అర ఎకరమన్నా వేసుకోవాలా అన్న పరిస్థితి వచ్చింది.

ఈరోజున ఛత్తీస్‌ఘడ్ నుంచి మూడు గంటల పాటు కరంటును తీసుకువస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిగారూ మూడు గంటలు కాదు, 16 మాసాలు అయింది. కరంటు తీసుకు రండి. మేమందరం సహకరించడానికి సిద్ధంగానే ఉన్నాము. మాకు అనుభవం ఉంది. మేము ప్రభుత్వంలో ఇన్ని సంవత్సరాలపాటు ఉన్నాము. అన్ని పార్టీలను పిలిపించండి. అందరం కలసి కూర్చుని మాట్లాడడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు ఇప్పటివరకూ ఎవ్వరం మధ్యలోకి రాలేదు. వాస్తవానికి గతంలో ఉన్న ముఖ్యమంత్రులే తెలంగాణ రాష్ట్రం వస్తే రాష్ట్రమంతా చీకట్లో ఉంటుందని చెప్పిన విషయాన్ని అందరం కూడా చెప్పడం జరిగింది. మీరు పదే పదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరంటుతోపాటు, అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని చెప్పినప్పుడు అది ప్రజలు నమ్మారు తప్ప, మీరు చెప్పారంటే ఎలా, ప్రజలు అందరినీ చూస్తారు. అంటే, కాంగ్రెస్ పార్టీ చెప్పిందా, టిఆర్ఎస్ పార్టీ చెప్పిందా అని కాదు. వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, చీకటి ఉంటుందని చెప్పింది మీరు కాదా? ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిగారు చెప్పిన మాట వాస్తవం అని చెప్పి, మీరు వాస్తవాన్ని ఒప్పుకుంటున్నారు.

రైతుల ఆత్మహత్యలకు సంబంధించి గానీ, రాబోయే రోజులలో ఎవరూ ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండడం కొరకు నిజంగానే మన సభలో మంచి చర్చ జరుగుతోంది. దయచేసి, రాజకీయాలను ప్రక్కకు పెట్టి, రాజకీయాలు కాకుండా, మంచి మంచి సలహాలు ఇస్తే బాగుంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిగారు చెప్పిన మాట వాస్తవం. కానీ, చరిత్రను ఒకసారి పరిశీలించినట్లయితే, మా ప్రభుత్వం కేంద్రంలోను, రాష్ట్రంలో ఉన్న తరువాత, మా ఎం.పి.లు, మా ఎం.ఎల్.సి.లు, ముఖ్యమంత్రి ఇంటి ముందు ధర్నా చేసిన విషయం మీ అందరికీ కూడా తెలుసు. ఇదే మిలియన్ మార్చిలో కానీ, పర్మిషన్ విషయంలో కానీ, లేకుంటే ముఖ్యమంత్రితో ఆరు మాసాలుగా ముఖం చూడలేని దినాలు కూడా ఉన్నాయి. కాబట్టి, ఉద్యమంలో ఉన్నప్పుడు ఆయన మా ముఖ్యమంత్రి అయినా మేము ఒక్క దినం కూడా స్పేర్ చేయలేదు. చేయి కలప వలసి వచ్చినా చేయి కూడా కలపని దినాలు ఉన్నాయి. ఎందుకంటే, నువ్వు మా తెలంగాణకు చిన్న చూపు చూస్తున్నావు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నావు కాబట్టి, ప్రస్తుతం నువ్వు రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా ఉన్నావు గానీ, మేము నిన్ను ముఖ్యమంత్రిగా చెప్పుకోము. నువ్వు సీల్డ్ కవర్ ముఖ్యమంత్రివి. నువ్వు ఎన్నికలలో వచ్చిన ముఖ్యమంత్రివి కాదని మేము బహిరంగంగా స్టేట్‌మెంట్ ఇచ్చిన దినాలు కూడా చాలా ఉన్నాయి. కాబట్టి, మీరు ఆయన చెప్పారంటే, కాంగ్రెస్ చెప్పినట్లు కాదు. కాంగ్రెస్సే తెలంగాణ ఇచ్చింది. శ్రీమతి సోనియా గాంధీ అమ్మే తెలంగాణ ఇచ్చింది. మీరు అన్న ఆ ముఖ్యమంత్రితోనే మేము పోరాడాము.

(అంతరాయం)

అధ్యక్షా, 2014 రబీ కానీ, ఖరీఫ్ గాని, ఇప్పుడు రబీ గాని, మీరు ఇచ్చిన ఆధారాల ప్రకారంగానే, మీరు ఇచ్చిన పుస్తకాల ప్రకారంగానే, ఎంత మైనస్ ఉంది, ఈ పుస్తకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రింటు చేయలేదు.

మిస్టర్ ఛైర్మన్ : అవన్నీ మీరు గతంలో మాట్లాడారు. మీరు మళ్ళీ మొదటికి వెళ్ళద్దు. ప్లీజ్. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు అవన్నీ మాట్లాడండి. మళ్ళా మళ్ళా లోతుల్లోకి వెళ్ళద్దు. వారు అన్నదానిమీదే మీరు సమాధానం చెప్పారు. వారు సమాధానం చెప్పారని మీకు తెలుసు.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, వారు అన్నది వాస్తవమే. చివరి ఆరు మాసాలు వారి ముఖం చూడలేదు, తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతున్న మాట వాస్తవమే. కానీ, నెట్ రిజల్టు ఏమిటి? ఆయన చివరి వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగేంతవరకూ, ఆయన రాజీనామా చేసేంతవరకూ వెంటనే ఉన్నారు తప్ప, వెంట ఉన్న కారణంగానే కట్టె పట్టుకుని, చెయ్యి పట్టుకుని, తెలంగాణ వస్తే అంధకారమైతది, యావత్ రాష్ట్రం అంతా కరంటు రాదు అని చెప్పి మాట్లాడారు. ఆ చివరి మాట మాట్లాడేంతవరకు అధికారంలో ఉండడానికి వీలు కల్పించింది మీరు. అందుకనే ప్రజలు ఎప్పుడూ మాటలని నమ్మరు. Seeing is believing అందుకనే వారు చేతలని చూశారు కాబట్టే, ఈరోజు మేము ఇక్కడికి వచ్చాము, వారు అక్కడికి పోయారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మా మీద మంత్రివర్యులు ఏ ఆలోచనలతో ఆరోపణలు చేశారో తెలియదు కానీ, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ దగ్గర నివేదికలు తీసుకున్న తరువాతనే, ఒకవేళ బై ఫర్‌కేషన్ బిల్లు మీద ఈ డిబేటు అసెంబ్లీలో జరగకుంటే, మీకు లీగల్ ఇబ్బందులు వస్తాయని అటార్నీ జనరల్ మిస్టర్. గులాం వాహనవతి గారు చెప్పిన నివేదిక ప్రకారంగానే, చాలా అవమానాలను భరించి కూడా ఆ హౌజును కొనసాగిస్తేనే కనీసం ఒక రోజు అన్నా, సభలో చర్చ జరగాలన్నప్పుడు సుప్రీంకోర్టులో ఉన్న వన్ టు టెన్ టాప్ అడ్వకేట్ల సలహా తీసుకున్న తరువాతనే ఆ విషయం జరిగింది. మీకు తెలియాలి. ఎవరైనా ప్రభుత్వం ప్రెసిడెంటు రూల్ పెట్టుకుని గవర్నమెంటుకు పోతుందా, గవర్నమెంటును పెట్టుకున్న తరువాత కూడా? మంత్రిగారూ ఇంత కూడా తెలియకుండా మాట్లాడితే ఎలా? మేము త్యాగం చేశాము. మా గవర్నమెంటు ఉన్నా కూడా ప్రెసిడెంటు రూల్ పెట్టి, ఎలక్షన్లకు వెళ్ళాము. లేకపోతే, ఎవరూ కూడా ఎన్నికలలో మన హెడ్ తీసేసి ఎవరూ పోరు.

آج ہمارے سر تا پا کر جسم کے ساتھ گئے۔ President's Rule لگا کے ہم حکومت میں الیکشن میں گئے ہوئے تو ہماری sincerity تھی کہ تلنگانہ کے لئے جو بھی قربانی ہونے دو ہماری سرکار جانے دو یہاں جانے دو لیکن ہماری بات کی اہمیت ہے یہ سمجھ کر سونیا گاندھی نے دیا گیا ہے یہ سمجھ کر یہ یہاں پر یہ ریڈی صاحب ہے یہ جانتے ہیں کیوں delay کرے کیوں debate کرنے کیوں اسمبلی کے اندر اس پر technical debate ہے آپ لوگوں کو نہیں معلوم ہے بڑے بڑے Lawyers ہیں ان لوگوں سے معلوم کریں۔

جناب جوپلی کرشنا راؤ (Sri Jupalli Krishna Rao): پورے بیٹھے ہوئے عوام نے غلطی کی۔ کیوں آپ اہم بیٹھے ہوئے تھے اہم آئے ہو تو آپ نے بہت کچھ کیا لیکن action was zero, that is the net result.

1.20 మ. శ్రీ ఫారూక్ హుస్సేన్ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మేము అబద్ధమాడామంటున్నారు. కాని అది నిజం కాదు. తెలంగాణ ఇస్తామని వాగ్దానం చేశాం. ఆ ప్రకారంగానే ఇచ్చాం. ఇచ్చిన తరువాత ప్రజలు మా పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఫరవాలేదు. కాని 2019లో మీరు ఇక్కడ కూర్చోవలసిన పరిస్థితులు కనబడుతున్నాయి. కాబట్టి రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణాలు ఏవైనా గాని, వారికి ధైర్యం చెప్పవలసిన బాధ్యత మనందరిపైన ఉంది. ముఖ్యంగా అధికారంలో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రికి ఆ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. నేను ఇటీవల మా నియోజకవర్గంలో ఉన్న ఒక ఊరికి సమావేశానికి వెళ్లాను. ఆ పక్క గ్రామంలోనే ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. నేను వారింటికి వెళ్లి, ఆ కుటుంబాన్ని ఓదార్చి, నాకు తోచిన ఆర్థిక సహాయం అందించాను. కాని ఒక మంత్రిగారు ఆ సమీప గ్రామంలోనే ఉండి కూడా, అక్కడికి రాలేదు. ప్రజల ఆగ్రహానికి భయపడి కాబోలు, కారెక్కి, హైద్రాబాద్‌కి వచ్చేశాడు. ఇదేం న్యాయమండి? రైతులు చనిపోతూ ఉంటే, మంత్రులు, అధికారులు వారి దగ్గరకు ఎందుకు వెళ్లలేక పోతున్నారు? ఆత్మహత్యలు చేసుకోవద్దని వారికి ఎందుకు నచ్చచెప్పడం లేదు? వారికి ధైర్యం చెప్పి, మద్ధతుగా ఎందుకు నిలబడలేకపోతున్నారు? చివరికి విప్లవం వచ్చే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, రెండు,మూడు విషయాలు చెప్పి, త్వరగా ముగిస్తాను.

సిద్ధిపేటలో నాకు ఒక కట్టెల మండీ ఉంది. నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, చెట్లు పెంచడం కొరకు హరిత హారం అనే పెద్ద కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తున్నది. కాని చెట్లను ఇష్టారాజ్యంగా నరుకుతున్నారు. రోజూ వందల లారీలు కలపను తరలించుకుపోతున్నాయి. అటవీ శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. చెట్లను నరకడం ఆపే విధంగా చూడాలని కోరుతున్నాను. ఇప్పుడు ఒక మొక్క నాటితే, అది పెద్ద చెట్టుగా పెరగాలంటే ఒక ఇరవై సంవత్సరాలు పడుతుంది. అరవై, డెబ్బై సంవత్సరాల పెద్దపెద్ద చెట్లను నరుకుతూ పోతుంటే, వర్షాలు ఎక్కడ నుంచి వస్తాయి? బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుంది? కట్టెను అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయండి. కఠినమైన శిక్షలు వేయండి. చెట్లను నరకడాన్ని అరికట్టమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అనవసరంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, నిర్వహించే హరితహారంతో పని ఉండదు. అడవులను జాగ్రత్తగా కాపాడుకుంటే చాలదా?

కళ్యాణ లక్ష్మి పథకాన్ని బి.సి.లకు కూడా వర్తింపచేయాలి. ఒక బి.సి. రైతు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం వీధిన పడే పరిస్థితి ఉంది. రైతుకి ఇచ్చే పరిహారాన్ని ఆరు లక్షల రూపాయలు చేశారు. సంతోషమే. కాని ఇక్కడ డబ్బు కాదు ముఖ్యం. చావులు ఆపే ప్రయత్నం కావాలి. రైతుల దగ్గరకు అందరం వెళ్లి, వారికి ధైర్యం చెబుదాం. అండగా వారికి మనమంతా ఉన్నాం అనే విశ్వాసం కలిగించాల్సిన అవసరం ఉందిప్పుడు. రైతుల ఆత్మహత్యలు ఏ ప్రభుత్వానికీ శ్రేయస్కరం కాదు.

ఎంత సేపటికీ మీరు గత ప్రభుత్వాల మీదనే నెపం మోపుతున్నారు. గతంలో కేంద్రంలో జనతా పార్టీ అదే పని చేసి, అడ్రస్ లేకుండా పోయింది. అలాగే ఇప్పుడు మన ప్రధాని మోడీగారు కూడా శ్రీమతి సోనియాగాంధీగారిని, రాహుల్ గాంధీ గారిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. మీరు కూడా అదే పద్ధతిలో వెళుతున్నారు. గత ప్రభుత్వం మంచి చేసిందా, చెడు చేసిందా అని వెదికే పని మానుకోండి. మీరు చేయగలిగిన మంచి చేయండి. ప్రజలు మీకు 62 మంది ఎమ్మెల్యేలను ఇచ్చారు. మీరు మరొక పదిమందిని కలుపుకున్నారు. ఇంకా మా వారిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అది మంచి పద్ధతి కాదని చెబుతున్నాను. ఎన్నికలకు ముందు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారికి ఎన్నో హామీలు ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణ వచ్చింది. వారు ఆశగా మీ చేయూత కొరకు ఎదురు చూస్తున్నారు. మన దగ్గర రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వారు మళ్లీ ఆలోచనలో పడ్డారు, అక్కడికి వెళితే మనకూ అదే పరిస్థితి ఎదురవుతుందని వారు భయపడుతున్నారు. ఈ సందర్భంగా నేనొక చిన్న కవిత వినిపించి, సెలవు తీసుకుంటాను.

تاریخ کی نظروں نے وہ دور بھی دیکھا ہے کہ لمحوں نے خطا کی، صدیوں نے سزا پائی۔

ఇప్పుడు మనం ఒక చిన్న తప్పు చేసినా, రాబోయే తరాలకు తీవ్ర నష్టంచేసిన వాళ్లమవుతామని దీని భావం. ప్రభుత్వం దీన్నొక హెచ్చరికగా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం-మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) : అధ్యక్షా, ఋతుపవనాల వైఫల్యం, రైతుల ఆత్మహత్యల అంశంపై మాట్లాడడానికి నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అందరం గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చిన వాళ్లమే. ఎన్నో ఇబ్బందులు

పడ్డవాళ్లమే. తెలంగాణలో వ్యవసాయం అంటే ఎంత కష్టముంటుందో తెలిసిన వాళ్లం. అందుగురించే ఎజెండాలో మిగతా అంశాలను పక్కన పెట్టి, రైతుల సమస్యల గురించి మనం ఈ రోజు ఇక్కడ చర్చిస్తున్నాము. ఉభయ సభలు జరిపే ఈ చర్చల గురించి రైతాంగం అంతా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నది. తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు ఎంతో గర్వంగా ఉన్నారు. మన తెలంగాణ బిడ్డ ఈ రోజు ముఖ్యమంత్రి అయినందుకు వారు సంతోషపడుతున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల వారు ఎంతో సంతృప్తిగా ఉన్నారు. ఏది ఏమైనప్పటికి కూడా మనం రాజకీయాల జోలికి పోకుండా, రైతాంగం గురించే మాట్లాడదాం. మన గౌరవ ఎల్.ఓ.పి.గారు కూడా అటువంటి మంచి మాటే చెప్పారు. అది పాటిస్తూ, నిన్నటి నుంచి నేను మధ్యలో ఒక్క మాట కూడా మాట్లాడ్డం లేదు.

నేను నిజాం కాలంలో పుట్టిన వాడిని. ఆ రోజులలో వ్యవసాయం తీరుతెన్నుల గురించి అధ్యయనం చేశాను. మా ఊరి పక్కనుంచి ఒక వాగు పారుతుండేది. ఆ వాగు వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉండేది. మంచి పంటలు పండేవి. ఆ తరువాత పరిస్థితులు మారిపోయాయి. నీటికి కరువు వచ్చింది. వ్యవసాయం ఇబ్బందిలో పడింది. ప్రజలు మా రాష్ట్రం మాకు కావాలని ప్రాణాలకు తెగించి పోరాటం చేశారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు దీనిని బంగారు తెలంగాణగా మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఒక పక్క రుతు పవనాల వైఫల్యం తీవ్రంగా ఉంది. ఇప్పటికి మూడు పంటలు పోయాయి. మూడు ఖరీఫ్‌ల్లో కూడా ఆశించిన వర్షాలు కురవలేదు. బోరు బావుల ద్వారా వ్యవసాయం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఆ నాటి కాలువలు, వాగులు ఈ రోజు కనిపించడం లేదు. అందుకు కారణం గత అర్వై సంవత్సరాల కాలంలో పాలకులు తీసుకున్న నిర్ణయాలు, వారి విధానాలే. వారి ప్రాధాన్యాలు వారు చూసుకున్నారు. తెలంగాణ ప్రాధాన్యం ఏమిటి, విత్తనాలు ఎలా ఉండాలి, ఎరువులు ఎలా ఉండాలి, రాష్ట్రం మొత్తం సస్యశ్యామలంగా మార్చడం ఎలా అనేటటువంటి విషయాల మీద మన ముఖ్యమంత్రిగారు అధ్యయనం చేస్తున్నారు. నంగునూర్ ప్రాంతంలో చెక్‌డామ్ నిర్మాణం జరగడం వల్ల రైతులు ఈ రోజు నీటికి కొరత లేకుండా, సాగు చేసుకుంటున్నారు.

వ్యవసాయ రంగం అనుకూలంగా మారే పరిస్థితులు క్రమంగా ఏర్పడుతున్నాయి. ముఖ్యమంత్రిగారికి తెలంగాణ ప్రాంతం పట్ల పూర్తి అవగాహన ఉండబట్టే, నీటి నిలవ కొరకు చెక్ డామ్‌ల నిర్మాణం జరుపుతూ, బోర్లన్నీ నీటితో నిండి ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ముఖ్యమంత్రికి ఈ ఆలోచన వచ్చిందో చెప్పగలరా ఫారూక్ భయ్యా? ఆయనకు ఈ ప్రాంతం మీద అవగాహన, అభిమానం ఉండబట్టే, మా కెసిఆర్ గారు ఈ పనిచేయగలిగారు. ప్రకృతి కరుణించక, వర్షాలు కురవక కొంచెం ఇబ్బందుల్లో ఉన్నాం. ఎవరు ఎంత అవహేళన చేసినప్పటికీ, విద్యుత్తు విషయంలో మన ముఖ్యమంత్రిగారు ఒక్కమాట కూడా మాట్లాడలేదు. చేసి చూపించారు. రెప్పపాటు సమయం కూడా కరెంటు పోకుండా, రైతులకి కరెంటు ఎంత అవసరమో ఆ మేరకు సరఫరా చేసి చూపించారు. వాళ్ల పంట నష్టపోకుండా, సంతృప్తికరంగా ఉన్నారు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారొచ్చి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేస్తుంటే, తెలంగాణ సస్యశ్యామలమవుతుందని ప్రజలు ఎన్నో కలలు కన్నారు. కాని ఆ నీళ్లు సీమాంధ్రకు తరలిపోయాయి. శ్రీశైలం ప్రాజెక్ట్‌ద్వారా పాలమూరు జిల్లాను గోదావరి జిల్లా మాదిరిగా అభివృద్ధి చేస్తాం, ఆ జిల్లాను నేను దత్తత తీసుకుంటాను అని ఒక ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. పాలమూరులో ఒక్క ఎకరంలోనైనా నీరు పారిందా అధ్యక్షా?

(అంతరాయం)

శ్రీ ఫారూక్ హుస్సేన్ : అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాను పాలమూరు అనడం ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ : హుస్సేన్ భాయ్, పాలమూరు అనేది మహబూబ్‌నగర వాసులు చాలా గర్వంగా చెప్పుకుంటున్నటువంటి పదం. ఒక వేళ పదం నిషేధించబడింది, మాట్లాడకూడదు అని మీరంటే, అది నేను తెలుసుకుని, ఇంకొకసారి సభలో ఆ పదం రాకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, సంస్కృతి, సంస్కారం ఉన్న వ్యక్తులం కాబట్టి, గౌరవ ఎల్.ఓ.పి.గారు మాట్లాడేందుకు లేచి నిలబడ్డారు కాబట్టి, నేను కూర్చుండి పోయాను. వారు కూర్చున్నారు కాబట్టి, తిరిగి నా ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నాను. ఈ రోజు కృష్ణానది పైన నిర్మాణం జరుపుకున్న శ్రీశైలం ప్రాజెక్టు ఏదైతే ఉందో, దానిద్వారా వచ్చే నీళ్లన్నీ రాయలసీమకు తరలిపోయాయి. రాజోలుబండ ద్వారానైనా మా పాలమూరుకు నీళ్లొస్తాయని ఆశిస్తే, బాంబులు పెట్టి పేల్చివేశారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : పాలమూరు అనే పదం మీద వారికి అభ్యంతరం ఉంది. మహబూబ్ నగర్ అనండి.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డిః రాజోలుబండని బాంబులుపెట్టి పేల్చివేశారు. మా నిజామాబాద్ జిల్లా ఒకప్పుడు నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా సస్యశ్యామలంగా ఉండేది. ఈ రోజు అది కూడా వట్టిపోయింది. చూద్దామన్నా చుక్కనీరు లేకుండా పోయింది. అలాగే మెదక్‌లో ఎటువంటి గొప్ప జలాశయాలున్నాయో మీకు తెలుసు అధ్యక్షా. ఈ రోజు ఒక్క ఎకరం కూడా కాలువ నీటికి నోచుకోలేదు. సింగూరు, మంజీరా నీటిని నగరానికి తరలించుకుపోతున్నారు. మరి రైతాంగం ఏమైపోవాలి? వర్షాభావ పరిస్థితుల వల్ల మెదక్ జిల్లా అట్టుడికిపోతున్నది. అటువంటి మెదక్‌ను సస్యశ్యామలంగా తీర్చిదిద్దడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు గత పదిహేను నెలలుగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో గమనించవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణలో ఎక్కువగా మెట్టభూములున్నాయి. రేగడి నేల, ఎర్ర నేల కొన్ని ప్రాంతాలలో ఉంది. ఎర్ర నేలలో విత్తనం వేస్తే, కొద్దిపాటి వర్షానికే పంటలు ఎండిపోయే పరిస్థితి. మొన్న ఖరీఫ్ వర్షాల వల్ల, రైతులు ఈ విధంగా నష్టాలపాలయ్యారు. అయినా మా తెలంగాణ రైతాంగం వ్యవసాయమే పరమావధిగా భావిస్తుంది. ఈ ప్రభుత్వం గత పదిహేను నెలలుగా తీసుకున్న చర్యలు మీకు తెలవనిది కాదు. మన గౌరవ ముఖ్యమంత్రిగారి మౌనాన్ని చాలా మంది తేలిగ్గా తీసుకుని, అవహేళన చేస్తూ వచ్చారు. వారు ఆ నిశ్శబ్దంలోంచే ఒక్కసారే కరెంటు కష్టాలను అధిగమించే విధంగా ఎవరూ ఊహించని రీతిగా, రాష్ట్ర ప్రజలకు కరెంటు కష్టం తెలియకుండా చేశారు. అందరినీ హర్షాతిరేకంలో ముంచెత్తుతూ, ఒక్క లిప్తపాటు కరెంటు పోనివ్వని విధంగా ప్రణాళికలకు వారు రూపకల్పన చేశారు అధ్యక్షా.

1.40 మ. మీ ముఖ్యమంత్రిగారికి ఎలా తీరుతుందని మిత్రులు షబ్బీర్ అలీగారు అంటున్నారు. అవునయ్యా, ఎలా తీరుతుంది మా ముఖ్యమంత్రికి? రాష్ట్ర రైతాంగాన్ని ఎలా ఆదుకోవాలని 24గంటలూ ఆలోచిస్తున్నపుడు ...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ .. మా ముఖ్యమంత్రి, మా ముఖ్యమంత్రి అని అంటున్నారు. ఆయన టిఆర్‌యస్ కి ముఖ్యమంత్రి కాదు, ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రి, మన ముఖ్యమంత్రి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః చాలా సంతోషం, ఆయన మన ముఖ్యమంత్రే. పరిపాలన చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒకసారి ఆలోచన చేద్దాం. ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టారు. లక్ష రూపాయల లోపున్న పంట రుణాలను మాఫీ చేశారు. 2014, జూన్ 2 నాడు మేము పరిపాలన చేపట్టాం. జూన్ 2, 2014 నుంచి మార్చి, 2015 వరకు మేము ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టాం. బడ్జెటు ఎలా ఉంటుందో, ఎంత రాబడి ఉంటుందో, ఖర్చు ఎంత ఉంటుందో మాకు అవగాహన లేదు ఆనాడు. అయినప్పటికీ ఆ సంవత్సరం పరిపాలన సంతృప్తికరంగా నిర్వహించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ఆరోజు రూ.90వేల కోట్ల బడ్జెటు ఉంటే దాంట్లో రూ.60వేల కోట్లు నాన్-ప్లాన్ క్రింద పెట్టాం. కేవలం రూ.30వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలి. రైతాంగాన్ని సంతృప్తి పరిచేలా కరెంటు ఎంత కష్టమైనా కొని తెచ్చిచ్చిన ఉదంతం మీకు తెలియంది కాదు. ఎంత డబ్బు ఖర్చవుతుందన్నది ఆలోచన చేయలేదు. కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్‌ల నుంచి ఎంతైనా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామనే మాట ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చెప్పాం. ఎప్పుడూ కూడా వెనుకంజ వేయలేదు. మా ప్రభుత్వంలో పైసలు లేవనే భావనను ప్రజల్లో రానీయలేదు. ధనిక రాష్ట్రమంటే తెలంగాణ రాష్ట్రం అనుకునేలా నడుస్తున్న ప్రభుత్వం ఇది. ఒక సంవత్సరంలోనే ఆ రకమైన ప్రభావం కల్పించాం. ఈరోజు ప్రజలు నా ప్రభుత్వం అనుకునేలా, ప్రభుత్వాన్ని ఓన్ చేసుకునే కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాం.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారు నాపేరు మాటిమాటికి తీసుకుంటున్నారు, చాలా సంతోషం. సుధాకర్ రెడ్డిగారు టీచర్, గురువుగారు. నామీద ప్రేమతో చెబుతున్నారు. అయితే వాస్తవాలకు భిన్నంగా చెబుతున్నారు. మీరే అన్నారు మాకు ఎక్స్‌పీరియన్స్ లేదని. ముఖ్యమంత్రిగారికి ఎక్స్‌పీరియన్స్ లేదా? ముఖ్యమంత్రిగారు గతంలో కేంద్ర మంత్రిగా, రాష్ట్రంలో మంత్రిగా పని చేయలేదా? అనుభవం లేకుండానే బడ్జెట్ పెట్టారా? ఎంత ఖర్చు పెట్టారో తెలుసా? 2014-15లో ...

(ఈదశలో అధికార పార్టీ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ ఛైర్మన్ః దయచేసి యల్ఓపి గారి వివరణ వినండి. యల్ఓపి గారు మాట్లాడుతున్నపుడు జోక్యం చేసుకోవద్దు. వారు మాట్లాడిన తర్వాత వివరణ ఇవ్వండి.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః 2014-15లో పది మాసాల కోసం పెట్టిన లక్ష కోట్ల ఓటాన్ ఎకౌంటు బడ్జెటులో వ్యవసాయానికి రూ.8432కోట్లు పెట్టారు, ఇది మొత్తం బడ్జెటులో 8.46శాతం. 2015-16 బడ్జెటులో రూ.8511కోట్లు (పన్నెండు

మాసాలకు)పెట్టారు, అంటే 7.29శాతం. 2014-15తో పోల్చి చూసినప్పుడు 2015-16లో 1.17శాతం తగ్గించారు. ఒకవైపు ఆయిల్‌సీడ్స్ మైనస్, over all agriculture sector - minus, foodgrains-minus. పెంచడానికి బదులు మీరు 2015-16లో 1.17శాతం బడ్జెట్ తగ్గించారు. రూ.4250కోట్లు డైరెక్టుగా లోన్స్‌కి పోయిన తర్వాత మిగిలిన రూ.4వేల కోట్లలో మీరు ఖర్చు పెట్టింది కేవలం రూ.513కోట్లు మాత్రమే. మిగతాది గత సంవత్సరం ల్యాప్స్ అయిపోయింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: షబ్బీర్ అలీ గారు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు కాబట్టి ల్యాప్స్ అయిన విషయంపై వారికి బాగా అవగాహన ఉంటుంది. ఆనాడు ఓటాన్ ఎకౌంటు బడ్జెటు జూన్ నుంచి మార్చి వరకు పెట్టాం. అప్పుడున్న బడ్జెటుకి అనుగుణంగా ఎలా ప్రణాళికలు రూపకల్పన చేయాలో చేసి ఒక్క పైసా కూడా దుర్వినియోగం గాకుండా చేశాం. షబ్బీర్ అలీ! గతంలో లాగా అనుకుంటివా ఇది? విచక్షణాత్మకంగా ఆలోచించి, ఏ పైస ఎక్కడ ఖర్చు పెడితే రైతాంగానికి ఉపయుక్తంగా ఉంటుందో ఆలోచించి ఖర్చు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్.

ఈ బడ్జెటులో ఎంత రాబడి ఉంటుందో తెలిసింది. మొన్న మూడు మాసాలకు సంబంధించిన క్వార్టర్‌లో చూశాం, తప్పకుండా ఇంత రాబడి వస్తుందనే నమ్మకం, భరోసా కలిగింది. ఆ భరోసాతో రేపు మా ముఖ్యమంత్రిగారు చేసే ప్రకటన వింటే నువ్వు ఆశ్చర్యపోతావ్ షబ్బీర్ అలీ. ఇక ఎలా ఉంటుందో చూడు . ఆ రకమైన విధానాలతో రైతాంగమంతా సంతృప్తికరంగా ఉండేలా కార్యక్రమాలు చేస్తాం. రైతాంగం ఇంత ఇబ్బందుల్లో ఉంటే ముఖ్యమంత్రి గారి నోట్లోంచి మాటలు రావడం లేదని షబ్బీర్ అలీ గారు అంటున్నారు. మౌనం, యుద్ధం – ఈ రెండు అస్త్రాలు ఎలా ఉంటాయనుకుంటున్నావ్? వాటిని ఎప్పుడు ఉపయోగించాలో అప్పుడు ఉపయోగిస్తే వాటి విలువ తెలుస్తుంది. ఆ విషయం తెలిసిన వాడు మా ముఖ్యమంత్రి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ విషయాలపై మా ముఖ్యమంత్రిగారికి అనుభవం వచ్చింది. అధ్యక్షా, ఈసందర్భంగా ఒక సూక్తి జ్ఞాపకం వస్తోంది. '' శంతిన వర్షతి గర్జతి – వర్షతి వర్షాతు నిస్సనోమేఘః '' అంటే శరత్ కాల మేఘం గర్జిస్తుందే తప్ప వర్షించదు, వర్షాకాల మేఘం వర్షిస్తుందే తప్ప గర్జించదు . మా ముఖ్యమంత్రిగారు ఎప్పుడు గర్జించాలో అప్పుడు గర్జిస్తారు. గర్జించే రోజు వచ్చింది. ఈరోజు గర్జిస్తున్నాడు, ఏవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్క కార్యక్రమం చేస్తున్నామో చెబుతున్నారు. కార్యశూరులకు, క్రియా శూన్యులకు తేడా ఏమిటో మీరు గమనించాలి. మేమంతా కార్యశూరులం, మీరంతా క్రియాశూన్యులు. మీకు మాకు అదే తేడా. ఈ తేడాను మీరంతా గమనించాలి. క్రియాశూరులు సమయం, సందర్భాన్ని చూసి స్పందిస్తారు. అది తెలిసిన మహనీయుడు మా కెసిఆర్.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: ముఖ్యమంత్రిగారు ఎంత గర్జిస్తారో గర్జించనీయండి. ఆయనకు దండం పెడుతున్నాం, రైతులకు దండం పెడుతున్నాం, ఆత్మహత్యలు చేసుకోకూడదనే చెబుతున్నాం. ఇక్కడేమైనా మహాభారత యుద్ధం జరుగుతోందా? మాతో యుద్ధానికి దిగుతారా సుధాకర్ రెడ్డి గారూ? ఇదేమైనా కురుక్షేత్ర సంగ్రామమా? ఇది రైతులకు భరోసా ఇచ్చే సభ. మీరు సూచనలు చేయండి. మీ ముఖ్యమంత్రి గారు గద తీసుకొని వస్తే మేమేమీ తక్కువ కాదు. ఆ గదను ఎలా కొట్టాలో మాకు కూడా తెలుసు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: గత 15 మాసాల కాలంలో మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఒకసారి సమీక్షిద్దాం. ఒకటి– పంట రుణాల మాఫీ గురించి ఇప్పటి వరకు రూ.8330కోట్లు ఇచ్చాం. ఇదే షబ్బీర్ అలీ గారు అన్నారు, మొత్తం ఒకేసారి పెడితే అభివృద్ధి కార్యక్రమాలు ఏమి చేస్తారన్నారు. ఏమయ్యా, ముఖ్యమంత్రి గారి అనుభవం ఎక్కడికి పోయిందన్నారు. అలా చేయకుండా, అనుభవాన్ని రంగరించుకున్న ముఖ్యమంత్రి గారు కాబట్టి ఎలా ఖర్చు పెట్టాలో తెలిసిన వ్యక్తి కాబట్టి దేనికి తగినట్లుగా దానికి ప్రణాళిక రూపకల్పన చేశారు. వ్యవసాయశాఖా మంత్రిగారి స్టేటుమెంటులో చాలా స్పష్టంగా ఉంది. ఏదైతే బకాయిలున్నాయో అవన్నీ కూడా ఏకమొత్తంగా చెల్లిస్తామనే మాట చెప్పారు. పోచారం శ్రీనివాసరెడ్డి గారు స్వయంగా రైతు కుటుంబం నుంచి వచ్చినవారు. ఆ రైతులకు భరోసా ఇవ్వాలనే సంకల్పంతో మీరు కోరక ముందే మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు. ఏవైతే బకాయిలున్నాయో ఏకమొత్తంగా వాటిని పరిష్కారం చేస్తామనే మాట చెప్పారు.

రెండు – నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైవచ్చిన రామచంద్రరావు గారు కూడా ఇంతకు ముందు మాట్లాడారు. ఆల్ పార్టీ డెలిగేషన్ తీసుకుని వెళ్లి ప్రధానమంత్రి గారిని కలుద్దామన్నారు. వారి నేతృ త్వంలోనే ఢిల్లీకి పోదాం, మేము కూడా వస్తాం. ఎందుకంటే విపక్ష కొట్టొచ్చినట్లుగా కనబడుతోంది. రామచంద్రరావు గారూ, మీరొచ్చారు కాబట్టి మాకు భరోసా దక్కింది. అందరమూ వెళ్లి ప్రధాన మంత్రి గారిని కలుద్దాం. ఈరోజు వ్యవసాయదారుల కళ్లల్లోంచి రక్తం వస్తోంది. మా మెదక్ జిల్లాలో 13శాతం ప్రీమియం తీసుకుంటున్నారు.

మొక్కజొన్న వేసినా 13శాతం ప్రీమియం తీసుకుంటున్నారు. ఏపంట వేసినా 13శాతం ప్రీమియం తీసుకుంటున్నారు. మా రైతులు ఆశాజీవులు. పత్తి మీదైతే ఎక్కువ పైసలు వస్తాయని బ్యాంకర్ చెబుతున్నాడు. మారైతుకి ఏమైనా తెలుసా? ఎంత వడ్డీ అవుతుందో తెలియదు. వాళ్లు చెప్పినట్లు Form మీద సంతకం పెడుతున్నాడు. సంతకం పెట్టిన పుణ్యానికి మీరు చేసే పనేమిటి రామచంద్రరావు గారూ? మీ నాబార్డుని అడగండి, మీ బ్యాంకర్స్‌ని అడగండి, మీ రిజర్వ్ బ్యాంకుని అడగండి. 13శాతం ప్రీమియంతో రూ.150కోట్లు నా రైతుల నుండి దోచుకపోయారు. దానికి గాను నా రైతాంగానికి రూ.20కోట్లు కూడా ఇచ్చింది లేదు. కాబట్టి మీ ప్రధానమంత్రికి నివేదించాలి. మెట్ట ప్రాంతాలలో వ్యవసాయం చేయడమే గగనంగా ఉంది. తెలంగాణ రైతాంగం ఘోస పడుతున్నారు. ప్రీమియం మాఫీ చేసి మాకు లాభం జరిగేలా చేయమని రామచంద్రరావు గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రతి మూడు నెలలకు ఒకసారి యస్‌యల్‌బిసి మీటింగులు జరుగుతాయి. జిల్లాల్లో కూడా జరుగుతాయి. జిల్లాల్లో బ్యాంకర్స్‌ని చూస్తే చాలా బాధ కలుగుతుంది. ఒక్కొక్క బ్యాంకు అఛీవ్‌మెంటు రేటు ఎంత అని అడిగితే – ఒకాయన రెండు శాతం అంటాడు, ఇంకొకాయన నాలుగు శాతం అంటాడు, మరొకాయన ఎనిమిది శాతం అంటాడు. మాఫీకి ఇచ్చిన నిధులు కూడా ఇంత వరకు బ్యాంకు ఖాతాలో జమ చేయడం లేదంటే మీ బ్యాంకర్స్ పని తీరు ఎలా ఉందో గమనించాలని కోరుతున్నాను. మేము ఎన్ని ఆదేశాలు ఇచ్చినా వాటిని బేఖాతరు చేస్తున్నారు. రామచంద్రరావు గారిని మరీమరీ కోరుతున్నాను, Prime Minister should take initiative. బ్యాంకర్స్‌తో సమావేశాలు పెట్టాలి, మీ ఫైనాన్స్ మినిస్టర్‌ని అడగాలి. బ్యాంకర్స్‌తో సమావేశం పెట్టి అఛీవ్‌మెంటు ఎంతన్నది ఒక్కొక్క బ్యాంకు వారీగా ఎంత మంది రైతులను ఆదుకుంటున్నారో వివరాలు స్పష్టంగా ఉండాలి.

అధ్యక్షా, నా చిన్నప్పుడు మిరప, పొగాకు పంటలు వేసుకునే వాళ్లం. జొన్నలు పండించాం, నువ్వులు పండించుకునే వాళ్లం. వర్షాకాలం వచ్చిందంటే పప్పు దినుసులు పండించే వాళ్లం. మినుములు, కందులు, పెసలు వేసుకునే వాళ్లం. అలాంటిది ఇప్పుడు పరిస్థితి గ్రామాలలో ఎలా ఉంది? ఆ పరిస్థితులు ఎక్కడా కనబడడం లేదు. తిరిగి పూర్వ వైభవం తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి ప్రణాళికలకు ముఖ్యమంత్రి గారు రూపకల్పన చేస్తున్నారు. కేవలం పంట రుణాల మాఫీయే గాకుండా విత్తనాలను అందుబాటులో పెడుతున్నాం. సభ్యులు ఫరూక్ గారు మాట్లాడుతూ – పౌల్ట్రీ పరిశ్రమకు మీరు ఏవిధంగా ఉపయోగం చేశారో చెప్పాలన్నారు. రెండు శాతం సబ్సిడీ ఇచ్చి పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకోవడం జరిగింది. పాడి పరిశ్రమ గురించి మీకు తెలియంది కాదు. విజయ డెయిరీకి లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం . ఇవన్నీ వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న పరిశ్రమలు కావా? చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం వ్యవసాయ రంగం క్రిందకే వస్తుంది. జలాశయాల పునరుద్ధరణ కార్యక్రమం జరుగుతోంది. ఎన్నో కార్యక్రమాలు బడ్జెటులో పెడుతున్నాం, ఏ పైసా ఖర్చు పెట్టినా వ్యవసాయదారుల కొరకే ఖర్చు పెడుతున్నాం తప్ప ఎక్కడా కూడా దళారీ వ్యవస్థని ప్రోత్సహించిన ఉదంతం లేదు. మీరు కూడా గమనిస్తున్నారు, పరిపాలనలో చాలా మార్పు కనిపిస్తోంది. కొత్త ఒరవడిలో పరిపాలన సాగుతోందని ప్రజల్లో వినబడుతోంది. ఇది నా ప్రభుత్వమనే భావన బలపడుతోంది. సంక్షేమ రంగం చూస్తే – గ్రామంలో రెండు వందల కుటుంబాలుంటే వంద కుటుంబాలను సంక్షేమం క్రింద ఆదుకుంటున్నాం. నెలకి వెయ్యి రూపాయల చొప్పున వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నాం, వికలాంగులకు, బీడీ కార్మికులకు పింఛన్లు ఇస్తున్నాం. ఎలా ఆదుకోవాలో అలా ఆదుకుంటున్నాం. పెద్దలు షబ్బీర్ అలీ గారు కొన్ని సూచనలు చేశారు, దానికి సంతృప్తి పడుతున్నాం. 2014, జూన్ నుంచి బకాయిలు మాఫీ చేయాలని కోరారు, చనిపోయిన కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కోరారు. మంత్రిగారు దానికి ఒప్పుకున్నారు, వారికి తగినటువంటి పరిహారం చెల్లిస్తాం.

నిర్దిష్టంగా ఇప్పటికే బాగా ఆలోచన చేసి బ్యాంకర్స్‌కి ఎప్పటికప్పుడు పకడ్బందీగా యస్‌యల్‌బిసి సమావేశాలలో వ్యూహాలను అందిస్తున్నాం. ఆత్మహత్యలు ప్రభుత్వ బాధ్యత అనే మాట చెప్పారు. ఫారూక్ హుస్సేన్ గారు కూడా అదే మాట అంటున్నారు. మా ముఖ్యమంత్రి గారు ఇదే హాల్‌లో మాట్లాడుతూ–అందరమూ కలిసికట్టుగా బంగారు తెలంగాణని సాధిద్దామన్నారు. కొత్త రాష్ట్రం ఏర్పడింది, కొత్త ఒరవడిలో పరిపాలన జరుగుతుంది, కలిసికట్టుగా ఎలా అభివృద్ధి చేసుకోవాలో సూచనలు ఇవ్వమని కోరారు. కానీ డే వన్ నుంచి మీరు చేస్తున్నదేమిటి? ఏదన్నా చేద్దామంటే అది కాదంటిరి. రంధ్రాన్వేషణతో మాట్లాడుతున్నారే తప్ప నిర్మాణాత్మకంగా ఎప్పుడైనా సూచనలు చేశారా? విమర్శించడమే మా ధ్యేయమన్నట్లుగా కొన్ని పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ముఖ్యమంత్రి గారిని ప్రోత్సహిస్తూ ఈవిధంగా

కార్యక్రమాలు చేద్దామని ఎప్పుడైనా చెప్పారా? ఇంత సుదీర్ఘంగా రెండు రోజుల నుం। రెండు సభలలో చర్చిస్తున్నా కూడా నిన్న వరంగల్ నుంచి ఒక రైతు వచ్చి ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఉంది. ఇంకా ఏమి చేస్తే బాగుంటుందో మనం ఆలోచన చేద్దాం. దాని మీద అధ్యయనం చేద్దాం. మేము సిద్ధంగా ఉన్నాం. మా ముఖ్యమంత్రిగారు పలు పర్యాయాలు రిక్వెస్ట్ చేశారు. మీకు అన్ని విషయాల మీద అవగాహన ఉంది కాబట్టి నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వమని కోరుతున్నాను. మీ సూచనలను స్వీకరిస్తాం . ఈ వేదిక ద్వారా రైతులను ఒకటే కోరుతున్నాను. రైతులారా! మన కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇక మన ప్రభుత్వమనే మాట రావాలి. ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా రైతుల సంక్షేమం కొరకే ఖర్చు పెడుతున్నాం కాబట్టి మీరు ఈవిధంగా ఆత్మహత్యలు చేసుకోకూడదు. ఈ సంవత్సరం కావచ్చు, పోయిన సంవత్సరం కావచ్చు, వర్షాభావ పరిస్థితుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న మాట వాస్తవం. ముందు ఉన్నది బంగారు భవిష్యత్తు కాబట్టి దాని గురించి ఆలోచన చేయాలి. మీరు ఆవిధంగా ఆలోచించకుండా, భవిష్యత్తు అంతా మాదే అనే రీతిగా రైతాంగం ఆలోచన చేయాలని కోరుతున్నాను. రైతాంగానికి బృహత్తరమైన కార్యక్రమం ఉంది. ఈ రాష్ట్రంలో రైతులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది. మన తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉండేలా ప్రణాళికల రూపకల్పన జరిగే అవకాశం ఉంటుందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను, జై తెలంగాణ.

మిస్టర్ ఛైర్మన్: రెండు రోజులుగా తెలంగాణ రైతుల సమస్యల మీద జరుగుతున్న చర్చలో శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు గారు పాల్గొని ఈరోజు చర్చని ముగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: సార్, ఇప్పటికే మధ్యాహ్నం రెండు గంటలైంది. ఈరోజుకి సభని వాయిదా వేయండి. ఈరోజు మంత్రిగారు కానీ, ముఖ్యమంత్రి గారు కానీ ఈ సభలో రిప్లై ఇస్తున్నారా?

మిస్టర్ ఛైర్మన్: రిప్లై రేపు ఉదయం ఉంటుంది. జరిగిన చర్చల సారాంశాన్ని మంత్రులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళతారు. వారు రేపు ఉదయం సభకి వచ్చి రిప్లై ఇస్తారు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: రేపు మంత్రిగారు రిప్లై ఇచ్చే ముందు మా సభ్యునికి అవకాశం ఇవ్వండి. ఇప్పటికే మధ్యాహ్నం రెండు గంటలైంది.

మిస్టర్ ఛైర్మన్: అంత సమయం లేదు.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు(ఉపాధ్యాయ నియోజకవర్గం-హైదరాబాద్): మా యల్ఓపి గారు సాంప్రదాయం చెబుతున్నారు. స్టేట్మెంటు ఇచ్చే ముందు కన్క్లూజన్ ఉంటుంది. ఆ సాంప్రదాయం ప్రకారం పోదాం, లాస్ట్ టైమ్ కూడా అలాగే జరిగింది.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : ఆల్రెడీ మధ్యాహ్నం రెండు గంటలైంది. రిప్లై రేపు ఉంటుందని అంటున్నారు. రేపు రిప్లైకి ముందు కొంత సమయం ఇవ్వండి, మా సభ్యుడు మాట్లాడతారు.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: మాకు రేపు అవకాశం ఇవ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్: రేపు చర్చ కొనసాగదు. ఈరోజు చర్చని ముగించి రేపు రిప్లై ఇస్తారు. ఒకవేళ రిప్లై ఇచ్చే ముందు ఇంకా మాట్లాడేది ఉంటే నేను యల్ఓపి గారితో రెండు నిముషాలు మాట్లాడిస్తాను.

2.00 మ.

శ్రీ ఎన్. రామచంద్ర రావు(పట్టభద్రుల నియోజకవర్గం-మహబూబ్నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, ఉదయం నుండి కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడిన సందర్భంలో, కేంద్ర ప్రభుత్వ విషయాన్ని ప్రస్తావించారు. ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు సుధాకర రెడ్డి గారు అట్లాగే నిన్న మాట్లాడిన ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఒక డెలిగేషన్ను ప్రధానమంత్రిగారి వద్దకు తీసుకువెళదామని చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని కూడా నేను మా పార్టీ క్యాడర్కు చెప్పాను. తప్పకుండా ఆ విషయంలో మేము సహకరిస్తాము. తెలంగాణా రైతాంగం కోసం భారతీయ జనతా పార్టీ సభ్యులు, కేంద్రప్రభుత్వం సహకారం పూర్తిగా ఉంటుందని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను.

అయితే, నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమును మొన్ననే కేంద్ర ప్రభుత్వం లాంచ్ చేయడం జరిగింది. దానిమీద ప్రధానమంత్రి గారు చాలా సీరియస్గా ఉన్నారు. ఈ సంవత్సరమే దానిని ప్రారంభించే అవకాశాలున్నాయి. కాబట్టి ఆ స్కీముని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన తరువాత దానిపై పబ్లిసిటీ చేయవలసిన బాధ్యత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. ఖచ్చితంగా మన తెలంగాణా రైతాంగాన్ని క్రాప్ ఇన్సూరెన్స్ స్కీము పరిధిలోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ మధ్యనే మొదలుపెట్టిన 'అటల్ బీమా యోజన' క్రింద ఏడాదికి రూ.12/- సంవత్సరానికి కడితే రెండు లక్షలు ఇన్సూరెన్స్ రావడం వంటివన్నీ రైతులు వారి కుటుంబాలు వినియోగించుకోవడానికి పనికి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని

కోరుతున్నాను. ఈ అటల్ బీమా యోజన కింద యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ స్కీముని రైతాంగం చేత కట్టించే ఏర్పాటు రాష్ట్రప్రభుత్వం చేయాలి. ప్రతీదీ కూడా కేంద్రప్రభుత్వ తప్పిదమే అనే కోణంలో చూపిస్తున్నారు. అది పొరపాటు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రప్రభుత్వం లాగానే కొత్త ప్రభుత్వం. తెలంగాణా రాష్ట్రానికి ఎంతవరకూ సహాయం చేయాలో అంతవరకూ కేంద్రప్రభుత్వం చేస్తుంది. దామరచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వారం, పది రోజులలోనే ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది.

ఆ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రిగారే శాసనసభలో తెలియజేయడం జరిగింది. మహబూబ్‌నగర్, రామగుండంలలో సోలార్, థర్మల్ ప్రాజెక్టులను కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్ గారు మంజూరు చేశారు. విద్యుత్తు విషయంలో కూడా పీయూష్ గోయల్‌గారు సంతోషపడ్డారని ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసిన తరువాత వారి సంతోషం ప్రకటించారని చెప్పారు. కొన్ని చిన్న చిన్న లోపాలున్నాయి. వాటిని అధిగమిద్దాము.

అయితే, నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, హిందీలో ఒక సామెత చెప్పారు.

ہمارے لیڈر آف اپوزیشن شبیر بھائی نے کہا کہ ناچنے نہیں آیا تو آنگن ٹیڑھا۔

అందుకని ఇక్కడ ఇంతకుముందు ఎమ్ఐఎమ్ సభ్యులు కూడా మాట్లాడారు. Don't play blame game. మనం ఒకసీరియస్ టాపిక్ మీద మాట్లాడుతున్నాము. రైతుల ఆత్మహత్యలను ఏ విధంగా నివారించాలనే విషయాల మీద మాట్లాడుతున్నాము. దానికి వీళ్ల కారణం, వాళ్ల కారణం అని కాకుండా concrete suggestions ఇస్తే బాగుంటుంది. కేంద్రం కూడా తప్పకుండా తెలంగాణా రైతాంగానికి, తెలంగాణా రాష్ట్రానికి అవసరమైన సహాయం అందిస్తుందని తెలియచేస్తున్నాను. క్రాఫ్ ఇన్సూరెన్స్‌కి సంబంధించినటువంటి కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలను నేను త్వరలోనే సభలో తెలియజేస్తాను. అయితే, వీటి గురించి పబ్లిసిటీ కూడా తీసుకురావాలి. సంచార వాహనాల ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ పంటల గురించి వివరించాల్సిన అవసరం ఉంది. మహారాష్ట్రలో కూడా మన రాష్ట్రానికి ఉన్న భౌగోళిక పరిస్థితులే ఉన్నాయి. వానలు పడక బోర్లు ఎండిపోయిన ప్రాంతాలలో రైతులకు రూ.2లక్షలు ఇచ్చి రెయిన్ హార్వెస్టింగ్ కోసం రెయిన్ ఫెడ్ ఏరియాని క్రియేట్ చేస్తున్నారు. అందులో నీరు కొద్దిగా చేరినా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెయిన్ ఫెడ్, వాటర్ షెడ్ కార్యక్రమాలను మనం కూడా అమలు పరిస్తే మన రైతాంగానికి కూడా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది. రైతాంగం ప్రీమియం ద్వారా రూ.150కోట్లు చెల్లించింది. ఈ కష్టకాలంలో రూ.22 కోట్లు మాత్రమే వాపసు వచ్చింది. ముందు ఆ కార్యక్రమం చేయించండి. తరువాత మిగిలిన కార్యక్రమమేమిటనేది అందరం కలిసి ప్లాన్ చేద్దాము. వెనుకబడిన తెలంగాణాకి స్పెషల్ ప్యాకేజి యు.పి.ఎ ప్రభుత్వం రూ.72,000కోట్లు ఏదైతే ఇచ్చిందో దాని మాదిరిగా దేశ వ్యాప్తంగా ఒక లక్ష కోట్లు ఇచ్చే విధంగా చేసి అందులో మన రాష్ట్రానికి రూ.20,000కోట్లు మంజూరు చేసేవిధంగా తమరు అనుమతిస్తే, ముఖ్యమంత్రిగారి సమక్షంలో రిజల్యూషన్‌ను చేపడుదాము. అందరం కలిసి పోరాడుదాము. ఆ రకంగా రాష్ట్రాన్ని పెద్దన్నగా కేంద్రం ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర రావు : అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మొన్న ఎల్‌ఓపి గారు సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టినప్పుడు మీరు అంగీకరించినందుకు, నేను మా పార్టీ తరపున అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అధ్యక్షా, కొత్త రాష్ట్రం, కొత్త ముఖ్యమంత్రి, కొత్త విధానాలు, కొత్త ఆలోచనలు ఉన్నాయి. ఈ తెలంగాణ రాష్ట్రం కోసం మనందరం దాదాపు 40, 50 సంవత్సరాలు పోరాడాము. మన రాష్ట్రం వచ్చిన తరువాత మన బిడ్డలు బాగుండాలని, వారి భవిష్యత్తు బాగుండాలని పార్టీలకతీతంగా మనమందరం పోరాడాము.

అధ్యక్షా, ఈ సందర్భంగా మిమ్మల్ని మరొకసారి అభినందిస్తున్నాను. ఆనాడు ఉద్యమ నాయకులుగా సకల జనుల సమ్మె సందర్భంలో తమరు కీలక పాత్ర వహించారు. ఆ తరువాతనే ఉద్యమానికి కొంచెం ఊపు, మార్పు వచ్చింది. ఆ నాడున్న భయంకరమైన పరిస్థితి ఏమిటంటే, వందమంది పోలీసులు మీ పైన దౌర్జన్యం చేసి లాఠీలకు పని చెప్పారు. మీరు దెబ్బలతో హాస్పిటల్‌లో కూడా జాయిన్ అయిన సందర్భాన్ని నేను గుర్తు చేస్తున్నాను. మా పార్టీలో ఉన్న తెలంగాణ నాయకులందరూ, ఎమ్‌పిలు, ఎమ్ఎల్ఏలు అందరమూ ప్రత్యేక తెలంగాణా కావాలని కోరుకున్నాము.

తెలంగాణా రావడంలో కీలకమైన పాత్ర వహించిన శ్రీమతి సోనియాగాంధీ గారి పేరు తప్పకుండా ఈ రోజు మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ తరపున

కేవలం ఇద్దరే ఎమ్‌పిలు ఉన్నారు. కేవలం వారిద్దరివల్ల అక్కడ సాధ్యమయ్యే పరిస్థితి లేదు. అధ్యక్షా, ఆ రోజు యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు వేరే పార్టీ వాళ్లందరినీ పిలిపించి వాళ్లతో మాట్లాడి, ఒప్పించి ప్రత్యేక తెలంగాణాను తీసుకురావడం జరిగింది. మనమందరం మన గుండె మీద చేయి వేసుకొని ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుందాము. ఎందుకోసం మనం తెలంగాణా తెచ్చుకున్నాము, మనకెందుకు నష్టం జరిగింది, మన డిమాండ్ ఏమిటి? ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మనకు ఏ విధంగా నష్టం జరిగింది అనేది ఆలోచించుకోవాలి. వాస్తవానికి కొన్ని నష్టాలు జరిగాయి. కేటాయింపులలో, అభివృద్ధిలో, పిల్లల అడ్మిషన్స్‌లో నష్టం జరిగింది. కాబట్టి తెలంగాణా రావాలి, మన నిధులు రావాలి, మన ముఖ్యమంత్రి రావాలి, మన రాష్ట్రం సస్యశ్యామలం కావాలి, మన రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శం కావాలని ఆనాడు కలలు కన్నాము. కానీ, ఈ రోజు పరిస్థితి ఏమయింది? ఈ నాడు రైతన్న పరిస్థితి ఏమిటి? ఒకరు కాదు, ఇద్దరు కాదు, ఒక జిల్లా కాదు రెండు జిల్లాలు కాదు 9 జిల్లాలలో దాదాపు 1500 మంది రైతన్నలు రోజూ ఎక్కడో ఒకచోట ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఎన్నికలప్పుడు టిఆర్‌ఎస్ పార్టీ అనేకవాగ్దానాలు చేసింది. ఒకటి కాదు, రెండు కాదు ఎన్నో వాగ్దానాలు చేసింది. ఆనాడు మీ మానిఫెస్టోలో కూడా ముఖ్యమంత్రి టిఆర్‌ఎస్ పార్టీ నాయకుడిగా పదే పదే "రైతు సోదరులారా, మేము ఋణమాఫీ చేస్తాం, ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదు, మేము కడతామని" ఎన్నో ఉపన్యాసాలలో చెప్పారు. ఎలక్షన్లలో ఇంకా ఎన్నో విషయాలు చెప్పారు. ఆ మాటకు వస్తే, తెలంగాణాకు ఒక దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామన్నారు, మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ అన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి రైతుల సమస్యల మీద మాట్లాడండి.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర రావు : ఎన్నికల్లో మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ప్రజలను మోసం చేశారు.

(అంతరాయం)

ఎలక్షన్ మ్యానిఫెస్టోలో రైతులకు ఋణమాఫీ చేస్తామని వాగ్దానం చేశారా లేదా? రైతుల రుణమాఫీని వాయిదా పద్ధతుల్లో చేస్తామని చెప్పారా?

(అంతరాయం)

శ్రీ కె.లక్ష్మారెడ్డి : రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ముఖ్యమంత్రిగారు ఉభయసభలలోనూ చర్చ పెట్టారు. ఆ చర్చ జరుగుతోంది. దాని గురించి మాట్లాడకుండా, పాత రాజకీయాలు మాట్లాడితే బాగుండదు. దయచేసి రైతు సమస్యలపైన మాట్లాడండి. రెండు సభలలోనూ రైతుల మీద చాలా సీరియస్‌గా చర్చ జరుగుతోంది. కాబట్టి సభ్యులు దానిమీదే మాట్లాడితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : రెండు సభలలో రైతుల సమస్యల మీద చర్చ జరుగుతోంది. ఇంతకుముందు అధికార పక్ష సభ్యులు మాట్లాడుతూ, 60 సంవత్సరాల చరిత్ర చదివి వినిపించారు. గతంలో కెసిఆర్ గారు ఒక దళిత నాయకుడిని ముఖ్యమంత్రిగా చేస్తానని చెప్పింది వాస్తవమా, కాదా! ఆ వాస్తవ విషయాన్ని చెప్పడం కూడా తప్పని అంటే ఎలా? మాట్లాడేటప్పుడు కొన్ని విషయాలు అలా వస్తాయి. ఒక దళిత నాయకుడు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన మాటను అడగడం తప్పా.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ప్రభాకర్ గారూ! మీరు రైతుల సమస్యల గురించి ప్రస్తావించండి. అందుకు సూచనలు ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర రావు : సార్, ఇది కంక్లూడింగ్ స్పీచ్ కాబట్టి, సభ్యులు చెప్పిన దానికి మా పార్టీ పరంగా మేము చేసిందేమిటో కూడా చెప్పడానికి మాకు అధికారం ఉంది. ఇందులో రాజకీయమేమీ లేదు.

మిస్టర్ ఛైర్మన్: రైతుల సమస్యలు మాట్లాడడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించుకున్నాము.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర రావు : పాలకవర్గంలోని సభ్యులు మాట్లాడినప్పుడు మా ముఖ్యమంత్రి, మా ముఖ్యమంత్రి, మా అభివృద్ధి, మా అభివృద్ధి అన్నారు. ఏం అభివృద్ధి జరిగింది అధ్యక్షా? రైతులు చనిపోవడం అభివృద్ధి అవుతుందా? ఆత్మహత్యలు చేసుకోవడం అభివృద్ధా అధ్యక్షా? పిల్లలు ఉద్యోగాలు లేక రోడ్లపైన పడుతున్నారు. అదేనా అభివృద్ధి? ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్నారు. ఏం అభివృద్ధి చేశారో నాకర్థం కావడం లేదు.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : 16 నెలల్లో ఎన్ని చేయాలో అన్ని చేసి చూపించారు.

శ్రీ ఎమ్.ఎస్.ప్రభాకర రావు : అధ్యక్షా, వారిది కొత్త పార్టీ, వారు ఇప్పుడిప్పుడే అధికారంలోకి వచ్చారు. మా పార్టీకి ఒక చరిత్ర ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటిదాకా మాకంటూ ఒక చరిత్ర ఉంది. మొదటి పంచవర్ష ప్రణాళిక నుండి 12వ పంచవర్ష ప్రణాళిక

వరకూ చూస్తే, ఫుడ్ సెక్యూరిటీ తీసుకువచ్చింది మా నాయకులే. జవహర్‌లాల్‌నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియా గాంధీ రైతాంగం గురించి ఎన్నో ప్రణాళికలు చేపట్టారు. అది చెప్పడం పాపమా? దేశంలో రూ.72వేల కోట్లతో ఆనాటి యుపిఎ ప్రభుత్వం మొత్తం ఒకే సారి మాఫీ చేసింది. అది చేయడం పాపమా? మేము చేసింది చెప్పి సూచనలు ఇచ్చాము. మా ఎల్‌పి గారు మాట్లాడారు, ఇతర సభ్యులు మాట్లాడి మంచి సూచనలు ఇచ్చారు.

కానీ, నేను చెప్పేదేమంటే, ప్రభుత్వం చెబుతున్నది ఒకటి, చేస్తున్నది మరొకటి. పెద్ద ఎత్తున రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, ఇంకా మౌనంగా ఉండడం ఎంతవరకు సమంజసం? ఈ రోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఒక సంవత్సరం క్రితం తీసుకుని ఉంటే, ఇంత నష్టం జరగకపోయేది కదా! ఇప్పుడు మనకు ఎంత నష్టం జరగాలో అంతా జరిగిపోయింది. సంవత్సరం క్రితం కాంగ్రెస్ పార్టీ సభలో, బయట, మీడియాలో ఇదే విషయాన్ని పదే పదే హెచ్చరించి అయ్యా, జాగ్రత్త పడండి, రైతాంగం సంక్షోభంలో ఉంది, దీనిని సీరియస్‌గా తీసుకోండి అని ఆనాడేమేము చెప్పాము. కానీ, ఆనాడు మమ్మల్ని వీళ్లు రాజకీయం చేస్తున్నారు, రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతున్నారని అనుకుని మా మాట లెక్కపెట్టలేదు. చివరికి సంవత్సరం క్రితం మేము ఏదైతే చెప్పామో, అదే జరుగుతోంది. ఇప్పుడు తీసుకున్న నిర్ణయం అప్పుడే తీసుకుని ఉంటే ఇన్ని ఆత్మహత్యలు జరగకపోయేవి. ఇంతమందిని నష్టపోయేవారము కాదు. ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా కేసిఆర్ గారు "ఎద్దు ఏడ్చిన చోట వ్యవసాయం సాగదు, రైతు ఏడ్చిన చోట రాజ్యం నిలవదు" అని చెప్పారు. కానీ, ఈ రోజు ఎద్దు ఏడుస్తోంది, రైతు ఏడుస్తున్నాడు. అమాయక జంతువులు అవి గర్జించలేవు, అమాయక రైతులు మాట్లాడలేరు, తిరగబడలేరు. అధ్యక్షా, మరి వాళ్లను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదా, లేదా? వాళ్లందరికీ మనం ప్రాతినిధ్యం వహిస్తున్నాము. It is the responsibility of the State Government. ఈ సందర్భంగా నేను ఈ విషయాన్ని చెప్పక తప్పదు. ఈ నిర్ణయాలు తీసుకోవడానికి ఏదైతే ఆలస్యం చేస్తున్నారో అందులో the Government has totally failed. ఈ నిర్ణయం ముందే తీసుకుని ఉండవలసింది. సభలు పెట్టవలసింది. పెట్టలేదు. సమీక్షలు జరపవలసింది. కానీ, జరుపలేదు. బ్యాంకర్స్ మీటింగ్స్‌ని సీరియస్‌గా తీసుకోలేదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీ అభిప్రాయాలు మీరు చెప్పారు. వారి పార్టీ తరఫున వారి అభిప్రాయాల్ని చెప్పనివ్వండి.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ రావు : మీరు చెప్పే సమాధానంలో చెప్పండి మేము అబద్ధాలు చెప్పామని.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, రైతు ఆత్మహత్యల మీద నిర్మాణాత్మకమైన సూచనలివ్వమనండి. ఈరకమైనటువంటి మాటలు మాట్లాడవద్దని................

శ్రీ ఎమ్.ఎస్.ప్రభాకర్ రావు : మీరు (శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారిని ఉద్దేశించి మాట్లాడుతూ) మాట్లాడినప్పుడు నేను మాట్లాడలేదు. మీరు మా ముఖ్యమంత్రి, మా ముఖ్యమంత్రి అని పదే పదే చెబుతూనే ఉన్నారు. ఆ విధంగా ఎమోషనల్‌గా మాట్లాడారు. గతంలో మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము తీసుకోవలసిన నిర్ణయాలు మేము తీసుకున్నాము. అప్పుడు కూడా ఆత్మహత్యలు జరిగాయి. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని శాఖలతో సమీక్షలు నిర్వహిస్తూ ఉంటారు. కాకతీయ మిషన్ పైన కూడా నాలుగైదుసార్లు మీటింగ్స్ జరిగాయి. వాటర్ గ్రిడ్ మీద చాలా సమావేశాలు జరిగాయి, సంతోషమే. కానీ, రైతుల గురించి కూడా ఒక సమావేశం పెట్టాలి కదా! ప్రకృతి సహకరించడం లేదు, మనం చూస్తూనే ఉన్నాము. ఋతుపవనాలు వచ్చే రోజులలో ఎలా ఉంటుందో మనకు కనబడుతున్నది. అయినా కూడ నిర్లక్ష్యం చేశారు. మనకు ఆనవాయితీగా వస్తున్నదేమంటే ఎస్ఎల్‌బిసి సమావేశాలకు స్వయంగా ముఖ్యమంత్రిగారే వచ్చి బ్యాంకర్లతో మాట్లాడేవారు. ఆ బ్యాంకర్లకు భయం ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా సమావేశానికి వచ్చారనే భయంతో బ్యాంకర్లు అక్కడి సూచనలను ఇంప్లిమెంట్ చేసేవారు. కానీ, ఇప్పుడు ఆ భయం లేకుండా పోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి సమావేశాలకు వచ్చేందుకు పాపం సమయం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు మున్సిపల్ గార్బేజ్ బండీలను చూడడానికి మాత్రం సమయం తీసుకుని వచ్చారు. ఆ చెత్త బండీలను చూడడానికి ఇచ్చిన సమయం కోసం రైతులకు ఇచ్చినా బాగుండేది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) (మైకు లేకుండా) : ఎక్కడ చూశారు. చూడలేదు.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ రావు : సెక్రటేరియట్‌లో స్వయంగా ముఖ్యమంత్రిగారు కిందకు దిగి వచ్చి జిహెచ్ఎమ్‌సి బండిని చూశారా, లేదా?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (మైకు లేకుండా) : గౌరవ ముఖ్యమంత్రి గారు వస్తున్న సమయంలో అది వెళ్తున్నప్పుడు చూశారో, ఏమో.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ రావు : సెక్రటేరియట్‌లో స్వయంగా ముఖ్యమంత్రిగారు కిందకు దిగి వచ్చి జిహెచ్ఎమ్‌సి బండిని చూశారా, లేదా?

మిస్టర్ ఛైర్మన్ : చూస్తే తప్పేముంది, ఆయన ముఖ్యమంత్రి, ఆయనకు అన్ని బాధ్యతలు ఉంటాయి.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, చెత్త బండికి ఇచ్చే ప్రయారిటీ, తిండి పెట్టే అన్నదాత కోసం సమయం కేటాయించలేమా? నా పాయింట్ అది. తిండి పెట్టే అన్నదాతకు సమయం కేటాయించలేదు. కాబట్టే ఈనాడు ఈ సంక్షోభం తలెత్తింది. రైతులు ఎంతోమంది చనిపోతున్నారు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : 16 నెలల్లో ఎన్ని చేయాలో అన్ని చేసి చూపించారు.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, రైతు ఆత్మహత్యల మీద నిర్మాణాత్మకమైన సూచనలివ్వమనండి. ఈరకమైనటువంటి మాటలు మాట్లాడవద్దని..

2.20 మ. శ్రీ ఎంఎస్. ప్రభాకర్ రావు (కం): అధ్యక్షా, మున్సిపాలిటి చెత్తతీసే వారికొరకు కేటాయించిన సమయం, మనకు తిండి పెట్టే అన్నదాతకు కేటాయించలేకపోతున్నారు. అందుకే ఈ రోజు వ్యవసాయ రంగంలో ఇంత సంక్షోభం ఏర్పడింది. రైతులు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. వారికి మనం భరోసా ఇవ్వవలసిన అవసరం ఉంది. మా ఎల్.ఓ.పి. గారు రైతు సంక్షేమం కొరకు మీతో కలిసి వస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. సరైన ప్లాన్ లేక, సరైన అవగాహన లేక రైతాంగానికి ఇంత నష్టం జరుగుతున్నది. మీరు సకాలంలో మేల్కొని, ఒక కమిటీ వేసి ఉంటే ఇలా జరిగేది కాదు. వరుసగా వారికి మూడు పంటల నష్టం జరిగింది. ఖరీఫ్, రబి 2014 మరల ఖరీఫ్ 2015కి రెవెన్యూ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడానికి చర్యలు తీసుకోలేదు. గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ మహమూద్ అలీగారు ఇక్కడే ఉన్నారు. అసెంబ్లీలో వారే స్వయంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. 20th November, 2014నాటికి మనకు 459 మండలాలు ఉండగా, 332 మండలాలకి సరైన వర్షపాతం లేదని, అందులోని 103 మండలాలను డ్రౌట్ మాన్యువల్‌లో చేర్చడం జరిగిందన్నారు. మరి కేంద్రానికి నివేదికలు పంపి, నిధులు ఎందుకు తీసుకురాలేదు అధ్యక్షా? అది చెయ్యకుండా, లెక్కలు తీసుకుని, చంకలో పుస్తకాలు పెట్టుకుని తిరిగారు. అందువల్ల మనం రూ.600కోట్లు నష్టపోయాము.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): کیا بول رہے ہیں آپ کہ ان کو support نہیں کئے۔ جتنے منڈلوں میں draught تھا، صاحب بول کر کرائے۔

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): باقی 352 منڈلس میں rain deficient ہے، یہ آپ کا بیان اسمبلی اور کونسل میں دے تھے۔ کیوں draught کا پیسہ declare نہیں کئے؟ کیوں نہیں آیا مرکزی حکومت سے؟

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): مرکزی حکومت سے کچھ فنڈ آتا ہے مگر ہمارے سے جو آتا ہے وہ برابر کر رہے ہیں۔ ہاں صاحب، کر رہے ہیں۔

శ్రీ ఎంఎస్. ప్రభాకర్ రావు : సార్, మా దగ్గర ఉన్న సమాచారం మేరకు మీరు అసలు కేంద్రానికి రిపోర్టే పంపలేదు. అయ్యా మీ దగ్గర నుండి రిపోర్టే రానప్పుడు మేము డబ్బులు ఎలా ఇవ్వగలమని స్వయంగా కేంద్ర మంత్రిగారే చెప్పారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర ఇలా అన్ని రాష్ట్రాలనుండి వచ్చాయి, ఆఖరికి మన పక్క రాష్ట్రం ఏ.పి. నుండి కూడా నివేదికలు అందాయి. దాదాపు హర్యానాకు రూ.168కోట్లు, యు.పి.కి రూ.789కోట్లు, ఆఖరికి మన పక్క రాష్ట్రం వాళ్లు తెలివిగా ఏడు మండలాల్లో కరువు ఉందని, రిపోర్టు పంపి, ఒత్తిడి పెట్టి, దాదాపు రూ.237కోట్ల కేంద్ర సహాయం పొందారు. అధికారులు చేసిన పొరపాటు వలన ఈ రోజు రైతాంగానికి తీవ్ర నష్టం జరిగింది. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? ప్రభుత్వమా లేక అధికారులా? Is it not your inefficiency ? You know everything, but you don't want to send the factual report to the Central Government. You are least bothered about the welfare of the farmers. Committing a mistake knowingly is not excused. రేపు ప్రజలు, రైతులు మీకు చెబుతారు. మనకు కేంద్ర సహాయం అంది ఉంటే, ఆ డబ్బుతో అంతో, ఇంతో రైతులను ఆదుకునేవాళ్లం కదా?

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు కరువు మండలాల ప్రకటన చేసినప్పుడు గతంలో కేంద్రం సూచించిన నియమ,నిబంధనలు ఒకసారి చూసుకుంటే బాగుంటుంది. September 30వ తేదీ తరువాతనే నైరుతి గాని, ఈశాన్య ఋతుపవనాల మూలంగా పడిన వర్షాల గురించి సర్వే చేయించి, పంపవలసి ఉంటుంది. వేసిన పంటలో యాభై శాతం నష్టం జరిగినప్పుడే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునే విధంగా రూల్స్ ఉన్నాయి. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని 50శాతం నుండి 30శాతానికి తగ్గించడం జరిగింది. కరువు మండలాల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం మీద, ప్రభుత్వం మొన్న పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది. సెప్టెంబర్ 30వ తేదీ తరువాతనే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలనే నియమ నిబంధనలు ఉండడం వల్ల, వ్యవసాయ శాఖ మంత్రిగారు ఒక ప్రకటన చేసారు. వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి, నివేదికలు పంపిస్తామని చెప్పాం. రైతు రుణమాఫీ ఉండడం వల్ల, రాష్ట్రప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించలేదని తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పట్నం మహేందర్ రెడ్డి : అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ప్రభుత్వానికి కరువు మండలాలను డిక్లేర్ చేసే ఆలోచన ఉన్నది అన్నారే తప్ప, ప్రకటించామని చెప్పలేదు. మీరు కన్ఫ్యూజ్ చేసి, మాట్లాడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఓ.కే. దాని గురించి క్లియర్ అయిపోయింది. No more clarifications. ఎల్.ఓ.పి.గారు మీరు కూర్చోవాలి. డిస్టర్బ్ చెయ్యొద్దు. ఎల్.ఓ.పి.గా మీ బాధ్యతను నిర్వర్తించండి. Being a senior member, మీకు తెలుసు. దయచేసి కూర్చోండి. ఇద్దరు మంత్రులు చెప్పారు. Please cooperate.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: Whatever you speak, whatever you make a statement, అది రికార్డ్ అవుతుంది. what you are saying is wrong. ఈ సమస్యకంతా మూల కారణం మీ తప్పుడు విధానం. ఎన్నికలప్పుడు మొత్తం రుణం ఒకేసారి మాఫీ చేస్తామన్నారు. అలా కాకుండా, వాయిదాల పద్ధతిలో చేయడం వల్ల, ప్రతి రైతు భయానికి గురైనాడు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్ రెడ్డిగారు మీ ప్రసంగంలో మీ అభిప్రాయం చెప్పారు. ఇప్పుడు వారి అభిప్రాయాన్ని కూడా అలాగే చెప్పనివ్వండి.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : నేను మా పార్టీ గురించి, చేసిన సేవల గురించి చెప్పకూడదా సార్? మాకు ఆ అధికారం లేదా? నేను మాట్లాడుతుంటే, ప్రతిసారి అడ్డు తగులుతున్నారు. రుణమాఫీ అన్నది one settlementలో జరిగి ఉంటే, ఇన్ని ఆత్మహత్యలు జరిగేవి కావు.

శ్రీ జోగు రామన్న : గౌరవ సభ్యులు ఒకసారి మా ఎన్నికల మేనిఫెస్టో చూస్తే బాగుంటుంది. లక్షరూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పామే తప్ప, పూర్తి మొత్తాన్ని చేస్తామనిగాని, ఒకటేసారి చేస్తామని చెప్పలేదు. గౌరవ సభ్యులు వాస్తవాన్ని తెలుసుకొని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, రైతులు రుణాలు తీసుకునేటప్పుడు వారి ఆస్తి తాలుకు పత్రాలు, బంగారం బ్యాంకులో పెట్టారు. వారి పాస్‌బుక్స్ కూడా బ్యాంకులోనే ఉండిపోయాయి. ఇప్పుడు రుణ మాఫీ కాలేదు కాబట్టి, వారి డాక్యుమెంట్సు, బంగారం బ్యాంకు అధీనంలో ఉన్నాయి. ఇటు గవర్నమెంటు నుంచి, అటు బ్యాంకు నుండి వారికి సపోర్టు అందడం లేదు. ఆ పరిస్థితులలో వారు లోలోపల కుమిలిపోతూ, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మా ఎల్.ఓ.పి.గారు అనేక మంచి సూచనలు చేసారు. మీరు వాటిని పాజిటివ్‌గా తీసుకోండి. మీరు Three-Member Committee వేసారు. అందులో ఒక డిఎస్పి, ఆర్డివో, అగ్రికల్చర్ ఆఫీసర్ ఉన్నారు. సమావేశాలు పెడితే డిఎస్పి వెళ్లడు. తన ఎస్.ఐ.ని పంపుతాడు. అదే విధంగా ఆర్డీవో కూడా ఏ తహశీల్దారునో డెప్యూట్ చేస్తాడు. అగ్రికల్చర్ ఆఫీసర్‌కి బదులు ఏ గుమస్తానో వెళతాడు. అందువల్ల ప్రభుత్వానికి సరైన సమాచారం రావడం లేదు. ఈ కమిటీ కూడా ప్రభుత్వ ఒత్తిడితో పనిచేస్తున్నది. Under the control of State Government the Commitee is working. మేము re-investigate చేయమని కోరుతున్నాము అధ్యక్షా. ఈ కమిటీ కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నట్లు మాకు తెలిసింది. కాబట్టి చనిపోయిన రైతుల గురించి సరైన సమాచారం సేకరించాలి. గ్రామగ్రామానికి వెళ్లి, నేరుగా ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడాలి. నిజామాబాద్ జిల్లాలో 61 మంది రైతులు చనిపోతే, కమిటీ 54 మందిని కలిసింది. అందులో వారు నిర్ధారించి చెప్పింది ఏమిటంటే సరైన కారణాలతో ఆత్మహత్య చేసుకున్నది ఇద్దరు రైతులేనట. అసలు ఈ జెన్యూన్ సూసైడ్ అన్న పదం ఏమిటో నాకు అర్థం కావడం లేదు అధ్యక్షా? మరి ఏ కారణాలతో వారు సూసైడ్ చేసుకున్నారో పరిశీలించాలి.

ఒక రైతు పొలంలో పురుగుల మందు తాగి, చనిపోతే దానికి భార్యాభర్తల మధ్య గొడవ అని కప్పిపుచ్చుతున్నారు. గొడవ దేనివల్ల జరిగింది? వ్యవసాయం కోసం చేసిన అప్పువల్ల. కాబట్టి అల్టిమేట్‌గా జరిగేవన్నీ రైతు ఆత్మహత్యలేనని గుర్తించాలి అధ్యక్షా. కాబట్టి ఈ సభనుండి మనందరం కలసికట్టుగా రైతు లోకానికి ఒక విజ్ఞప్తి చేద్దాం. అయ్యా మేమందరం మీతో ఉన్నాం. రైతు సోదరులారా మీరెవరూ ఆత్మహత్యలు చేసుకోవడానికి వీల్లేదు. రాజకీయాలకు అతీతంగా మనం వారికి భరోసా ఇద్దాం. అవసరమైన చర్యలన్నీ తీసుకోవాలి. 2nd June,2014 నుండి రుణ మాఫీ అమలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించినందుకు మేము ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. మనం అందరం ఢిల్లీకి ఒక అఖిల పక్షంగా వెళ్లి, ఇక్కడున్న పరిస్థితులను కేంద్రానికి వివరించి, సహాయం పొందే విధంగా కృషిచేద్దాం.

చివరిగా, రైతులకు సరైన ఇన్సూరెన్స్ సౌకర్యం లేని విషయం కూడా కేంద్రం దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. మనందరం కలసికట్టుగా రైతన్నను ఆదుకుందాం, వారికి భరోసాను ఇద్దాం అని చెబుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, మరొక చిన్న అంశం మరిచిపోయాను. గతంలో కూడా ఇప్పటిలాగే సంక్షోభం వచ్చింది. ఆత్మహత్యలు జరిగాయి. ముఖ్యంగా ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు రైతులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మారిటోరియం అనేది గత ప్రభుత్వంలో కూడా ఒక బిల్ రూపంలో తీసుకువచ్చాము. ఆరునెలల వరకు అది అమలులో పెట్టడం జరిగింది. ఇప్పుడు కూడా ఆ విధంగా చేయడం సముచితంగా ఉంటుంది. Last time Moritorium ఇచ్చిన సందర్భంలో పెట్టిన objects and reasons ఏమిటంటే "in view of successive drought conditions prevailing in the State of A.P. for a number of years the farmers have lost their crops and they incurred heavy debts. As a result, large scale suicides are being committed by farmers, which is distressing and causing anxiety to the Government. It is also brought to the notice of the Governement that money lenders in rural areas are resorting to molestation and harassment to farmers eventually forcing them to resort to an extreme step of commiting suicides. To curb this evil, the Government have decided to declare morotorium on farm related debts for a period of six months from the date of commencemnt.

అధ్యక్షా, పైన చెప్పిన విధంగానే మారిటోరియంను ఆరు నెలలకు కాకుండా, ఒక సంవత్సర కాలం పాటు అమలులో ఉండేలా చేస్తారని ఆశిస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రెండు రోజుల పాటు ఉభయ సభలలో ప్రత్యేకంగా రైతాంగ సమస్యల మీద అన్ని పార్టీలు రాజకీయాలకు తావు లేకుండా చర్చించినందుకు, ప్రతిపక్షాన్ని, అధికార పక్షాన్ని, ఇండిపెండెంట్లను, ప్రతి ఒక్కరినీ మనసారా అభినందిస్తూ, రేపు 1st October, 2015 ఉదయం పది గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నాను.

(Then the House ajdourned at 2.40 PM to meet again at 10.00 a.m. on Thursday, the 01st October, 2015.)

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Council and Printed at  the Assembly Press, Public Gardens, Hyderabad.”**